Postel No. MBN/08/2016-2018


పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,పక్షవాతములతోపాటు అన్ని రకాల రోగాలకు పసమూలికలతో వైద్యచేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరామాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895

# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :24 సంచిక :105 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు ఆదివారం 03 ఆగస్టు 2025 పేజీలు :12 వేల రూ5 /-

## ఉప ఎన్నికలకు సిద్ధం కావాలని కెసిఆర్ పిలుపు.!



**హైదరాబాద్:** తెలంగాణలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయమని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ధీమా వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ 3 నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో, కేసీఆర్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ భేటీలో జూబ్లీహిల్స్ సహా 11 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు జరగడం ఖాయమని, అందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చినట్లు సమాచారం.

**బనకచర్ల ప్రాజెక్టుపై ఉద్యమ పిలుపు!**

ఉప ఎన్నికల సన్నద్ధతతో పాటు, కేసీఆర్ బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని కూడా ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు ఉద్యమించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చినట్లు తెలుస్తోంది. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు, దాని వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించినట్లు సమాచారం. ఈ అంశంపై భవిష్యత్తు కార్యాచరణను కూడా చర్చించినట్లు తెలుస్తోంది.

**రాజకీయ వ్యూహాలు భవిష్యత్ కార్యాచరణ**

రాబోయే ఉప ఎన్నికలు, బనకచర్ల ప్రాజెక్టు అంశంపై కేసీఆర్ పార్టీ ముఖ్య నేతలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించినట్లు తెలుస్తోంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడే అవకాశం ఉందని, తద్వారా ఆయా నియోజకవర్గాల్లో తిరిగి ఎన్నికలు జరుగుతాయని కేసీఆర్ గట్టిగా విశ్వసిస్తున్నారు. ఈ ఉప ఎన్నికలను బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా మార్చుకోవడానికి అవసరమైన వ్యూహాలపై చర్చించినట్లు సమాచారం. ఇది తెలంగాణ రాజకీయాల్లో కొత్త మలుపునకు దారితీసే అవకాశం ఉంది.

## రాహూల్ ని ప్రధానిగా చేసి చూపిస్తాం...

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:**రాహుల్ గాంధీ గారిని భారత ప్రధాని చేయాలన్న లక్ష్యంతో, ఈ దేశాన్ని సామాజిక న్యాయ మార్గంలో నడిపించాలన్న సంకల్పంతో, మేమంతా సిద్ధంగా ఉన్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రారంభమైన పార్టీ కాంగ్రెస్%ా% ఈరోజు ఈ దేశంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఇతర అన్ని రాజకీయ పార్టీలు దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాతే ప్రారంభమయ్యాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ప్రారంభమైన పార్టీ. ఈ దేశానికి స్వాతంత్ర్యం అందించిన పార్టీ కాంగ్రెస్. ఇతర రాజకీయ పార్టీలలా కాదు. ఇతర రాజకీయ పార్టీలు ఎన్నికలొస్తే పోటీ చేయడం, గెలిస్తే పదవిలో కూర్చోవడం, ఓడిపోతే ఇంట్లో కూర్చోవడం అలవాటైపోయిందన్నారు. బీజేపీ నుంచి మొదలుకొని చాలా విపక్ష పార్టీలు ఇలాగే వ్యవహరిస్తున్నాయి. ఓడిపోయాక ప్రజల మధ్యకు రావడం లేదు%ా%. గెలిచినప్పుడే కనిపిస్తున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం నిత్యం ప్రజల మధ్య ఉండి, ప్రజల కోసం పని చేసే రాజకీయ పార్టీగా నిలుస్తోందన్నారు. ఈ రోజు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ రిజర్వేషన్లు రద్దు చేయాలనే ప్రయత్నం చేస్తోంది. గత 11 ఏళ్లుగా సామాజిక న్యాయం గురించి కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం ఆలోచించలేదన్నారు. కొందరు బీజేపీ నాయకులు తరచూ మాట్లాడుతుంటారు. "కాంగ్రెస్ పార్టీ చేసిందేమిటి?" నేను ఈ బీజేపీ నాయకులకు గుర్తు చేయాలనుకుంటున్నా%ా% కాంగ్రెస్ పార్టీ పోరాటం



ద్వారానే 41 కోట్ల భారతీయుల స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. దేశం ఒకప్పుడు ఉగ్రవాద ప్రమాదాల్లో చిక్కినప్పుడు, పక్కనున్న పాకిస్తాన్ నుండి ముప్పు వచ్చినప్పుడు, ఇందిరా గాంధీ ధైర్యంగా యుద్ధాన్ని ప్రకటించారన్నారు. పాకిస్తాన్‌ను ఓడించి, ఆ దేశాన్ని రెండు భాగాలుగా విడదీసి, ఆ యుద్ధాన్ని జయించి, కాళీమాత గౌరవాన్ని నిలబెట్టారు. మూడోసారి ఉగ్రవాదుల చేతిలో దేశం ప్రమాదంలో ఉన్నప్పుడు, రాజీవ్ గాంధీ గారు తన ప్రాణాలను త్యాగం చేసి, దేశాన్ని రక్షించారన్నారు. అయినా కూడా "గాంధీ కుటుంబం దేశం కోసం ఏం చేసింది?" అన్న ప్రశ్నను ఎప్పుడూ లేపుతూనే ఉంటారని విమర్శించారు. ఈ దేశం కోసం మహాత్మా గాంధీ గారు, ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ గారు ప్రాణత్యాగం చేశారు. ప్రధాని పదవిని త్యాగం చేసి ఆర్థిక నిపుణుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ గారిని భారత ప్రధాని చేయడం ద్వారా ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా భారత్ ఎదగడంలో సహకారాన్నిసోనియా అందించారన్నారు. తర్వాత రాష్ట్రపతి పదవిని చేపట్టే అవకాశం వచ్చినప్పటికీ సోనియా గాంధీ గారు దాన్నీ తిరస్కరించారు. , రాహుల్ గాంధీ గారి గురించి బీజేపీ నాయకులు ఎన్నో మాటలుమాట్లాడుతున్నారు. కానీ ఆయన చేసిన త్యాగం వాళ్లకు అర్థం కాదన్నారు. రాహుల్ గాంధీ కావాలనుకుంటే 2009 లోనే కేంద్ర మంత్రి అయి ఉండేవారు. ప్రధాని కూడా అయి ఉండేవారు. కానీ వారు ఆ పదవులకుదూరంగా ఉన్నారన్నారు. ఆ అవకాశాన్ని పార్టీ పెద్దలకి ఇచ్చి, తాను మాత్రం కేవలం ఒక కార్యకర్తగా ప్రజల కోసం పనిచేస్తున్నారు. పదవిని వదలడానికి సిద్ధంగా లేని మోదీ నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఈ రోజు వరకూ, బీజేపీ నేతలు, ఆర్ఎస్ఎస్ కుటుంబం కూడా పదవి నుంచి మోదీ ని తప్పించడానికి ప్రయత్నాలు జరిగాయి. కానీ మోదీ గారు పదవిని వదలడానికి ఏ సందర్భంలోనూ సిద్ధంగా లేరన్నారు. రెండు నెలల క్రితం నేను మోహన్ భగవత్ ..75 ఏళ్లు దాటిన వారు రిటైర్ కావాలన్నారు. మోదీ మాత్రం తన పదవిని వదిలి కొత్తవారికి అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా లేరన్నారు. మోదీ ని గద్దె దించడమే రాహుల్ గాంధీ లక్ష్యం. ఇది రాబోయే ఎన్నికల్లో జరగబోతోందన్నారు. సంఘ్ కుటుంబం చేయలేకపోయిన పనిని, అటల్ బిహారీ వాజ్‌పేయి చేయలేకపోయిన పనిని, రాహుల్ గాంధీ చేసి చూపిస్తారన్నారు రాహుల్ గాంధీ నేతృత్వంలో రాబోయే ఎన్నికల్లో బీజేపీకి 150 సీట్లు దాటకుండా తగిన గుణపాఠం చెప్పే బాధ్యతను మేము తీసుకుంటామని ప్రకటించారు.

## బీజేపీలో వ్యక్తిగత నిర్ణయాలుండవ్

**సొంత నిర్ణయాలను నాయకత్వంపై రుద్దబోం**

**పదవుల కోసం ఏనాడూ పాకులాడబోం**

**పార్టీ ఆదేశాలను శిరసావహిస్తాం**

**దయచేసి పత్రికల్లో తప్పుడు వార్తలు రాయొద్దని కోరుతున్నా**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వివరణ**



**కరీంనగర్ ఆగష్టు 2:**భారతీయ జనతా పార్టీలో వ్యక్తిగత నిర్ణయాలు ఉండబోవని, ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలనేది పార్టీ నాయకత్వమే నిర్ణయిస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. "మాకు ఈ పదవి కావాలి? ఆ పదవి కావాలంటూ సొంత నిర్ణయాలను ఎన్నడూ పార్టీ నాయకత్వంపై రుద్దబోం. ఎందుకంటే బీజేపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ. నాయకత్వం ఏది చెబితే అది శిరసావహించి పనిచేస్తాం. పార్టీ నాయకత్వం తీసుకునే నిర్ణయాలను అమలు చేయడమే కార్యకర్తలుగా, నాయకులుగా మా బాధ్యత"అని పేర్కొన్నారు. ఈరోజు కరీంనగర్ జిల్లా చొప్పదండిలో కిసాన్ సమ్మాన్ నిధి, సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై వెళు తుండగా ఓ పత్రికలో తనను మంత్రి పదవి నుండి విముక్తి చేయాలంటూ వస్తున్న వార్తలపై మీడియా అడిగిన ప్రశ్నకు పైవిధంగా బదులిచ్చారు. భారతీయ జనతా పార్టీలో వ్యక్తిగత నిర్ణయాలు ఉండవు. ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలనేది పార్టీ నాయకత్వం ఆలోచిస్తుంది. పదవుల కోసం మేం ఎన్నడూ పాకులాడబోం. అంతేగానీ పార్టీ వద్దకు పోయి మాకు ఈ పదవి కావాలి? ఆ పదవి కావాలని సొంత నిర్ణయాలను పార్టీ నాయకత్వంపై రుద్దబోం. ఎందుకంటే బీజేపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ. పార్టీ ఆదేశాలను శిరసా వహిస్తాం. ఏది చెబితే అది చేస్తాం. దయచేసి ఇలాంటి తప్పుడు వార్తలు రాయొద్దని కోరుతున్నా. కాంగ్రెస్, బీఆర్ఎస్ ను చూసి బీజేపీ కూడా అట్లనే అని భావిస్తున్నారమో... అట్లా కాదు. బీజేపీలో సమష్టి నిర్ణయాలుంటాయి. వాటిని అమలు చేసే బాధ్యత కార్యకర్తలుగా మాపై ఉంటుంది. కమిట్ మెంట్ కలిగిన నాయకుడిగా భావిస్తాం.

## పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాలన

**-రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**-ప్రతి కుటుంబానికి నెలకు సగటున రూ.1200 విలువ గల సన్న బియ్యం ఉచితంగా అందిస్తున్నాం**

**-వీ హబ్ ఉప కేంద్రం పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు**

**-మహిళల కోసం మంథని సమీపంలో ప్రత్యేక పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు కృషి**

**-ఆర్ఆర్ గార్డెన్స్ లో నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు**

**మంథని:**పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు..శనివారం మంథని మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురిలో గల ఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డుల జారీ చేయాలని




ప్రతిపక్షంలో అనేక సందర్భాలలో ధర్నాలు చేసినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులకు నూతన రేషన్ కార్డులతో పాటు ఒక కిలో 50 నుంచి 60 రూపాయల విలువ చేసే సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు.రేషన్ ద్వారా దొడ్డు బియ్యం సరఫరా చేయడం ద్వారా రీసైక్లింగ్ గురై అక్రమార్కులు మాత్రమే బాగు పడ్డారని, నేడు సన్న బియ్యం సరఫరా పేద ప్రజలకు ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతి కుటుంబానికి సగటున నెలకు 1200 రూపాయల విలువ గల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. రేషన్ డీలర్లు బియ్యం పంపిణీ కార్యక్రమం సక్రమంగా చేయాలని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం కోసం పెద్ద ఎత్తున ఆదర్శ పాఠశాలలను మన హయాంలో ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేశారు.

## ప్రజా క్షేత్రంలోకి మీనాక్షి....

**హైదరాబాద్, ఆగస్టు 2:** తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ రాష్ట్రంలో కొన్ని ఎంపిక చేసుకున్న నియోజకవర్గాల్లో పాద యాత్ర, శ్రమదానం పేరుతో పర్యటిస్తున్న సందర్భంగా రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల్లో కొన్ని గ్రామాలలో ప్రజలతో ఈ పర్యటనలో భాగంగా మాట్లాడి, పార్టీ పరిస్థితీ, ప్రభుత్వ పనితీరు, కాంగ్రెస్ పార్టీ విధానాలకు సంబంధించి గ్రౌండ్ లెవెల్లో ఫీడ్ బయటకు తీసుకుంటున్నారు. ప్రజల మనోభావాలు, వారి సమస్యలు, అందుకు ప్రతిగా పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై ఆమె నిశితంగా పరిశీలించే అవకాశాలున్నాయి. ఈ పర్యటన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జిగా బాధ్యతలు తీసుకున్న తరువాత పార్టీని క్రమశిక్షణలో నడుపుతున్న ఒక నాయకురాలిగా ఒక ప్రత్యేక ఇమేజ్ తెచ్చుకున్నారు. జూలై 31న పరిగిలో ఈ కార్యక్రమం ప్రారంభమయ్యింది. ఆగస్టు 2న నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్, ఆగస్టు 3న ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ లో ఆగస్టు 4న కరీంనగర్ జిల్లాలోని చొప్పదండిలో ఆగస్టు 5న వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేటలో ఆమె పర్యటిస్తారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఒక కమిటీ వేశారు. పార్టీని బలోపేతం చేసే దిశలో ఆమె చేస్తున్న పాదయాత్ర హాట్ టాపిక్ గా మారింది. ఈ పాదయాత్ర కాంగ్రెస్ పార్టీలో ఒక ఉత్సాహాన్ని నింపుతుందని పార్టీ నాయకులు భావిస్తున్నారు.విపక్ష నేతలు మాత్రమే పాదయాత్ర చేసి, ప్రజల్లో తాము ఉన్నామని భరోసా ఇవ్వడమే కాకుండా, ప్రత్యక్షంగా వారి సమస్యలు తెలుసుకోవడానికి చేశారు. ఎన్నికల ముందు పాదయాత్ర చేసిన వారికి ప్రజలు పట్టంకట్టిన చరిత్ర ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణ లో చూశాం.కానీ ఈ పాదయాత్రకు ఒక ప్రాముఖ్యత ఉందని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. కేవలం పదవే పరమావిధిగా ఎప్పుడూ అదే కోణంలో ఆలోచించే నాయకులు, వారికి చెందిన చానళ్లు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతున్నారు.ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా ప్రభుత్వ పనితీరుపై ప్రజాస్పందన ఎలా ఉంది. ప్రజలు ప్రజా ప్రభుత్వ తీరుపై ఏ విధంగా స్పందిస్తున్నారు. ఇంకా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుందనే విషయాలపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం ఒక శుభ పరిణామం. ఈ పాదయాత్ర మూలంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం



పెరుగుతుంది. కేవలం ఎన్నికల సమయంలో చేసిన పాదయాత్ర అధికారాన్ని అందిస్తుందని అనుకోవచ్చు కానీ, ఇలాంటి సమయంలో పాదయాత్ర ఆ అధికారాన్ని సుస్థిరం చేసుకునేందుకు ఎంతగానో దోహదపడుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రజాపాలన ఎలా ఉందని ప్రజల నుంచి తీసుకునే ఫీడ్ బ్యాక్ తో పార్టీ ఎలాంటి నిర్ణయాలు భవిష్యత్తులో తీసుకోవచ్చని తెలిసిపోతుంది.అలాగే పార్టీ శ్రేణులను ఉత్తేజపరుస్తుందని అనడంలో సందేహం లేదు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ నిర్వహించిన "జనహిత పాదయాత్ర" కు విశేష స్పందన కనిపించింది. ఈ కార్యక్రమంలోటీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాదయాత్ర ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు.అధికారంలో ఉండి పాదయాత్రలు చేయడమేంటని విమర్శిస్తున్న వారికి ఈ విధంగా జవాబిచ్చారు. ప్రజలతో మమేకమయ్యేందుకే ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ఎంత వరకు చేరుతున్నాయి, రాబోయే రోజుల్లో ఇంకేం చేయాలి అని ప్రజలనే అడిగి తెలుసుకోవాలనేదే తమ సంకల్పమని తేల్చి చెప్పారు. అడుగడుగున ఆమె ను ప్రజలు ఆదరిస్తున్న తీరు ప్రజల్లో కాంగ్రెస్ పై ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది.

వార్తాతరంగాలు



## సంపాదకీయం

# భారత జాతీయోద్యమ పిత

బాలగంగాధర తిలక్ (జూలై 23, 1856 – ఆగష్టు 1, 1920) స్వరాజ్య పోరాటంలో పాల్గొన్న తొలితరం త్యగమూర్తులతో బాలగంగాధర తిలక్ అగ్రగణ్యులు. ఆయనను భారత జాతీయోద్యమ పితగా పేర్కొంటారు. తిలక్ జాతీయోద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించాడు. దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలను ఉద్యమంలో పాల్గొనేటట్లు చేయడంలో ఆయన పాత్ర మరిచి పోలేనిది. భరత జాతిని స్వాతంత్ర్య సమరోత్సాహంతో జాగృత మొనర్చిన మహానేత లోకమాన్య తిలక్. అందుకే ఆయనను భారత దేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేగిన అశాంతికి మూల కారకుడుగా భావిస్తారు. బాలగంగాధర తిలక్ 1856 జూలై 23వ తేదీన మహారాష్ట్ర రాష్ట్రంలోని రత్నగిరిలో మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. తండ్రి గంగాధర్ రామచంద్ర తిలక్ సంస్కృత పండితుడు, ఉపాధ్యాయుడు. బాల్యంలో తిలక్ చాలా చురుకైన విద్యార్థి. ప్రత్యేకించి గణిత శాస్త్రంలో విశేష ప్రతిభ కనబరచేవారు. చిన్నప్పటి నుంచి అన్యాయం ఎక్కడ జరిగినా సహించని గుణమాయనది. నిజాయితీతో బాటు ముక్కుసూటి తనం ఆయన సహజ గుణం. కళాశాలకు వెళ్ళి ఆధునిక విద్య నభ్యసించిన తొలితరం భారతీయ యువకుల్లో ఆయనొకరు. ఆంగ్ల విద్యను అందుకున్న తొలి తరం భారతీయులలో అగ్రగణ్యులు. ఆంగ్ల విద్య ప్రభావంతో భారతీయులు అనుభవిస్తున్న బానిసత్వం గురించి తెలుసుకున్న వర్గంలో కూడా తిలక్ అగ్రగణ్యులే. తిలక్ కు పదేళ్ళ వయసున్నప్పుడు అతను తండ్రికి రత్నగిరి నుంచి పుణెకు బదిలీ అయింది. ఇది తిలక్ జీవితంలో పెనుమార్పు తీసుకు వచ్చింది. ఆయన అక్కడ ఆంగ్లో-వెర్నాక్యులర్ పాఠశాలలో చేరి కొందరు ప్రసిద్ధి చెందిన ఉపాధ్యాయుల వద్ద విద్యనభ్య సించారు. ఐతే పూణెకు వచ్చిన కొంతకాలానికే అతను తన తల్లిని, పదహారేళ్ళ వయసులో తన తండ్రిని కోల్పోయారు. మెట్రిక్యు లేషన్ చదువు తున్నప్పుడే సత్యభామ అనే పదేళ్ళ అమ్మాయితో పెళ్ళయింది. మెట్రిక్ పాసయ్యాక అతను దక్కన్ కళాశాలలో చేరారు. 1877లో అతను గణిత శాస్త్రంలో ప్రథమ శ్రేణిలో పట్టభద్రుడయ్యారు. ఆ తర్వాత తన చదువును కొనసాగించి ఎల్ ఎల్ బి పట్టా కూడా పొందారు. తిలక్ 1890లో కాంగ్రెస్ లో చేరారు. కానీ త్వరలోనే కాంగ్రెస్ మితవాద రాజకీయాలపై నమ్మకం పోయింది. స్వరాజ్యం కోసం పోరాటమే సరైన మార్గమని అతను నమ్మారు. అప్పటి వరకు కాంగ్రెస్ ప్రతి సంవత్సరం డిసెంబరు చివరి వారంలో మూడు రోజులపాటు సమావేశమై బ్రిటిష్ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ విధానాల గురించి మెతక వైఖరి తో చర్చించడానికే పరిమితం అయ్యేది. మితవాదుల ధోరణి సమ్మతంగా ఉండేది కాదు. విన్నపాలు, వినతులు వలస ప్రభుత్వాన్ని లొంగదీయ లేవని తిలక్ సిద్ధాంతం. దాదాభాయ్ నౌరోజీ అంటే ఎంతో గౌరవం. భారత పేదరికం బ్రిటిష్ పుణ్యమేనన్న నౌరోజీ సిద్ధాంతాన్ని సమర్థించడమే కాకుండా, తన పత్రికలో ఎంతో ప్రాచుర్యం కల్పించారు. అలాగే గోఖలే చాలా అంశాలలో తిలక్ కు విభేదాలు ఉండేవి. కాంగ్రెస్ నేతల విధానాలపై తిలక్ ఘాటైన విమర్శలు చేశారు: “మీరు సంవత్సరాని కొకసారి మూడు రోజులపాటు సమావేశమై కప్పల మాదిరి బెకబెకలాడడం వల్ల ప్రయోజనం లేదు.” అని, “అసలు కాంగ్రెస్ సంస్థ అడుక్కునేవాళ్ళ సంఘం (బెగ్గర్స్ ఇన్‌స్టిట్యూషన్)” అన్నారు. కాంగ్రెస్ సమావేశాలను 3-దే తమాషాగా అభివర్ణించారు. “స్వరాజ్యం నా జన్మహక్కు. దాన్ని నేను పొంది తీరుతాను.” అని తీర్మానించారు. 1889లో బొంబాయి కాంగ్రెస్ మహాసభకు ప్రతినిధిగా హాజరైన తిలక్ అక్కడనే లాలాలజ్‌పత్ రాయ్, బిపిన్‌చంద్ర పాల్‌ను కలుసుకున్నారు. ఆ ముగ్గురు మహా నేతలు భారతదేశ చరిత్రలో లాల్-బాల్-పాల్‌గా ప్రసిద్ధులైనారు. వారితోనే కాంగ్రెస్‌లో అతివాదుల శకం ప్రారంభమైంది. 1907లో మహారాష్ట్ర లోని సూరత్‌లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ చీలిపోగా, మితవాదులు కాంగ్రెస్ పై తమ పట్టును నిలబెట్టు కున్నారు. అతివాదులుగా పిలవబడే తిలక్, ఆయన మద్దతు దారులు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చేశారు. తిరిగి 1916లో లక్నోలో జరిగిన సమావేశంలో అంతా ఒకటైనారు. అదే సమావేశంలో కాంగ్రెస్ కు, ముస్లిం లీగుకు మధ్య లక్నో ఒప్పందం కుదిరింది. తిలక్ పాశ్చాత్య విద్యా విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అది భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని అగౌరవ పరచి భారతీయ విద్యార్థులను చిన్న బుచ్చే విధంగా ఉందని, ప్రజలకు మంచి విద్యను అందించడం ద్వారానే వాళ్ళను మంచి పౌరులుగా మార్చవచ్చనే ఉద్దేశం ఆయనది. ప్రతి భారతీయునికి భారతీయ సంస్కృతి గురించి, భారత దేశపు ఔన్నత్యాన్ని గురించి బోధించాలని ఆయన ఆశయం. అదే ఆశయంతో అగార్కర్, విష్ణుశాస్త్రి చిప్లుంకర్ లతో కలిసి “దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ”ని స్థాపించారు. తర్వాత తాను నడిపిన పత్రికలు “మరాఠా (ఆంగ్ల పత్రిక)”, “కేసరి (మరాఠీ పత్రిక)” లలో మొద్దు నిద్రపోతున్న భారతీయులను మేల్కొల్పడానికి పదునైన భాషలో బ్రిటిష్ పాలనలోని వాస్తవ పరిస్థితుల గురించి వివరంగా రాశారు. బాల్య వివాహాలను నిరసించి వితంతు వివాహాలను స్వాగతించారు. జాతీయ స్ఫూర్తిని రగల్చడానికి వీలున్న ఏ అవకాశాన్నీ ఆయన వదిలి పెట్టలేదు. మొట్టమొదటి సారిగా శివాజీ ఉత్సవాలను, గణపతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం ద్వారా ప్రజలను సమీకరించడం, వారిని జాతీయోద్యమం వైపు నడిపించడం మొదలు పెట్టారు. తన పత్రికల్లో ప్రజలను రెచ్చగొట్టే రాతలు రాసినందుకు 1897లో ఆయనకు ఒకటిన్నరేళ్ళు కారాగారశిక్ష పడింది. విడుదల య్యాక అతను స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించారు. 1906లో దేశద్రోహం నేరం క్రింద ఆయనకు ఆరేళ్ళు ప్రవాసశిక్ష విధించారు. కారాగారంలో ఉన్నప్పుడే అతను “గీతారహస్యం” అనే పుస్తకం రాశారు. తిలక్ చరిత్రకారుడు కూడా. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వచ్చారని ఆయన అభిప్రాయం. భగవద్గీతపై ఆయన రచించిన భాష్యం-856 పేజీల గీతా రహస్యం అనే ఉద్గ్రంథం మొదటి కూర్పు ఆరు వేల ప్రతులు ఒక పక్షంలోనే అమ్ముడు పోయాయంటే అది ఎంత ప్రజాభిమానమైన గ్రంథమో స్పష్టం అవుతున్నది. అన్ని భారతీయ భాషల్లో దాని అనువాదాలు వెలువడ్డాయి. 1916 ఏప్రిల్ లో హోంరూల్ లీగ్‌ని స్థాపించి దాని లక్ష్యాలను వివరిస్తూ మధ్య భారత దేశంలో గ్రామ గ్రామాన తిరిగారు. అనీబిసెంటు అదే సంవత్సరం సెప్టెంబర్‌లో మొదలుపెట్టి హోంరూల్ ఉద్యమాన్ని దేశవ్యాప్తం చేసింది. ఆ ఉద్యమం ఉధృతంగా కొన సాగుతున్న సమయంలో ఒక కోర్టుకేసులో ఆయన లండనుకు వెళ్ళవలసి వచ్చింది. అప్పుడే, అంటే 1917 ఆగస్టులో అప్పటి సెక్రటరీ ఆఫ్ స్టేట్ మాంటేగు “బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగమైన భారత దేశంలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పరచ డానికి వీలుగా అన్ని పాలనాంశాల్లో భారతీయులకు అధిక ప్రాధాన్యాన్ని వ్వడమే ప్రభుత్వ విధానమని బ్రిటిష్ ప్రభుత్వం తరపున ప్రకటించారు. బ్రిటిష్ ప్రభుత్వ నిజాయితీని నమ్మిన అనీబిసెంటు ఆ ప్రకటనతో ఉద్యమాన్ని ఆపేయగా, ఆ ప్రకటన స్పష్టంగా లేక పోవడంతో, తిలక్ విభేదించగా, ఇద్దరు నాయకులదీ చెరొక దారి కావడంతో హోంరూల్ ఉద్యమం చల్లబడి పోయింది. కానీ ప్రజల్లో తిలక్ రగిలించిన స్ఫూర్తి మాత్రం కొనసాగింది. అందుకే 1920లో ఆగస్టు 1వ తేదీన తిలక్ మరణం తో జాతీయోద్యమం చుక్కాని లేని నావ అవుతుందని చాలా మంది భయపడ్డారు.

## సీఎం రిలీఫ్ ఫండ్...
# ఎల్‌ఓసి గురించి తెలుసుకుందాం

సీఎం రిలీఫ్ ఫండ్ వేరు, ఎల్‌ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) వేరు. ఇప్పుడు వాటి గురించి అవగాహన కోసం తెలుసుకుందాం... సీఎం రిలీఫ్ ఫండ్ :-సీఎం రిలీఫ్ ఫండ్ అంటే ఏదైనా వైద్య చికిత్స, ఆపరేషన్ మొదలగునవి (హాస్పిటల్లో కనీసం ఒక్క రోజైనా అడ్మిట్ అయి ఉండాలి) చేయించుకున్నప్పుడు, హాస్పిటల్ వారిచ్చే డిశ్చార్జి సమ్మరి ఆధారంగా ముఖ్యమంత్రి కార్యాలయానికి దరఖాస్తు చేసుకుంటే, చికిత్సకు ఆయిన మొత్తం లో 40 శాతం వరకు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు ఎన్ని లక్షల బిల్లు అయినప్పటికీ గరిష్టంగా రూ.60 వేలు మాత్రమే మంజూరు చేస్తున్నారు.ఎల్‌ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) : ఎల్‌ఓసి అనేది ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సకయ్యే ఖర్చు చెల్లిస్తామని ప్రభుత్వం ఇచ్చే హామీ పత్రం.ఎల్‌ఓసి అనేది ఎవరికైనా వైద్య చికిత్స, ఆపరేషన్ మొదలగునవి అవసరమున్నప్పుడు, బాధితుల దగ్గర ఒక్క రూపాయి కూడా లేనప్పుడు రాజకీయ నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీల సిఫారసు తో ఇచ్చేదే ఎల్‌ఓసి. ఎల్వోసీ ద్వారా నగదు లేకుండానే ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందుతుంది.ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎం రిలీఫ్ ఫండ్ ) దరఖాస్తులను ఇక నుంచి ఆన్‌లైన్‌లో మాత్రమే తెలంగాణ ప్రభుత్వం స్వీకరించనున్నది. ఇందుకోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన వెబ్‌సైట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత సంవత్సరం సచివాలయంలో ప్రారంభించారు. సీఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకతతో నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.గతంలో ఈ నిధులు పక్కదారి పట్టిన నేపథ్యంలో ఈ విధానాన్ని రూపొందించారు. ఇకముందు సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను ఈ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.గత సంవత్సరం జూలై 1 నుంచి ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.సీఎంఆర్ఎఫ్ కోసం తమ వద్దకు వచ్చే వారి వివరాలు తీసుకుని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తమ సిఫార్సు లేఖను జత చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.అప్లికేషన్ లో సంబంధింత దరఖాస్తుదారుడి బ్యాంక్ అకౌంట్ నెంబర్ తప్పనిసరిగా ఇవ్వాలి. అప్‌లోడ్ చేసిన తర్వాత సీఎంఆర్ఎఫ్ కు సంబంధించిన ఒక కోడ్ ఇస్తారు. ఆ కోడ్ ఆధారంగా ఒరిజినల్ మెడికల్ బిల్లులను సచివాలయంలో అందజేయాల్సి ఉంటుంది.ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్‌ను సంబంధిత ఆస్పత్రులకు పంపించి నిర్ధారించుకుంటారు. అన్ని వివరాలు సరిగ్గా ఉంటే సీఎంఆర్ఎఫ్ దరఖాస్తును ఆమోదించిన తర్వాత పక్కదారి పట్టే అవకాశం లేకుండా చెక్ పైన తప్పని సరిగా దరఖాస్తుదారుడి అకౌంట్ నెంబర్‌ను ముద్రిస్తారు.

# 67 వేల కోట్లకు చేరిన అన్ క్లెయిమ్డ్ మనీ

**ముంబై, ఆగస్టు 2:** ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 67 వేల కోట్లు.. చాలా సంవత్సరాలుగా అలా మూలిగి పోతున్నాయి. పట్టించుకునే వారు లేరు. వాటిని తీసుకునేవారూ లేరు. ఇంతకీ ఆ నగదు ఎవరిది అనేది బ్యాంకులు బయట పెట్టడం లేదు. వాటిని తీసుకోవడానికి సంబంధిత వ్యక్తులు ముందుకు రావడం లేదు. ఇలా ఒకటి కాదు రెండు కాదు చాలా సంవత్సరాలుగా ఆ నిధులు అలాగే ఉంటున్నాయి. ఈ బ్యాంకు ఆ బ్యాంకు అని తేడా లేదు.. అన్ని బ్యాంకులలో ఆ నగదు ఉంది. కేవలం ప్రభుత్వ రంగబ్యాంకులు మాత్రమే కాదు.. ప్రైవేట్ రంగ బ్యాంకుల్లోనూ దండిగా నగదు నిల్వలు ఉన్నాయి.వాస్తవానికి ఊరు పేరు లేకుండా స్విస్ బ్యాంకులలో నగదు నిల్వలు పోగుపడి ఉండడం మనకు తెలుసు. పైగా అవన్నీ నల్ల దొరలకు సంబంధించిన నగదు నిల్వలు. ఆ నగదు ఎవరికి చెందిందో.. ఎవరు వేశారో స్విస్ బ్యాంకులు చెప్పవు. చెప్పడానికి ఏమాత్రం ఇష్టపడవు. ఎందుకంటే ఆ నగదు వల్ల స్విస్ దేశానికి దండిగా లాభం ఉంటుంది. పైగా ఆ నగదుతో ఆ బ్యాంకులు లావాదేవీలు నిర్వహిస్తుంటాయి. ఇదంతా బయటకు తెలిసిన వ్యవహారమే. అయితే మనదేశంలో మాత్రం అలా కుదరదు. కాకపోతే భారీగా నగదు నిల్వలు



నిర్వహిస్తున్న వ్యక్తులకు వివరాలను బయటకు చెప్పడానికి మన దేశ బ్యాంకులో ఒప్పుకోవు. కాకపోతే వేలకోట్ల నగదు నిల్వలు మనదేశంలో కొంతమంది వ్యక్తులకు మాత్రమే ఉంటాయి. ఆ నగదు మీద వారికి సంపూర్ణ అధికారాలు ఉంటాయి. ఆ నగదు ఎలా వచ్చింది? ఏ రూపంలో స్వీకరించారు? దానికి సంబంధించిన ఆధారాలను బ్యాంకుకు ఎప్పుడు ఒకప్పుడు సంబంధిత వ్యక్తులు సమర్పించే ఉంటారు. సమర్పిస్తూనే ఉంటారు.. ఒకవేళ ఆ వ్యక్తులు ఏవైనా అనధికారికంగా.. అసాధారణమైన కార్యకలాపాలకు పాల్పడితే ఆ ఖాతాలను నిలుపుదల చేసే అధికారం అధికారులకు ఉంటుంది. పైన చెప్పుకున్న 67,000 కోట్లకు సంబంధించి ఇంతవరకు వివరాలు తమకు రాలేదని బ్యాంకులు చెబుతున్నాయి. 67,000 కోట్ల నిధులలో ప్రభుత్వ రంగ బ్యాంకులలో 58,330 కోట్లు ఉన్నాయి. ప్రవేట్ రంగ బ్యాంకులలో 8673 కోట్లు ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 19329 కోట్లు ఉన్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకులో 6910 కోట్లు ఉన్నాయి. కెనరా బ్యాంకులో 6278 కోట్లు ఉన్నాయి. ఐసిఐసిఐ బ్యాంకులో 2063 కోట్లు ఉన్నాయి. హెచ్డిఎఫ్సి బ్యాంకులో 1609 కోట్లు ఉన్నాయి. యాక్సిస్ బ్యాంకులో 1360 కోట్ల నిధులు ఉన్నాయి. ఈ నగదుకు సంబంధించి బ్యాంకుల వద్ద కొంతమేర ఆధారాలు ఉన్నప్పటికీ.. ఆధారాల ప్రకారం వెళ్తే సంబంధిత వ్యక్తులు అక్కడ లేనట్టు తెలుస్తోంది. అందువల్ల వీటిని ఆన్ క్లెయిమ్ డ్ నగదు అని కేంద్రం చెబుతోంది. మరి ఈ నగదును వచ్చే రోజుల్లో ఏం చేస్తారు.. ఎవరికి ఇస్తారు.. అనే ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది. ఈ కథనం చదివారు కాబట్టి.. ఆ నగదులో మీకు సంబంధించినవి ఏమైనా ఉంటే.. ఇప్పుడే ఆధారాలు చూపించి తెచ్చుకోండి

## భారీగా పెరిగిన జీఎస్టీ
# సౌత్ లో ఏపీ ఫస్ట్

**ముంబై, ఆగస్టు 2:** ఆంధ్రప్రదేశ్‌లో జులై నెలలో జీఎస్టీ వసూళ్లు పెరిగాయి.. ఈ ఏడాది జులైలో రాష్ట్రం జీఎస్టీ రాబడిలో రికార్డు సృష్టించింది. గతంలో ఎన్నడూ లేనంతగా జీఎస్టీ వసూలు చేసింది. స్థూలంగా చూసినా, నికరంగా లెక్కించినా ఇదే అత్యధికం అని అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నికర GST వసూళ్లు జులై నెలలో రూ.2,930 కోట్లు దాటగా, రూ.3,803 కోట్ల స్థూల వసూళు నమోదయ్యాయి.ఇది గత ఏడాది కంటే 12.12 శాతం ఎక్కువ.. అలాగే 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత ఇదే అత్యధిక వసూలు. ఏప్రిల్ నుంచి జులై వరకు జీఎస్టీ పెరుగుతూ వస్తోంది.. వసూళ్ల పెరుగుదలలో ఆంధ్రప్రదేశ్ దక్షిణాదిలో మొదటి స్థానంలో, దేశంలో మూడవ స్థానంలో ఉంది. ఎస్‌జీఎస్టీ వసూళ్లు కూడా 14.47శాతం వృద్ధి చెందాయి. ఇది గతేడాది జులై కంటే 10.69 శాతం ఎక్కువ. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జీఎస్టీ వసూళ్లు తగ్గిపోయాయి.. చంద్రబాబు సమీక్షలు క్షూడా నిర్వహించారు. గత రెండు నెలలుగా జీఎస్టీ వసూళ్లు పెరిగాయి.. చంద్రబాబు అనుకున్నది సాధించారు.ఈ ఏడాది జులైలో జీఎస్టీ వసూళ్లు బాగా పెరిగాయి.. 2024 జులైతో పోలిస్తే 12.12% ఎక్కువ వసూళ్లు వచ్చాయి. జీఎస్టీ మొత్తం వసూళ్లలో 14% వృద్ధి కనిపించింది. వస్తువులు, సేవలు ఎక్కువగా కొనడం వల్ల, పన్నుల శాఖ బాగా చూసుకోవడం వల్ల ఇది సాధ్యమైందని అధికారులు చెబుతున్నారు. గత జులైతో పోలిస్తే ఈ జులైలో ఎస్‌జీఎస్‌టీ వసూళ్లు రూ.1,226 కోట్లు ఎక్కువ వచ్చాయి. ఇది 14.47% పెరుగుదల. వాణిజ్య పన్నుల శాఖ ఈ ఫలితాలను విశ్లేషిస్తోంది. రాష్ట్రానికి ఐజీఎస్‌టీ సర్దుబాటు తర్వాత రూ.1,704 కోట్లు వచ్చాయి. గతేడాది జులైతో పోలిస్తే ఇది 10.69% ఎక్కువ. అంటే, పన్నుల ద్వారా రాష్ట్రానికి ఆదాయం బాగా పెరిగిందని చెప్పవచ్చు.పన్ను ఎగవేతలను అరికట్టడం, ఐజీఎస్‌టీ సర్దుబాట్లు మెరుగుపరచడం, పెట్రోలియం ఉత్పత్తులపై రాబడి పెరగడం వల్ల ఇది సాధ్యమైందని వాణిజ్య పన్నుల శాఖ తెలిపింది. పన్నులు ఎగ్గొట్టకుండా నిఘా పెంచడం వల్ల మంచి ఫలితాలు




వచ్చాయని వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు అన్నారు. ఐజీఎస్‌టీ సర్దుబాట్లను సరిచేయడం, పెట్రోలియం ఉత్పత్తులపై రాబడి పెరగడం కూడా కలిసొచ్చాయని వివరించారు. వృత్తి పన్నులో 55% వసూళ్లు సాధించామని ఆయన తెలిపారు.

## ఈ చాలన్ కేసులు
# పెండింగ్ ఉన్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్

### సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్.. ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్

**సిద్దిపేట:** రాజీవ్ రహదారి పొన్నాల వై జంక్షన్ వద్ద సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ విజయ్ భాస్కర్, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి రాజీవ్ రహదారి పొన్నాల వై జంక్షన్ వద్ద ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనాల గురించి తనిఖీ నిర్వహించగా గత కొన్ని రోజుల నుండి ఈ చాలన్ కేసులు ఓవర్ స్పీడ్, విత్‌ఔట్ సీట్ బెల్ట్, విత్‌ఔట్ సీట్ హెల్మెట్, త్రిబుల్ రైడింగ్. పెండింగ్ ఉన్న వాహనాలు గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. 450 వాహనాలపై, పెండింగ్ ఉన్న ఈ చాలన్ కేసులు గుర్తించి,వాహనాల యజమానులుతో పేటీఎం, ఈ చాలన్ ఆన్లైన్ యాప్ ద్వారా జరిమానా కట్టించడం జరిగింది.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపి సుమన్ కుమార్ మాట్లాడుతూ. తరచుగా ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనాల గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. 3 కానీ అంతకంటే ఎక్కువ ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనదారులు వారి ఫోన్ నెంబర్లకు మెసేజ్ వస్తుంది. అది చూసుకొని వెంటనే



పేటీఎం, మీసేవ, ఫోన్ పే, ఈ చాలన్ ఆన్లైన్ యాప్ ద్వారా, బ్యాంకు ద్వారా ఆన్ లైన్ లో జరిమానా చెల్లించాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని, కారు డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించి నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించే క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రమాదాల నివారణ గురించి అధిక వేగంగా మరియు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## రైతులకు అండగా

# మోదీ ప్రభుత్వం..

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



**రంగారెడ్డి:**రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో ని రైతు వేదికలో పియం కిసాన్ సమ్మన్ నిధి 20వ విడత ద్వారా రూ 20500 కోట్లు నిధుల కేటాయింపు కార్యక్రమానికి కేంద్ర మంత్రి గంగా పురం కిషన్ రెడ్డి,ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మాల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు.కిషన్ రెడ్డి మాట్లాడుతూ రైతు అకౌంట్ లలో నిధులను సమకూరుస్తున సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మోదీ సందేశంలో పూర్తిగా వివరించడం జరిగింది. దేశంలో జరిగిన అనేక విషయాలను మోడీ వివరించారు. మన దేశం ఈ నాలుగవ అతి పెద్ద ఆర్థిక దేశం గా ఎదిగింది. భారత్ దేశం ఆర్థికంగా ఎదగండం ఏంటి మిగతా దేశాలు ఆలోచిస్తున్నాయని అన్నారు.మనం అభివృద్ధి చెందుతుంటే అనేక అభివృద్ధి చెందిన దేశాలు జీర్ణించుకోలేక పోతున్నారు. కరోనా కు మందు తయారు చేసి ఉచితంగా వ్యాక్సిన్ ప్రపంచ దేశాలకు పంపడం జరిగింది. గతంలో ప్రకృతి వైపరీత్యాలు వస్తే ప్రపంచ దేశాల వైపు మనం చూసే పరిస్తితి ఉండే కానీ ఇప్పుడు భారత్ ఆ స్థితిలో లేదు. పాలను ఉత్పత్తి లో మనం ముందు ఉన్నాము. భారత్ కు వ్యతిరేకంగా మన వల్లే మాట్లాడుతూ ఉన్నారు. మన బడుగు బలహీన వర్గాలు కోసం అందరం పనిచేయాల్సిన పరిస్థితి. ధాన్యం కొనులుగులోలుకు కేంద్ర ప్రభుత్వం నుండే నిధులను ఇవ్వడం జరుగుతుంది. కేద్రం 26 వేల కోట్లా రూపాయలు ఖర్చు చేస్తుంది. ఎరువుల ధర పెరగని దేశం మన భారత దేశం. 2600 రూపాయలు యురియాకి కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. కిసాన్ సమ్మన నిధి ప్రతి నాలుగు నెలల ఒకసారి పంట కోసం డబ్బులు వేయడం జరుతుంది. కిషన్ క్రెడిట్, పంటల సమగ్ర భీమా పథకం ,రైతు సంక్షేమ కోసం మోడీ కృషి చేస్తున్నారు. పొదుపు సంఘాలకు ఎలాంటి ఆలస్యంగా కల్గకుండా రుణాలను ఇవ్వాలని అదేశించడం జరిగిందని అన్నారు.గ్రామ గ్రామానికి కేద్రం నిధులు నుండి రోడ్డులను వేయడం జరుగుతుంది. మన రాష్ట్ర మిగులు బడ్జెట్ గా ఉండినది...కానీ ఇప్పుడు అంధకారంలో కి మారిందిఅని అప్పులు ఇవ్వకపోతే విద్యుత్ బిల్లులు కట్టలేని స్థాయికి వచ్చింది. మన దేశ ఆర్థిక వ్యవస్థకు రైతును కాపాడే బాధ్యత మందే. వర్షపు నీరును కాపాడి భూగర్భ జలాలను కాపాడుకోవాలి. వ్యవసాయ లో మార్పులు ఎంతో అవసరం ఉంది,పంట మార్పిడి చేద్దాం. అలాంటప్పుడు ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వం తోడ్పాటు కల్పిస్తుందని అన్నారు

## కేసీఆర్ వరుసభేటీలు

# పక్కా వ్యూహంతో దళపతి

**హైదరాబాద్, ఆగస్టు 2:**తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో కేసీఆర్ స్టైల్ చాలా భిన్నమైంది. చాలా కాలంగా సైలెంట్‌గా ఉంటూ ఒక్కసారి జనంలోకి వచ్చి సంచలనంగా మారుతారు. ఇప్పుడు అదే జరుగుతోందా అనే చర్చ బీఆర్ఎస్‌లో నలుగుతోంది. వివిధ కారణాలతో చాలా కాలంగా సైలెంట్‌గా ఉంటున్నారు కేసీఆర్. పార్టీ ఆవిర్భావం సందర్భంగా వరంగల్‌లో పెట్టిన సమావేశం తర్వాత మరోసారి జనంలోకి వచ్చింది లేదు. కానీ తరచూ పార్టీ నేతలతో మాత్రం సమావేశం అవుతున్నారు. కానీ గత వారం పది రోజుల నుంచి ఏకధాటిగా మంతనాలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. రాబోయే రోజుల్లో ఏదో పెద్దగానే ప్లాన్ చేస్తున్నారని పార్టీనేతలు చెబుతున్నారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లోనే కేటీఆర్ , హరీషరావు, జగదీష్ రెడ్డితో కేసీఆర్ సుదర్ఘంగా సమావేశమయ్యారు. దాదాపు పది గంటల పాటు సమావేశం సాగింది. ఇవాళ కూడా కంటిన్యూగా సమావేశం జరుగుతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అసలు కేసీఆర్ సమావేశాలు వెనుక ఉన్న అసలు ఉద్దేశం ఏంటీ? ఒకసారి చూద్దాం. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్‌కు సుప్రీంకోర్టు మూడు నెలల గడువు ఇచ్చింది. దీనిపై ఎలాంటి వ్యూహాన్ని అనుసరించాలి. వారిపై ఎలా అనర్హత వేటు వేయించాలనే విషయాలపై కూడా మంతనాలు సాగిస్తున్నారు. స్పీకర్ అనుకూలంగా నిర్ణయం తీసుకునేల ఎలా ఒత్తిడి తీసుకురావాలనే చర్చకూడా పార్టీలో జరుగుతోంది. వరంగల్ సమావేశం తర్వాత తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చాలా మార్పులు వచ్చాయి. బీఆర్ఎస్ పార్టీలో కూడా చాలా అప్‌డేట్స్ మనం చూశాం. కానీ ఏ విషయంపై కూడా కేసీఆర్ అటు ఇంటర్నెల్‌చర్చల్లో కానీ, వేరే ఎక్కడ కూడా స్పందించలేదు. ముఖ్యంగా కవిత విషయంలో సైలెంట్‌గా ఉంటూ వస్తున్నారు. ఒకటిరెండుసార్లు కేటీఆర్ స్పందించారే



తప్పా అధినేత నుంచి వేరే ఏ వ్యక్తి కూడా స్పందించలేదు. ఇప్పటికి కూడా ఆ వివాదం ఇంకా కొలిక్కి రాలేదు. కవిత ఎక్కడా బీఆర్ఎస్ ప్రమేయం లేకుండానే తన కార్యక్రమాలు చేసుకుంటూ పోతున్నారు. బీఆర్ఎస్ పార్టీలోనే కాకుండా తెలంగాణ రాజకీయాల్లో కూడా చాలా అప్‌డేట్స్‌చూశాం. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై పెను దుమారమే రేగుతోంది. దీనిపై విచారణ చేసిన కమిటీ తన నివేదికను సిద్ధం చేసింది. ఇందులో ఏం ఉందనే ఆసక్తి యావత్ తెలుగు రాష్ట్రాల్లో ఉంది. ఇది కూడా పార్టీని టెన్షన్ పెడుతోంది. ఈ విచారణకు కేసీఆర్, హరీష్‌రావు, ఈటల రాజేందర్ హాజరై తమ వాదనలను వినిపించారు. ఇప్పుడు ఫైనల్ రిపోర్టులో ఏం ఉంది. అది రాజకీయంగా ఎంత సంచలనం కలిగించబోతోంది అనే విషయాలపై చర్చ జరుగుతోంది. ఈ రిపోర్టులో తమకు వ్యతిరేకంగా విషయాలు ఉంటే ప్రజల్లోకి ఎలా వెళ్లాలి, ప్రభుత్వ ప్రచారాన్ని ఎలా తిప్పికొట్టాలనే విషయాలపై దృష్టి పెట్టారుతెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడిగా వచ్చిన రామచందర్రావు జిల్లాలను చుట్టేస్తున్నారు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామేనంటూ చెప్పుకుంటున్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని అంతర్గత కుమ్ములాటలతో ప్రజల తరఫున పోరాడే శక్తి ఆ పార్టీకి లేదని ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు చూసి ఓటేసిన ప్రజలు మోసపోయారని ఇప్పుడు బీజేపీవైపు ప్రజల చూస్తున్నారని ఆయన ప్రచారం చేస్తున్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటాలని ఊరూరా తిరుగుతున్నారు. ఇది కూడా బీఆర్ఎస్‌ను పరుగులు పెట్టించేలా చేస్తుంది. తెలంగాణలో మరికొన్ని రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రారంభంకానున్నాయి. పార్టీ బలోపేతానికి ఆయువుపట్టుగా భావించే ఈ ఎన్నికల్లో సత్తా చాటాలని అన్ని పార్టీలు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో భాగంగానే కాంగ్రెస్ పాదయాత్రతో ప్రజలను కలుస్తుంటే, జిల్లా యాత్రలపేరుతో బీజేపీ జనంలో ఉంటోంది. ఇక్కడ బీఆర్ఎస్ మాత్రం కాస్త వెనకబడిందనే చెప్పాలి. ఇప్పుడు ఈవిషయంపై కూడా వ్యూహరచన చేస్తున్నారు కేసీఆర్. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి అయ్యే వరకు కేడర్ అంతా ప్రజల్లో ఉంటూనే ప్రచారం చేయాల్సిన అంశాలపై దృష్టి పెట్టబోతున్నారు.బీసీ రిజర్వేషన్ అంశంపై బీఆర్ఎస్ ఇప్పటి వరకు పెద్దగా పట్టించుకున్నది లేదు. కానీ అన్ని పార్టీలు బీసీ జపం చేస్తున్న వేళ ఇప్పటికైనా స్పందించాలనే ఉద్దేశంతో భారీ స్కెచ్ వేసినట్టు తెలుస్తోంది. దీనిపై చర్చించేందుకు కరీంనగర్‌లో బీసీ సభ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. దీన్ని విజయవంతం చేసి కాంగ్రెస్ బీజేపీకి షాక్ ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటి వరకు ప్రత్యర్థులు చేస్తున్న ప్రచారం ఏంటీ, దాన్ని ఎలా కౌంటర్ చేయాలనే అంశాలపై ఫోకస్ పెట్టినట్టు సమాచారం. ఇలా పార్టీలోని అంతర్గత సమస్యలు, రాజకీయ ప్రత్యర్థులను ఢీ కొట్టే వ్యూహాలను కేసీఆర్ సిద్ధం చేస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# కామారెడ్డి డిక్లరేషన్ ను తుచ తప్పకుండా అమలు చేయాలి

**బిజెపి ఆద్వర్యం లో ఇందిరాపార్క్ వద్ద బారి ధర్నా**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు డిమాండ్**

**హైదరాబాద్ ఆగష్టు 2:**బీ2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీలకు అనేక హామీలు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను తుచ తప్పకుండా అమలు చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు డిమాండ్ చెసారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీలను మభ్యపెట్టే కాంగ్రెస్ కపట నాటకానికి వ్యతిరేకంగా, బీసీల హక్కుల కోసం శనివారం ఇందిరాపార్క్ ధర్నాచౌక్ లో జరిగిన బిజెపి ధర్నా లో పాల్గొని ప్రసంగించ్చరు. %వవ% సందర్బంగా రామ చంద్ర రావు మాట్లాడుతూ కామారెడ్డి సభకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో భారీ ఎత్తున ప్రకటనలు చేశారు. కానీ బీసీలకు ఇచ్చిన హామీలేవీ అమలు చేయలేదు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రకటించారు. బీసీల పేరుతో అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా కుట్ర చేస్తున్నారు.బీసీ సంక్షేమానికి ఏడాది రూ.20 వేల కోట్లు, ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు ఆ హామీని పూర్తిగా మరిచిపోయారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. బిజెపి ఆ బిల్లుకు భేషరతుగా మద్దతు తెలిపింది. ఆ తర్వాత ఆ బిల్లు అసెంబ్లీలో పాస్ అయింది. అయితే దాదాపు ఐదారు నెలలు గడిచినా ఎటువంటి కార్యాచరణ చేపట్టలేదు. హైకోర్టు మూడు నెలల్లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలంటూ చివాట్లు పెట్టిన తర్వాతనే కాంగ్రెస్



ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ సుకొచ్చింది. 243%ణ%(6) క్లాజ్ ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్లను నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉంది. అయినా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించకుండా, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కేంద్రంపై నిందలు వేస్తోంది.42% బీసీ డిక్లరేషన్ అనే హామీని కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. అప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా డిక్లరేషన్‌ను విడుదల చేశారు. ఇప్పుడు ఆ బిల్లును అమలు చేయాల్సిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానిదే. కానీ కేంద్రంపై నెపం మోపడం ఏమిటి? దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.42% బీసీ రిజర్వేషన్ల విషయంలో బీసీలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. కానీ అసలు నిజం ఏమిటంటే... అందులో కేవలం 32 శాతం మాత్రమే బీసీలకు ఇవ్వాలనుకుంటున్నారు. మిగతా 10 శాతం మాత్రం ఎంఐఎం చెప్పినట్టు, ఓవైసీ సోదరుల ఒత్తిడితో ముస్లింలకు కేటాయించాలని చూస్తున్నారు. మతపరమైన రిజర్వేషన్లను బీసీ రిజర్వేషన్ పేరిట తేవడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తోంది.బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే... 42% రిజర్వేషన్లలోని ముస్లింలకు కేటాయించిన 10% రిజర్వేషన్లను ఎత్తివేయాలి.బీసీ సామాజిక వర్గానికి చెందిన నరేంద్ర మోదీ గారిని ప్రధానమంత్రిగా చేసిన పార్టీ బిజెపి. బీసీ కమిషన్‌ను తీసుకొచ్చి, దానికి రాజ్యాంగబద్ధత కల్పించినది కూడా బిజెపియే.కేంద్ర కేబినెట్‌లో 27 మంది బీసీ మంత్రులు ఉన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఐదుగురు ముఖ్యమంత్రులు బీసీలు.1947 నుంచి ఇప్పటివరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గానీ, తెలంగాణలో గానీ ఒక్క బీసీని కూడా ముఖ్యమంత్రిగా చేయని పార్టీ కాంగ్రెస్.రాష్ట్రంలోని 9 కార్పొరేషన్‌లకు చైర్మన్లను నియమించగా.. అందుకో కేవలం ఒక్కరే బీసీ కావడం కాంగ్రెస్ వైఖరిని చూపిస్తోంది. కాంగ్రెస్ కేబినెట్‌లో కేవలం ముగ్గురు బీసీ మంత్రులే ఉన్నారు.గత %+ఎవీజ% ఎన్నికల్లో 50 బీసీ డివిజన్లలో 35 డివిజన్లు మజ్లిస్‌కు కేటాయించారు. దీనివల్ల బీసీల హక్కులను కాలరాశారు. ఇప్పుడు బీసీలను మరోసారి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలి.బీఆర్ఎస్ హయాంలో ఎంబీసీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. కానీ ఎంబీసీల సంక్షేమం కోసం తగిన విధంగా పనిచేయలేదు. సంచార జాతుల సహా అనేక బీసీ కులాల అభివృద్ధిపై దృష్టి పెట్టలేదు.బీసీలకు పెద్దపీట వేస్తున్న బిజెపికి బీసీ సమాజం అండగా ఉంది. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బీసీలను భారతీయ జనతా పార్టీ నుంచి దూరం చేయాలనే కుట్ర చేస్తోంది.

## ప్రభుత్వ సొమ్ము

# తిన్నవాళ్లను తిరిగి కక్కిస్తాం..

**మహేష్ గౌడ్ స్ట్రాంగ్ వార్నింగ్**



**సంగారెడ్డి:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ దోషి అని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెప్పిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వృథా చేసి తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తేల్చి చెప్పిందని అన్నారు. ఇంజనీర్లు చెప్పింది కేసీఆర్ వినకుండా తన సొంత లాభం మాత్రమే చూసుకున్నారని విమర్శించారు. ఇవాళ(శనివారం) ఆందోలు మండలం సంగుపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. తనకి ఇష్టం ఉన్న చోట కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాలని కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. రెండే పిల్లర్లు కుంగాయని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని...ఇది సామాన్య విషయమా..? అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కారు రేస్‌లో మాజీ మంత్రి కేటీఆర్ అవినీతికి పాల్పడలేదా..? అని నిలదీశారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వాళు కక్కక తప్పదని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

# కాంగ్రెస్ మాత్రమే మోదీని కుర్చీ నుంచి దింపగలదు


**రేవంత్‌రెడ్డి**



**ఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్రమోదీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ తన కుర్చీ వదులుకోవడానికి సిద్ధంగా లేరని విమర్శించారు. ఆర్ ఎస్ ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ 75 ఏళ్లు నిండిన వారిని పదవి నుంచి వైదొలగాలని చెప్పిన మోదీ ఎందుకు వినడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. 2001 నుంచి మోదీ కుర్చీ ఎందుకు వదలడం లేదని ప్రశ్నించారు. అద్వానీ, మురళీ మనోహర్‌జోషికి వర్తించిన వయసు మోదీకి వర్తించదా? అని నిలదీశారు. మోదీనీ కుర్చీ నుంచి వచ్చే ఎన్నికల్లో దించేది రాహుల్ గాంధీ మాత్రమేనని ఉద్ఘాటించారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ నేతృత్వంలో మోదీని ఓడిస్తామని హెచ్చరించారు. మోదీని ఓడిస్తాం, దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుతామని ఉద్ఘాటించారు. ఢిల్లీలో సీఎం రేవత్‌రెడ్డి పర్యటిస్తున్నారు. ఇవాళ(శనివారం) ఢిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. దేశానికి రాజ్యాంగాన్ని ఇచ్చింది కాంగ్రెస్ అని సీఎం రేవంత్‌రెడ్డి నొక్కిచెప్పారు. సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న పార్టీ కాంగ్రెస్ అని అభివర్ణించారు. బీజేపీతో సహా అన్ని పార్టీలు అధికారంలో లేకపోతే ఇంటికే పరిమితమని విమర్శించారు. అధికారంలో ఉన్నా లేకున్నా కాంగ్రెస్‌ది ప్రజాపక్షమేనని ఉద్ఘాటించారు. పాకిస్థాన్‌పై యుద్ధం చేసి తూర్పు పాకిస్థాన్‌ని విడదీసింది కాంగ్రెస్ అని గుర్తుచేశారు. దేశం కోసం తన ప్రాణాన్ని కూడా ఇందిరాగాంధీ త్యాగం చేశారని కొనియాడారు. స్వాతంత్ర్యం రాకముందే కాంగ్రెస్ పార్టీ ఉందని తెలిపారు. బీజేపీ నేతలకు గుర్తు చేస్తున్న.. బ్రిటిష్ వాళ్లతో పోరాడి స్వాతంత్ర్యం తీసుకొచ్చిందే కాంగ్రెస్ అని ఉద్ఘాటించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇందిరాగాంధీ పాకిస్థాన్‌పై యుద్ధం ప్రకటించి పాకిస్థాన్‌ను రెండు ముక్కలు చేసి కాళీకామాత అవతారం ఎత్తారని చెప్పుకొచ్చారు. ఉగ్రవాదుల నుంచి దేశాన్ని ఇందిరాగాంధీ రక్షించారని ఉద్ఘాటించారు. రాజీవ్ గాంధీ ఉగ్రవాదుల పోరులో మరణించారని గుర్తుచేశారు. వచ్చే ఎన్నికల్లో మోదీ, బీజేపీని కాంగ్రెస్ ఓడిస్తుందని తెలిపారు. 2004లో కేంద్రంలో అధికారంలోకి కాంగ్రెస్ వచ్చిన సోనియాగాంధీ ప్రధాని పదవి తీసుకోలేదని గుర్తుచేశారు. ప్రధాని పదవిని త్యాగం చేసిన ఘనత సోనియాగాంధీదని ప్రశంసించారు. రాహుల్‌గాంధీ ప్రధాని కావాలనుకుంటే ఎప్పుడో అయ్యేవారని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి. దేశవ్యాప్తంగా తెలంగాణ మోడల్ అమలు చేసి చూపిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశామని తెలిపారు. రాహుల్‌ను ప్రధానిని చేసేవరకు కాంగ్రెస్ శ్రేణులు కలిసి పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని నొక్కిచెప్పారు. సామాజిక న్యాయం కోసం కేంద్రప్రభుత్వం ప్రయత్నం చేయడం లేదని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ 150 సీట్లకు మించి గెలవదని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అంతా రాహుల్ గాంధీ వెంట ఉంటారని ఉద్ఘాటించారు.

## ఈ నెల 4న తెలంగాణ

# కేబినెట్ భేటీ..




**హైదరాబాద్:** ఆగస్టు 4న తెలంగాణ కేబినెట్ భేటీ తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది కాళేశ్వరం కమిషన్ నివేదికపై కేబినెట్ ప్రత్యేక భేటీ నిర్వహించనుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అధ్యయనం కోసం కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీలో సభ్యులుగా నీటిపారుదలశాఖ సెక్రటరీ, న్యాయశాఖ సెక్రటరీ, జీఏడీ సెక్రటరీ ఉన్నారు. ఈ కమిటీ ఆగస్టు 4న రాష్ట్ర మంత్రివర్గానికి తన నివేదికను సమర్పించనుంది. ఆ తరువాత క్యాబినెట్ సమావేశంలో నివేదికలోని సూచనలు సిఫార్సులపై చర్చించనున్నారు.

# సాగర్ కు తగ్గిన వరద

**నల్గొండ:**నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి తగ్గింది. 22 క్రస్ట్ గేట్లను.. 5'అడుగులు ఎత్తి.. 1,66,188 క్యూసెక్కుల దిగువకు నీటి విడుదల చేసారు. ఇన్ ఫ్లో & ఔట్ ఫ్లో: 2,12,799 క్యూసెక్కులు. ప్రాజెక్టు నీటి మట్టం: 590 అడుగులు.. ప్రస్తుతం: 585 అడుగులు. డ్యామ్ పూర్తి నీటి సామర్థ్యం: 312 టీఎంసీ.. ప్రస్తుతం: 297.4350 టీఎంసి. కుడి కాలువ: 8023 క్యూసెక్కులు. ఎడమ కాలువ: 7937 క్యూసెక్కులు. పవర్ హౌస్ ద్వారా: 29,151 క్యూసెక్కుల నీరు విడుదల చేసారు.

# ఒక్క క్షణం

ఒక్క క్షణం నేను ఆలోచిస్తే చాలు
ప్రతి వస్తువు కొనేముందు.,
నా దేశపు రూపాయి కాపాడుకునేదాన్ని...
చాక్లేటు కొన్నా..., బిస్కిట్టుకొన్నా..,బేకరీలో కేకు కొన్నా..,. చివరకు
పిజ్జా, ఏఏఫ్సీ చికను కొన్నా,
మజావుల్ల ఛీజు కొన్నా.,
ఇందులో నాణ్యమైన సరుకేమున్నదని...
ఒక్కక్షణం నేను ఆలోచిస్తే చాలు..,

చీరకొన్నా.., రవిక కొన్నా..,
చినదానికి చెవిపోగు కొన్నా..,
ఒక్క క్షణం నేను ఆలోచిస్తే చాలు...

సూటు కొన్నా.., బూటు కొన్నా.., చేతిలోని ట్యాబు కొన్నా..,
ఒక్క క్షణం నేను ఆలోచిస్తే చాలు..

బుక్కు గొన్నా.., బైకుగొన్నా..,
సొల్లు కబుర్ల సెల్ ఫోను కొన్నా..,

ఒక్కక్షణం నేను ఆలోచిస్తే చాలు..

పరాయి వారిది అణా .., అయినా ముట్టని నేను
తెలియకుండానే నాతల్లి..ని
పరేషానీలో పెడితిని కదా..,

ఒక్క క్షణం నేను ఆలోచిస్తే ఎంత బాగుండు కదా...?

నా దేశం ఆర్థిక విలువలను
నేనే నిలబెట్టుకుందు కదా..

ఈపాటికే వందల వేల డాలర్లు
ఒక్క రూపాయి తో సమానమగు ను కదా..,
ఏలననగా.., లక్ష దినార్ల సమానమైన ఒక్క రామారము లాగా....

తుంగన అరుంధతీ శ్రీనివాసరావు ముదిరాజని

# రెండు పిల్లర్లు కుంగడం సామాన్య విషయమా ?



సంగారెడ్డి:కేసీఆర్ దోషి అని కాళేశ్వరం కమిషన్ చెప్పింది. ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వృధా చేసి అప్పులపాలు చేశాడని కమిషన్ తేల్చి చెప్పిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఇంజనీర్లు చెప్పింది కేసీఆర్ వినకుండా తన సొంత లాభం మాత్రమే కేసీఆర్ చూసుకున్నాడు. తనకి ఇష్టం ఉన్న చోట ప్రాజెక్టు కట్టాలని కేసీఆర్ ఆదేశాలు ఇచ్చాడు. రెండే పిల్లర్లు కుంగాయని అంటున్నారు...ఇది సామాన్య విషయమా..? ఈ కార్ రేస్ లో కేటీఆర్ అవినీతికి పాల్పడలేదా..? ప్రభుత్వ సొమ్ము తిన్న వాళ్ళు కక్కక తప్పదని అన్నారు. ఇతర ఎమ్మెల్యేలను పార్టీలోకి తీసుకున్న నియోజకవర్గాల్లో ఇబ్బందులు ఉన్నాయి. ప్రతిపక్షాలు చేసిన కుట్రలతోనే ఇలా చేయాల్సి వచ్చింది. కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు సహజం... పార్టీలో గ్రూపులు ఉండాలి. కాంగ్రెస్ పార్టీలో గొప్పతనం ఏంటంటే గ్రూపులే ఎన్ని గ్రూపులు ఉన్న ఎన్నికలు వచ్చేసరికి అందరూ ఒక్కటై పార్టీ కోసం పోరాడాలి. గ్రూపుల వల్ల పార్టీకి నష్టం జరగకుండా చూసుకునే బాధ్యత మాది. పార్టీలో పాత నీరుతో పాటు కొత్త నీరు కూడా ఉండాలి. పాతకొత్త కలయికలతో పార్టీ దృఢంగా ఉంటుంది. సుతి లేని సంసారం చేసి 8 లక్షల కోట్లు అప్పు చేశావు. కేసీఆర్ కుటుంబం అంటే అబద్ధాల పుట్ట. మీ చేతకానితనం వల్ల బనకచర్ల ప్రాజెక్టు వస్తుంది. మేము మేల్కొని ఫిర్యాదు చేస్తే ప్రాజెక్టు పనులు ఆగాయని అన్నారు.

# దానం.... ఇక నిదానం

హైదరాబాద్, ఆగస్టు 2: బీఆర్ఎస్ నుంచి గెలిచి పార్టీ మారి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిపై అనర్హత కత్తి వేళ్లాడుతుంది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. స్పీకర్ కూడా దీనిపై స్పందిస్తూ పార్టీని ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇస్తామని తెలిపారు. దీనిపై వారితో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అయితే ఇప్పుడు పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలలో తొమ్మిది మంది పరిస్థితి వేరు. ఒక్కరి పరిస్థితి వేరుగా ఉంది. అందులో ముఖ్యంగా ఒకరికి మాత్రం అనర్హత వేటు పడే అవకాశం ఎక్కువగా ఉందని న్యాయనిపుణులు కూడా చెబుతున్నారు. అందుకే అందిరి వేళ్లూ ఆయన వైపు చూపుతున్నాయి. శాసనసభ ఎన్నికల్లో... 2023 లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో గెలిచిన వారిలో మొత్తం పది మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు అప్పటి కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి సమక్షంలో పార్టీ కండువాను కూడా కప్పుకున్నారు. వీరంతా కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరకపోయినా వారికి మద్దతుదారుగా నిలిచారు. ఖైరతాబాద్



ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే ఎం. సంజయ్ కుమార్, రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ లు బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికై కాంగ్రెస్ పార్టీలో చేరారు... అయితే ఈ పది మందిలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పరిస్థితి మాత్రం అనర్హత విషయంలో ఒకింత సీరియస్ గానే కనపడుతుంది. ఎందుకంటే మిగిలిన ఎమ్మెల్యే లందరూ కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పార్టీ కండువాను మాత్రమే కప్పుకున్నారు. అది పక్కన పెడితే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాత్రం బీఆర్ఎస్ గుర్తుపై ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిచి 2024 లోజరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. దీంతో దానం నాగేందర్ మాత్రం అడ్డంగా దొరికపోయినట్లయింది. ఎందుకంటే ఎంపీ ఎన్నికల్లో అధికారికంగా పోటీ చేయడంతో ఆయనపై అనర్హత వేటు పడుతుందని అంటున్నారు. దానం మాత్రం వేటు నుంచి తప్పించుకోలేరని న్యాయనిపుణులు చెబుతున్నారు. మరి స్పీకర్ నిర్ణయం ఎలా ఉంటుందన్నదానిపై ఉత్కంఠ నెలకొంది.

# పోస్టాఫీసు ముందు మహిళలు

హైదరాబాద్, ఆగస్టు 2:వికారాబాద్ జిల్లాలో విచిత్ర సంఘటన చోటు చేసుకుంది. పరిగిలోని స్థానిక మహిళలు ఒక్కసారిగా పోస్టాఫీసు వద్ద పెద్ద ఎత్తున బారులు తీరారు. తెలంగాణ ప్రభుత్వం అందించే భాగ్యలక్ష్మీ స్కీం ద్వారా రూ. 2,500 నగదు జమ అవుతోందని స్థానికంగా వదంతులు రావడంతో.. వందలాది మహిళలు ఆ డబ్బులు తీసుకుందామని.. పోస్టాఫీసులో అకౌంట్‌లు తెరిచేందుకు ఉదయాన్నే అక్కడికి చేరుకున్నారు. చిన్న పిల్లల్ని సైతం పట్టుకుని లైన్‌లో నిల్చున్నారు.అయితే ఇదంతా వట్టి పుకార్లు మాత్రమేనని.. భాగ్యలక్ష్మీ స్కీంకు సంబంధించిన ఎలాంటి సర్క్యులర్ కూడా తపాలాశాఖకు రాలేదని.. సరైన సమాచారం కోసం ప్రజలు ప్రభుత్వ వెబ్‌సైట్లు, అధికారిక ప్రకటనలు ఫాలో అవ్వాలని తపాలా శాఖ సిబ్బంది కోరారు. అయితే తమ శాఖలో ఇలా అకౌంట్ల సంఖ్య పెరగడంతో సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పుడు ఈ అసత్య ప్రచారాల గురించే ఎందుకు చెప్పుకుంటున్నామంటే తాజాగా, తెలంగాణలోని మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు నెలకు రూ.2500 నగదును ఖాతాల్లోకి జమ చేస్తామని శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత త్వరలో ఈ పథకం అమలుపై నిర్ణయం తీసుకొని అర్హులైన ప్రతి మహిళకు ఈ నగదును వారి ఖాతాల్లో జమ చేస్తామని చెప్పింది. అయితే ఈ పథకం అమలుపై ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన రాకపోయినా రాష్ట్రంలో ఓ పుకారు మాత్రం వేగంగా విస్తరించింది. ప్రభుత్వం పోస్టాఫీసులో ఖాతా ఉన్న వారికే మహాలక్ష్మి డబ్బులు ఇస్తుందన్నదే ఈ పుకారు. ఇంకేముంది ఆ సమాచారం నోటా ఈనోటా చేరి జనాలు పోస్టాఫీసులకు క్యూ కట్టేలా చేసింది. ఇది వికారాబాద్ జిల్లా పరిగిలో జరిగిందమహాలక్ష్మి పథకం ఆశిస్తున్న మహిళలు వందలాదిగా పోస్టాఫీసు వెళ్లి కొత్త ఖాతాలను తెరవడానికి బారులు తీరారు. ఉదయం నుంచి పోస్టాఫీసు ప్రాంగణం అంతా జనసందోహంతో మారిపోయింది. ఆధార్ కార్డులు, జీరాక్సులతో పోస్టాఫీస్ తెరవకముందే అంతా క్యూ కట్టారుఒకరికొకరు చెప్పుకోవడం వల్లే తాము ఇక్కడకు వచ్చామని సమాధానం ఇచ్చారు. ఇదే విషయం అడిగితే పోస్టల్ సిబ్బంది దీనిపై తమకు ఎలాంటి సమాచారం లేదన్నారని మహిళలు చెబుతున్నారు. ఖాతా తెరవడానికి పొద్దున్నే అన్ని పనులు మానుకొని వచ్చామని, గంటల తరబడి క్యూలైన్లో నిలబడాల్సి వచ్చిందని వాపోయారు.మాకే సమాచారం లేదు : పోస్టాఫీసు మేనేజర్ను ఈ విషయంపై వివరణ కోరగా, తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సర్క్యులర్ లేదా ఆదేశాలు రాలేదని స్పష్టం చేశారు.



అయితే వచ్చిన వారందరికి పొదుపు ఖాతాలు ఓపెన్ చేయిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, నగదు బదిలీలకు సంబంధించిన అధికారిక సమాచారం కోసం ప్రజలు ప్రభుత్వ వెబ్సైట్లు, అధికారిక ప్రకటనలు, విశ్వసనీయ వార్తా సంస్థలను మాత్రమే అనుసరించాలని అధికారులు సూచిస్తున్నారు.హనుమకొండలోనూ సేమ్సీన్ : ఇలాగే కొన్ని రోజుల క్రితం హనుమకొండలోనూ మహిళలు నిజమేనని పోస్టాఫీసులకు భారీగా క్యూ కట్టారు. వారు వారం రోజులుగా పోస్టాఫీసు చుట్టూనే పడిగాపులు కాశారు. పుకార్లు నమ్మి ఇలా ఖాతా తెరవడానికి వచ్చామని చెప్పారు.

## నగర వ్యాప్తంగా అన్ని డివిజన్లలో వార్డు ఆఫీసర్లకు వార్డు కార్యాలయాల ఏర్పాటు

-కరీంనగర్ నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

-పలు డివిజన్ లలో పర్యటించిన కమీషనర్



కరీంనగర్: కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలోని అన్ని డివిజన్లలో వార్డు ఆఫీసర్లకు వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు.కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలోని పలు డివిజన్ లలో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ పర్యటించారు. శనివారం 10,11 డివిజన్ లకు చెందిన వార్డు కార్యాలయాలను సంధర్శించి తనిఖీ చేశారు. సంబంధిత డివిజన్లకు చెందిన వార్డు కార్యాలయంలో నిల్వ చేసినా ఫర్నిచర్ సామాన్లను తొలగించి వాడుకలోకి తీస్కరావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 11 డివిజన్ పరిదిలోని న్యూ శ్రీనగర్ కాలనీలో నగరపాలక సంస్థ ద్వారా అభివృద్ధి చేసిన చిల్డ్రన్స్ పార్కును తనిఖీ చేసి పరిశీలించారు. మరో వైపు 12 వ డివిజన్ లో వార్డు కార్యాలయ భవనం తో పాటు 35 వ డివిజన్ సప్తగిరి కాలనీలో ఏర్పాటు చేస్తున్న ప్రాథమిక వైద్య ఆరోగ్య శాల అధునీకరణ అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం మహిళా సంఘ భవనాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ సప్తగిరి కాలనీ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు పట్టణ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంకు సొంత భవనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అధునీకరణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. సప్తగిరి కాలనీ మహిళా భవనంలో మరో వార్డు సంబంధించిన ఆఫీసును ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. నగర వ్యాప్తంగా అన్ని డివిజన్లలో వార్డు ఆఫీసర్లకు వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీస్కోవాలని అన్నారు. 11,12 డివిజన్లలో కూడ వార్డు కార్యాలయాలను వాడుకలోకి తేవాలని కోరారు. న్యూ శ్రీనగర్ కాలనీలో గల చిల్డ్రన్స్ పార్కులో చెడిపోయిన వాటర్ పౌంటెన్, జిమ్ము పరికరాలను మరమ్మతు చేసి ప్రజలకు వాడుకలోకి తేవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్కులో ఎలాంటి చిన్న చిన్న మరమ్మతులు ఉన్న వాటిని పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ బుచ్చిరెడ్డి నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది..

-రిజర్వేషన్ల అమలుకు కేంద్రమే అడ్డు

-బీసీ బిల్లు, ఆర్డినెన్సు ఆమోదంలో జాప్యానికి నిరసనగా 5,6,7 తేదీలలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా

-రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



మంథని:బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్న కేంద్ర ప్రభుత్వం మాత్రం అడ్డుపడుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శనివారం మల్హర్ మండల కేంద్రంలోని తాడిచెర్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పాత్రికేయులతో మాట్లాడుతూ వెనక బడిన తరగతుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుందని కొనియాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీ లో బిల్లు పాస్ చేసి అమోదం కోసం రాష్ట్రపతి కి పంపించినప్పటికీ ఇప్పటి వరకు ఆమోదం లభించలేదన్నారు. అదేవిధంగా బీసీ రిజర్వేషన్ కోసం కేబినెట్ లో నిర్ణయించి ఆర్డినెన్సు తెచ్చినప్పటికీ ఇంకా గవర్నర్ ఆమోదం లభించలేదని తెలిపారు. కేంద్రం లో ఉన్న బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలకు బీసీ రిజర్వేషన్ లపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే బీసీ బిల్లును 9 వ షెడ్యూల్ లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీసీ బిల్లు, ఆర్డినెన్సు ఆమోదంలో జాప్యానికి నిరసనగా 5,6,7 తేదీలలో ముఖ్యమంత్రి అధ్యక్షతన దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలని నిర్ణయించామని , గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అప్పుడు బీసీ రిజర్వేషన్ చట్టం చేయకుండా ఇవాళ మొసలి కన్నీరు కారుస్తు రాజకీయ లబ్ధి కోసమే నింద ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వారికి బీసీ రిజర్వేషన్ ల పట్ల చిత్త శుద్ధి ఉంటె డిల్లీ లో జరిగే ధర్నాలో పాల్గొని బీసీ రిజర్వేషన్ బిల్లు కోసం తమతో కలిసి రావాలని డిమాండ్ చేశారు. తాడిచెర్ల గ్రామానికి చెందిన దళిత సోదరుడు దండు రమేష్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ ఆర్ ఈ జి ఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా నియమించడం దళితులకు దక్కిన గౌరవం అన్నారు. ఈ సందర్భంగా దండు రమేష్ ని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్హల్ రావు, సింగిల్ విండో చైర్మన్ ఇప్ప మొండయ్య, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అయిత రాజి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ జాబితాలో అనర్హులు..

అదిలాబాద్, ఆగస్టు 2:తెలంగాణ ప్రభుత్వం పేదవారి సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అందరికీ తెలిసిందే..! తొలి విడతలో ప్రతి నియోజకవర్గం నుంచి 3,500 మందికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారు. ప్రస్తుతం ఈ ఇళ్లన్నీ నిర్మాణ దశలో ఉన్నాయి. వచ్చే ఆగస్టు 15 నాటికి పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి, ఒకేసారి భారీ స్థాయిలో గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధతలో ఉన్నారు.అయితే తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ఒక కీలక అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. హౌసింగ్ వెరిఫికేషన్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో 1,950 మంది అనర్హులు ఈ పథకం ద్వారా ఇళ్లు పొందినట్లు గుర్తించారు. దీంతో అధికారుల నిర్ణయంపై చర్యలు తీసుకుంటూ, వారి ఇళ్లను రద్దు చేశారు. మరోవైపు శాఖపరమైన చర్యలకు సిద్ధమవుతున్నారు అధికారులు.ప్రభుత్వం అర్హులకే ఇళ్లు అందించాలనే ఉద్దేశంతో పక్కగా చర్యలు తీసుకుంటున్నా.. కొన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంతో అనర్హులకూ ఈ పథకం కింద ఇళ్లు మంజూరయ్యాయి. వారు అప్‌లోడ్ చేసిన ఫొటోల ఆధారంగా, ముందుగానే బేస్‌మెంట్ వరకు నిర్మాణం చేసిన వారికి కూడా అప్రూవల్స్ లభించాయి. ఈ విషయంపై హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ సీరియస్‌గా తీసుకున్నారు. బేస్‌మెంట్ పూర్తయిన తరువాత తొలి విడతలో రూ. లక్ష చెల్లించే సమయంలో ఈ అనర్హులను గుర్తించినట్లు ఎండీ గౌతమ్ తెలిపారు. వెంటనే వీరికి మంజూరు చేసిన ఇళ్లను రద్దు చేసి, వారి స్థానంలో కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు



జారీ చేశామని ఆయన చెప్పారు. అంతేకాక, దీనికి బాధ్యులైన పంచాయతీ సెక్రటరీలను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు.మొదటి విడతలో సొంత భూమి ఉండి, ఇల్లు లేని వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నామని గౌతమ్ స్పష్టం చేశారు. కానీ తనిఖీల్లో బయటపడిన 1,950 మంది గతంలోనే ఇంటి నిర్మాణం ప్రారంభించి బేస్‌మెంట్ వరకూ నిర్మించారని పేర్కొన్నారు. అధికారుల తనిఖీల ప్రకారం, పథకం కింద దశల వారీగా అనేక స్థాయిల్లో పరిశీలన, అనంతరం కలెక్టర్ ఆమోదం ద్వారా లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ తెలిపారు. అయినప్పటికీ కొన్ని చోట్ల గల అలసత్వం వల్ల అనర్హులకు కూడా ఇళ్లు మంజూరయ్యాయని వివరించారు. ఈ అంశంపై అధికారులు తగిన చర్యలు తీసుకుంటూ, పథకం నిజమైన అర్హుల చేతికి చేరేలా చర్యలు ముమ్మరం చేశారు.

# ఇంటింటికి సంజయన్న రాఖీ..

పోస్టర్ విడుదల చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్

రాఖీ పంపిణీ కార్యక్రమం చేపట్టిన ముత్యాల జగన్ రెడ్డిని అభినందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

రాఖీలతో పాటు మహాశక్తి ఆలయంలో అమ్మవార్ల సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన పసుపు కుంకుమ అందజేత

అనుబంధాలకు ప్రతీక రక్షా బంధన్

కరీంనగర్:మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి ఆధ్వర్యంలో గన్నేరువరం మండలం లోని ప్రతీ గ్రామంలో ఇంటింటికి రాఖీ అందించే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి సంబందించిన పోస్టర్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతులమీదుగా కరీంనగర్ లో శనివారం పోస్టర్ విడుదల చేసారు.అన్నా చెల్లెళ్ళ అనుబందానికి ప్రతీక గా నిలుస్తున్న రాఖీ పండగ ప్రాముఖ్యత ను పెంచడమే లక్ష్యం గా రాఖీ లతో పాటు మహాశక్తి దేవాలయంలో అమ్మవార్ల సన్నిధి లో ప్రత్యేక పూజలు చేసిన పసుపు, కుంకుమ పంపిణీ చేస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు జగన్ రెడ్డి తెలిపారు. మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేవిధంగా,సమాజం లో అనుబందాలను మర్చిపోతున్న తరుణంలో ఇటువంటి కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని కేంద్ర మంత్రి కొనియాడారు. అనుబందాలను గుర్తుచేసుకునే విదంగా ఈ రాఖీ పంపిణీ కార్యక్రమాన్ని గత మూడేళ్లుగా నిర్వహిస్తున్నట్లు జగన్ రెడ్డి తెలిపారు. కలకాలం నిలిచిపోయే అనుబందాన్ని మర్చిపోలేని రాఖీ పండగ రోజు రాఖీ లను మండల ప్రజలందరికీ అందించే కార్యక్రమాన్ని చేపట్టిన ముత్యాల జగన్ రెడ్డి ని కేంద్రమంత్రి బండి సంజయ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పుప్పాల రఘు, సొల్లు అజయ్ వర్మ, వరాల జ్యోతి,బండారు గాయత్రి, మాసం గణేష్, తాడూరి కిరణ్ రెడ్డి, బామండ్ల రాజు, మునిగంటి సత్తయ్య, పుల్లెల రాము తదితరులు పాల్గొన్నారు.

## కవిత నిరాహారదీక్ష పోస్టర్ ను ఆవిష్కరించిన విద్యార్థి నేతలు

హైదరాబాద్:తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్ర%శీ%ట్ ఆధ్వర్యంలో బీసీలకు స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో నిర్వహించనున్న 72 గంటల నిరాహారదీక్షను విజయవంతం చేయాలని తెలంగాణ జాగృతి విద్యార్థి నాయకులు పిలుపునిచ్చారు. నిరహార దీక్ష పోస్టర్ ను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద తెలంగాణ జాగృతి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థి నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కవిత తెలంగాణ వ్యాప్తంగా పర్యటించి అన్ని కుల సంఘాలను ఐక్యం చేసిందన్నారు. నాలుగు ఐదు ఆరు ఏడు తారీఖులలో ఇందిరాపార్క్ వేదికగా 72 గంటల నిరవధిక నిరాహార దీక్షకు నిర్వహించనున్నారని కాబట్టి తెలంగాణలో ఉన్నటువంటి ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు ఉద్యమకారులు బీసీలకు జరుగుతున్నటువంటి ఈ ద్రోహాన్ని ప్రశ్నించే క్రమంలో కవితక్కతో గొంతు కలిపి సంఘీభావంగా విచ్చేసి దీక్షను జయప్రదం చేయాలని తెలంగాణ సమాజానికి విజ్ఞప్తి చేశారు..

## ఛలో గోవా.. పోస్టర్ ఆవిష్కరణ...

కమాన్ పూర్:కమాన్ పూర్ మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహంముందు శనివారం ఈ నెల 7న గోవా రాష్ట్రం లో అఖిల భారత జాతీయ ఓబీసి 10వ మహాసభ " ఛలో గోవా " పోస్టర్ ను మంథని నియోజకవర్గ బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బిసి నాయకులతో కలసి పోస్టర్ ఆవిష్కరణ చేసారు. అనంతరం బిసి సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ మాట్లాడుతూ, గత రెండున్నర దశాబ్దాలుగా బీసీలకు కోసం సర్వస్వం త్యాగం చేసి ఉద్యమం ఊపిరిగా బీసీ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ముందుకు తీసుకెళుతున్న మన బీసీల సార్ అది జాజుల శ్రీనివాస్ నాయకత్వంలో మనం పోరాడి వెనక విజయాలు సాధించారాని, బిసి రిజర్వేషన్ల ఆరాధ్యులు బీపీ మండల్ దే సందర్భంగా ఆగస్టు 7న గోవా రాష్ట్రంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో.. అఖిలభారత మేమెంతో.. మాకంతా.. హలో బిసి.. ఛలో గోవా కు తరలి వెళ్లి కార్యక్రమాన్ని విజవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, తాటికొండ శంకర్, కొట్టె భూమయ్య, మచ్చగిరి రాము, గుర్రం లక్ష్మీమల్లు, బొమ్మగాని అనిల్, కమ్మగోని మల్లయ్య, పోల్దాసరి సాయికుమార్, మట్ట నర్సయ్య, కాస రవి, రాంచందర్, మానుక ఓదెలు, సుంచు శ్రీను, అనవేన అశోక్ లు పాల్గొన్నారు.

## సినిమా




# అతడికి అవార్డివ్వకపోవడం అన్యాయం



జాతీయ అవార్డులు ప్రకటించినపుడల్లా.. కొన్ని పురస్కారాల విషయంలో విమర్శలు రావడం, భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడం మామూలే. ఈ పురస్కారాల్లో అందరూ అమితాసక్తిని ప్రదర్శించేది ఉత్తమ నటుడి విషయంలోనే. కొన్నిసార్లు ఆ పురస్కారం సరైన నటుడికే దక్కిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతాయి. కొన్నిసార్లు అభ్యంతరాలు తప్పవు. ఈసారి జవాన్ సినిమాకు గాను షారుఖ్ ఖాన్‌కు అవార్డు ఇవ్వడం పట్ల ఎక్కువ వ్యతిరేకతే వస్తోంది. షారుఖ్ గొప్ప నటుడనడంలో సందేహం లేదు. జాతీయ అవార్డు ఇవ్వాల్సి ఉండి, ఇవ్వని పాత్రలు తన కెరీర్లో ఉన్నాయి. కానీ జవాన్ లాంటి సగటు కమర్షియల్ సినిమాలో ఆయన అంత గొప్పగా నటించాడు అనడానికి ఏమీ లేదు. ఇలాంటి పెర్ఫామెన్సులు షారుఖ్ నుంచి బోలెడు చూశాం. పోటీలో ఎన్నో గొప్ప పెర్ఫామెన్సులు ఉండగా.. జవాన్‌లో విజయ్ పాత్రకు గాను షారుఖ్‌కు జాతీయ ఉత్తమ నటుడి పురస్కారం ఇవ్వడం పట్ల ఎక్కువగా వ్యతిరేకతే వస్తోంది. గత ఏడాది కాలంలో వివిధ భాషల్లో అద్భుతం అనిపించే లీడ్ పెర్ఫామెన్సులు చాలానే ఉన్నాయి. వాటిలో ముందు చెప్పుకోవాల్సింది ది గోట్ లైఫ్: ఆడుజీవితంలోని పృథ్వీరాజ్ సుకుమారన్ పెర్ఫామెన్స్ గురించే. ఇందులో నజీబ్ అనే పాత్రలో మామూలుగా నటించలేదు పృథ్వీరాజ్.ఉపాధి కోసం సౌదీ అరేబియాకు వెళ్లి అక్కడ మోసపోయి బానిస బతుకు అనుభవించి.. అక్కడి నుంచి తప్పించుకుని ఎడారిలో నానా కష్టాలు పడి.. మృత్యు అంచులదాకా వెళ్లి చివరికి అక్కడ్నుంచి బయటపడ్డ ఒక సాధారణ వ్యక్తి కథ ఇది. పృథ్వీరాజ్ నాలుగేళ్లకు పైగా సమయం వెచ్చించి ఈ చిత్రం కోసం పడ్డ కష్టం గురించి ఎంత చెప్పినా తక్కువే. ఏకంగా 31 కిలోల బరువు తగ్గి.. చిక్కి శల్యమైన రూపంలో తెరపై కనిపించడం వెనుక ఎంత కష్టం దాగి ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక నజీబ్ పాత్రలో పరిణామ క్రమాన్ని తెరపై కళ్లకు కట్టేలా చూపిస్తూ పృథ్వీరాజ్ అందులో జీవించిన విధానం గురించి ఎంత చెప్పినా తక్కువే.

# భగవంత్ కేసరికి జాతీయ గౌరవం



71 జాతీయ అవార్డుల్లో భగవంత్ కేసరికి గౌరవం దక్కింది. ఉత్తమ తెలుగు చిత్రంగా పురస్కారం దక్కించుకుని బాలయ్యకు మరో మైలురాయి అందించింది. అమ్మాయిలను చదివించాలి, స్వశక్తులుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలి అనే సందేశంతో దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ ఎమోషనల్ డ్రామా బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించింది. ఆ టైంలో లియో రూపంలో ఎదురైన పోటీని తట్టుకుని భారీ వసూళ్లు రాబట్టింది. ఇప్పుడు ఏకంగా నేషనల్ అవార్డు అంటే నిర్మాత సాహు గారపాటితో పాటు టీమ్ మొత్తానికి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చే విషయమే. ముఖ్యంగా బాలయ్య అభిమానులకు.భగవంత్ కేసరికి ఇవ్వడం వెనుక ప్రధాన కారణం సినిమాలో ఉన్న ట్రూ ఎమోషన్. కొన్ని మాస్ ఎలిమెంట్స్ ఉన్నప్పటికీ బాలయ్య రెగ్యులర్ స్టైల్ లో కాకుండా అనిల్ రావిపూడి హీరో వయసుకు తగ్గ పాత్రను డిజైన్ చేసి గొప్పగా చూపించాడు. శ్రీలీలతో స్క్రీన్ మీద చూపించిన బాండింగ్ మహిళలను ఆకట్టుకుంది. పేరుకు కాజల్ అగర్వాల్ బాలకృష్ణకు జోడిగా ఉన్నా అవసరం లేని పాటలు పెట్టి సోల్ ని చంపలేదు. ఇన్ని జాగ్రత్తలు తీసుకోబట్టే పలు స్కూళ్ళు కళాశాలల్లో ఈ సినిమాని స్క్రీన్ చేసిన దాఖలాలు ఉన్నాయి. అరవై కోట్లకు పైగా వసూళ్లతో బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ నమోదు చేసుకుంది. నిజానికి గతంలో బాలకృష్ణ నటించిన కొన్ని సినిమాలకు జాతీయ అవార్డు రావాల్సింది. భైరవ ద్వీపం, ఆదిత్య 369, జననీ జన్మభూమి, సీతారామకళ్యాణం లాంటి వాటికి అభిమానులు ఆశించారు. కానీ జరగలేదు. ఇన్నేళ్లకు రావడం సంతోషించాల్సిన విషయమే. బాలకృష్ణకు గత మూడేళ్ళగా మంచి దశ నడుస్తోంది. ఒకపక్క నాలుగు బ్లాక్ బస్టర్లు పడ్డాయి.

# 70 లక్షల బ్యాగ్ పోగొట్టుకున్న నటి



ఊర్వశి రౌటెలా.. అటు బాలీవుడ్లో, ఇటు టాలీవుడ్లో స్పెషల్ సాంగ్స్ ద్వారా పాపులర్ అయిన నటి. తెలుగులో ఆమె వాల్తేరు వీరయ్య, డాకు మహారాజ్ లాంటి చిత్రాల్లో ప్రత్యేక గీతాల్లో నటించింది. సోషల్ మీడియాలో బాగా పాపులర్ అయిన ఊర్వశి.. ఇటీవల రూ.70 లక్షల బ్యాగ్‌ను పోగొట్టుకుందట. లండన్‌లోని గాట్విక్ విమానాశ్రయంలో తన బ్యాగు చోరీకి గురైనట్లు ఆమె వెల్లడించింది. గత నెలలో ఊర్వశి ప్రతిష్టాత్మక గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ 'వింబుల్డన్'కు హాజరైంది. అక్కడి నుంచి తిరుగు ప్రయాణంలో తన బ్యాగ్ పోగొట్టుకున్నట్లు ఆమె తెలిపింది. తన లగ్జరీ జ్యువెలరీ ఉన్న బ్యాగ్ అది అని.. దాని విలువ రూ.70 లక్షలని ఊర్వశి సోషల్ మీడియా పోస్టులో వెల్లడించింది. వింబుల్డన్ మహిళల ఫైనల్‌కు సెలబ్రెటీ గెస్ట్‌గా హాజరై అనంతరం గాట్విక్ విమానాశ్రయానికి చేరుకున్న తర్వాత అక్కడే తన బ్యాగ్ పోయిందని ఊర్వశి తెలిపింది. ఈ ఘటనపై ఆమె స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ.. విమానాశ్రయ సిబ్బంది నుంచి తగిన సహకారం అందలేదని ఊర్వశి వాపోయింది. గాట్విక్ ఎయిర్‌పోర్ట్ వర్గాల నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని ఆమె చెప్పింది. ఊర్వశి ఇలా విలువైన వస్తువులు పోగొట్టుకోవడం ఇది తొలిసారి కాదు. 2023లో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ సమయంలో ఆమె బ్యాగ్ సహా రూ. 45 లక్షల విలువైన వస్తువులు పోగొట్టుకుంది. మరో సందర్భంలో తన కస్టమైజ్డ్ లగ్జరీ ఐఫోన్ చోరీకి గురైనట్లు ఆమె వెల్లడించారు. తాజా ఉదంతం నేపథ్యంలో ఊర్వశికి ఎప్పుడూ ఏదో ఒక వస్తువు పోగొట్టుకోవడం అలవాటా అని నెటిజన్లు కౌంటర్లు వేస్తున్నారు.

# తండేల్ వెబ్ వెర్షన్.. అరేబియా కడలి?



ఒకే ఆలోచన ఇద్దరికి రావడం మాములే. క్రియేటివ్ ఫీల్డ్ లో తరచుగా ఇది జరుగుతూ ఉంటుంది. కొన్ని వివాదాలు అయిన సందర్భాలు ఉన్నాయి. కొన్ని గుర్తుపట్టకుండా మాయమైపోవడం ఎప్పటికీ ప్రపంచానికి తెలియవు. కొన్ని ఎటూ తప్పించుకునే ఛాన్స్ లేక బయటపడతాయి. మొన్న ఫిబ్రవరిలో విడుదలైన తండేల్ నాగచైతన్యకు మొదటి వంద కోట్ల గ్రాసర్ గా నిలిచిన సంగతి తెలిసిందే. వరస ఫ్లాపులతో సతమతమవుతున్నప్పుడు ఈ సినిమా రూపంలో తనకో పెద్ద ఊరట దక్కింది. హీరోయిన్ సాయిపల్లవి, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం లాంటి ఆకర్షణలు జనాన్ని మెప్పించుకుని మెచ్చుకునేలా చేశాయి. ఇదంతా గతం.వచ్చే వారం అమెజాన్ ప్రైమ్ లో అరేబియా కడలి అనే వెబ్ సిరీస్ రాబోతోంది. సత్యదేవ్ ప్రధాన పాత్ర పోషించగా ఆనంది ఫిమేల్ లీడ్ గా చేసింది. ట్రైలర్ చూస్తే తండేల్ గుర్తు రాకుండా ఉండటం అసాధ్యం. శ్రీకాకుళం జాలర్లు పొరపాటున సముద్రంలో పాకిస్థాన్ ఆర్మీకి చిక్కడం, అక్కడ జైల్లో నానా నష్టాలు పడటం, వాళ్ళ కుటుంబాలు న్యాయం కోసం ఢిల్లీకి వెళ్లడం ఇదంతా అరేబియా కడలో ఉంది. పాక్ పోలీస్ వ్యాన్ లో హీరో బృందం వెళ్తున్నప్పుడు దాడి జరిగే ఎపిసోడ్ కూడా రెండింట్లో ఒకేలా కనిపిస్తోంది. ఇన్ని సారూప్యతలు చూసి చైతు ఫ్యాన్స్ సైతం షాక్ తింటున్నారు. ఇదేంటని సోషల్ మీడియాలో చర్చించుకుంటున్నారు. నిజానికి ఈ అరేబియా కడలిని చింతకింది శ్రీనివాస్ అనే జర్నలిస్టు రాసిన పుస్తకం ఆధారంగా తెరకెక్కించారు. క్రిష్ దీనికి క్రియేటివ్ ప్రొడ్యూసర్ కాగా వివి సూర్యకుమార్ దర్శకుడు. తండేల్ తీస్తున్న టైంలో కొంత కాంట్రావర్సీ రాగా ఈ ఘటనలో నిజమైన బాధితులుగా ఉన్న వాళ్లకు రాయల్టీ చెల్లించి గీతా ఆర్ట్స్ హక్కులు కొందనే ప్రచారం ఆ మధ్య జరిగింది.

# షాకింగ్.. నటిపై తండ్రి ఫిర్యాదు



ప్రయాణం, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, యశోద లాంటి చిత్రాల్లో క్యారెక్టర్ రోల్స్‌తో గుర్తింపు సంపాదించిన కల్పిక గణేష్.. ఈ మధ్య తరచుగా ఏదో ఒక వివాదంతో వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. గతంలో తమిళ నటి ధన్య బాలకృష్ణన్‌తో కొన్ని రోజుల పాటు సోషల్ మీడియా ద్వారా తీవ్ర స్థాయిలో ఘర్షణకు దిగిన ఆమె.. ఇటీవల ఓ పబ్బులో, తర్వాత కొన్ని రోజులకు ఒక రిసార్ట్‌లో సిబ్బందితో గొడవకు దిగడం ద్వారా సోషల్ మీడియాలో అందరి దృష్టినీ ఆకర్షించింది. ఈ రెండు సందర్భాల్లో కల్పిక తన వెర్షన్ చెప్పినా సరే.. నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంది. తరచుగా ఎందుకు ఇలా గొడవలకు దిగడం.. ఎప్పుడూ ఇదే పనా అంటూ ఆమె మీద మండిపడ్డారు. ముఖ్యంగా తాజా రిసార్ట్ గొడవ గురించి కల్పిక వివరణ ఇస్తూ.. తన గదిలో మరిచిపోయిన సిగరెట్ ప్యాకెట్ తెచ్చి ఇవ్వనందుకు గొడవ పడ్డట్లు చెప్పడంతో ఆమెపై తీవ్ర విమర్శలు తప్పలేదు. ఈ నేపథ్యంలో తాజాగా కల్పిక తండ్రి సంఘవార్ గణేష్ తన కూతురి మీదే పోలీసులకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. కల్పికకు మానసిక సమస్యలు ఉన్నాయని.. ఆమెను రీహాబిలిటేషన్ సెంటర్‌కు పంపేందుకు చర్యలు తీసుకోవాలని తన కంప్లైంట్లో ఆయన పేర్కొన్నారు. తన కూతురికి ఉన్న మెంటల్ డిజార్డర్ వల్ల కుటుంబ సభ్యులకు, ప్రజలకు ప్రమాదం ఉందని.. ఇప్పటికే ఆమె రెండు సార్లు సూసైడ్ అటెంప్ట్ చేసిందని గణేష్ పేర్కొనడం గమనార్హం. గతంలో ఆమెను కొంత కాలం పాటు రిహాబిలిటేషన్ సెంటర్‌కు సైతం పంపించినట్లు ఆయన వెల్లడించారు. ఐతే రెండేళ్లుగా మెడికేషన్ ఆపేయడంతో కల్పిక డిప్రెషన్‌లో ఉందని.. తరచూ గొడవలు చేయడం, న్యూసెన్స్ చేయడం చేస్తోందని.. తన కూతురిని తిరిగి మళ్లీ రిహాబిలిటేషన్ సెంటర్‌కు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని గణేష్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కల్పిక అనుచిత ప్రవర్తనకు ఇదా కారణం అని సోషల్ మీడియాలో చర్చించుకుంటున్నారు.

# 'హ్రీం'.. షూటింగ్ షురూ




పవన్ తాత, చమిందా వర్మ జంటగా నటిస్తున్న నూతన చిత్రం 'హ్రీం'. రాజేశ్ రావూరి ఈ చిత్రంతో దర్శకునిగా మారనున్నారు. శివమ్ మీడియా పతాకంపై సుజాత సమర్పిస్తున్న ఈ చిత్రానికి శివమల్లాల నిర్మాత. ఈ చిత్ర ప్రారంభోత్సవానికి హీరో సందీప్‌కిషన్ క్లాప్‌నివ్వగా, నటులు అలీ, బెనర్జీ, ఆడిటర్ విజయేంద్రరెడ్డి, సినిజోష్ అధినేత రాంబాబు పర్వతనేని దర్శకుడు రాజేశ్‌కి స్క్రిప్ట్‌ని అందించారు. రాజీవ్ కనకాల కెమెరా స్విచ్ఛాన్ చేశారు. ఈ సందర్భంగా సందీప్ కిషన్ మాట్లాడుతూ, 'నాకున్న అతికొద్ది మంది మీడియా ఫ్రెండ్స్‌లో శివ మల్లాల ఎంతో ముఖ్యుడు. ఆయన తీస్తున్న ఈ చిత్రం మంచి విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా' అని అన్నారు. 'ఈ చిత్ర నిర్మాతలు శివమల్లాల, సుజాత నాకు కుటుంబ సభ్యులు. వారు నిర్మించ తలపెట్టిన ఈ చిత్రం మంచి విజయం సాధించాలని ప్రార్థిస్తున్నా' అని నటుడు అలీ చెప్పారు. నటుడు బెనర్జీ మాట్లాడుతూ, 'ఈ సినిమాలో నేను చాలా మంచి పాత్రలో నటిస్తున్నా. శివ నాకు ఎంతో ఆప్తుడు' అని తెలిపారు. 'ఈ చిత్రంలో చాలా కీలకమైన పాత్ర పోసిస్తున్నాను' అని రాజీవ్ కనకాల చెప్పారు. ఈ చిత్ర ప్రారంభోత్సవంలో దర్శక, రచయిత జనార్ధనమహర్షి, నిర్మాతలు కె.బాబురెడ్డి, జి.సతీష్ కుమార్, 'ట్రెండింగ్‌లవ్' దర్శకుడు హరీష్ నాగరాజ్, 'బహిష్కరణ' దర్శకుడు ముకేష్ ప్రజాపతి, ఇన్‌ఫ్లూయెన్సర్స్ బెజవాడ బేబక్క, వనిత, శ్రీవాణి త్రిపురనేని తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు



## ఓవల్ టెస్టు మూడో రోజు ఆట సాగేనా?



ఓవల్ టెస్టులో మూడో రోజు వాతావరణం అనుకూలంగా ఉండనుంది. తొలి రెండు రోజులు వర్షం అంతరాయం కలిగించినప్పటికీ, మూడో రోజు ఎండ ఎక్కువగా ఉండి మ్యాచ్ సాఫీగా సాగుతుందని అంచనా. రెండో ఇన్నింగ్స్‌లో దూకుడుగా ఆడుతున్న యశస్వి జైస్వాల్, భారత జట్టు స్కోర్‌ను భారీగా పెంచి ఇంగ్లాండ్‌పై ఒత్తిడి పెంచాలని చూస్తున్నాడు. ప్రస్తుతం భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో ఐదవ టెస్ట్ మ్యాచ్ కీలకంగా మారింది. ఓవల్ మైదానంలో జరుగుతున్న ఈ మ్యాచ్ మూడో రోజు చాలా కీలకమైంది. తొలి రెండు రోజులు వర్షం కారణంగా ఆటలో అంతరాయాలు ఏర్పడినా, మూడో రోజు వాతావరణం చాలా స్పష్టంగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. దీనితో భారత జట్టు మూడో రోజు ఆటలో పై చేయి సాధించాలని చూస్తోంది. ఓవల్ టెస్ట్ మొదటి, రెండవ రోజు వర్షం కారణంగా మ్యాచ్ చాలాసార్లు నిలిచిపోయింది. మూడో రోజు వాతావరణం చాలా అనుకూలంగా ఉంటుంది. పగలు ఎండ, ఆకాశం నిర్మలంగా ఉంటుందని, వర్షం పడే అవకాశాలు 10% కంటే తక్కువగా ఉన్నాయని తెలిపింది. దీంతో మూడో రోజు మ్యాచ్ ఎలాంటి అంతరాయం లేకుండా సాగుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. భారత్ రెండవ ఇన్నింగ్స్లో, ఓపెనర్ యశస్వి జైస్వాల్ దూకుడుగా ఆడుతూ హాఫ్ సెంచరీ సాధించాడు. జైస్వాల్ 44 బంతుల్లో 51 పరుగులు చేసి నాటౌట్‌గా ఉన్నాడు. అయితే, కేఎల్ రాహుల్ (7), సాయి సుదర్శన్ (11) తక్కువ పరుగులకే ఔటయ్యారు. రెండవ రోజు ఆట ముగిసేసరికి భారత్ 2 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసి, 52 పరుగుల ఆధిక్యంలో ఉంది. కరుణ్ నాయర్ తొలి ఇన్నింగ్స్‌లో 57 పరుగులు చేసి జట్టుకు మంచి స్కోరు అందించాడు.తొలి ఇన్నింగ్స్లో ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్ బెన్ డకెట్, జాక్ క్రాలీ 92 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. కానీ, భారత బౌలర్లు తర్వాత పుంజుకుని, ఇంగ్లాండ్‌ను 247 పరుగులకే ఆలౌట్ చేశారు. ఇంగ్లాండ్‌కు 23 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌లో గుస్ అట్కిన్సన్ ఐదు వికెట్లు పడగొట్టాడు. ఫీల్డింగ్‌లో భారత్ బలహీనంగా కనిపించినా, బౌలర్లు మంచి ప్రదర్శన చేశారు. మూడో రోజు ఆటలో భారత్ మంచి స్కోరు సాధించి, ఇంగ్లాండ్‌కు భారీ లక్ష్యాన్ని నిర్దేశించాలని చూస్తోంది. జైస్వాల్ క్రీజ్‌లో ఉండటం జట్టుకు మంచి అవకాశం. నైట్‌వాచ్‌మెన్‌గా వచ్చిన ఆకాష్ దీప్ కూడా మంచి సహకారం అందిస్తే భారత్ పట్టు సాధించవచ్చు.

## ఓవల్ టెస్టులో హీటెక్కిన వాతావరణం..?




భారత్, ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న ఐదవ టెస్ట్ మ్యాచ్ మైదానంపై వాతావరణం మరోసారి వేడెక్కింది. రెండో రోజు ఆట ముగింపులో టీమిండియా యువ బ్యాట్స్‌మెన్ సాయి సుదర్శన్, ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. సాయి సుదర్శన్ అవుట్ అయి పెవిలియన్ వైపు వెళ్తున్నప్పుడు డకెట్ ఏదో అనడంతో ఈ గొడవ మొదలైంది. ప్రస్తుతం ఇంగ్లాండ్, భారత్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ చివరి దశకు చేరుకుంది. ఓవల్ మైదానంలో జరుగుతున్న ఐదవ టెస్ట్ మ్యాచ్ లో ఇరు జట్ల మధ్య మాటల యుద్ధం, వాదనలు సర్వసాధారణంగా మారాయి. రెండో రోజు ఆటలో కూడా అదే పరిస్థితి కనిపించింది. సాయి సుదర్శన్, బెన్ డకెట్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ ఘటన ఆ తర్వాత మ్యాచ్ లో మరింత ఉద్రిక్తతను పెంచింది.రెండో రోజు ఆట ముగింపులో టీమిండియా యువ బ్యాట్స్‌మెన్ సాయి సుదర్శన్, ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. సాయి సుదర్శన్ అవుట్ అయి పెవిలియన్ వైపు వెళ్తున్నప్పుడు, డకెట్ ఏదో అనడంతో ఈ గొడవ మొదలైంది. ఓవల్ టెస్ట్ రెండో రోజు ఆట చివరి సెషన్‌లో, భారత రెండో ఇన్నింగ్స్ సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. 18వ ఓవర్‌లో, గస్ అట్కిన్సన్ బౌలింగ్‌లో సాయి సుదర్శన్‌ను ఎల్బీడబ్ల్యూగా అంపైర్ అవుట్ ఇచ్చాడు. సుదర్శన్ డీఆర్ఎస్ తీసుకున్నప్పటికీ, మూడో అంపైర్ కూడా అవుట్ అని నిర్ధారించాడు. దీంతో సాయి సుదర్శన్ నిరాశగా పెవిలియన్ వైపు నడుస్తున్నాడు. అదే సమయంలో, ఫీల్డింగ్ చేస్తున్న బెన్ డకెట్ సాయి సుదర్శన్‌ను ఉద్దేశించి ఏదో అన్నాడు. ఆ మాటలు విని సుదర్శన్ ఒక్కసారిగా వెనక్కి తిరిగి, డకెట్‌కు గట్టిగా బదులిచ్చాడు. ఆ తర్వాతే అతను పెవిలియన్‌కు వెళ్లాడు. వారి మధ్య సంభాషణ ఏమిటనేది స్పష్టంగా తెలియకపోయినా, ఈ సంఘటన మ్యాచ్‌లో ఉద్రిక్తతను మరింత పెంచింది. రెండో రోజు ఆటలో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య చాలా వాదనలు జరిగాయి. ఓవల్ టెస్ట్‌లో భారత బౌలర్ మహ్మద్ సిరాజ్ ఒక అరుదైన రికార్డును నెలకొల్పాడు. టెస్ట్ క్రికెట్‌లో 200 వికెట్లు పూర్తి చేసుకున్నాడు.

## సచిన్ రికార్డును బద్ధలు కొట్టిన జో రూట్..



ప్రముఖ ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్ జో రూట్, భారత మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ రికార్డును బద్దలు కొట్టాడు. స్వదేశంలో అత్యధిక టెస్ట్ పరుగులు చేసిన సచిన్ రికార్డును రూట్ అధిగమించాడు. ఓవల్ వేదికగా జరుగుతున్న ఐదవ టెస్ట్ మ్యాచ్ లో ఇంగ్లాండ్ తరపున ఆడుతున్న రూట్, ఈ ఘనత సాధించాడు. ఇంగ్లండ్ దిగ్గజ బ్యాట్స్‌మెన్ జో రూట్ భారత్‌తో జరుగుతున్న ఓవల్ టెస్ట్‌లో ఒక గొప్ప రికార్డును సాధించాడు. ఈ మ్యాచ్‌లో అతను కేవలం 29 పరుగులు మాత్రమే చేసినప్పటికీ, టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నాడు. స్వదేశంలో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో దిగ్గజం సచిన్ టెండూల్కర్ రికార్డును రూట్ బద్దలు కొట్టాడు.ఓవల్ టెస్ట్‌లో రూట్ తన కెరీర్‌లో 84వ హోమ్ టెస్ట్ ఆడుతున్నాడు. ఈ మ్యాచ్‌లో 29 పరుగులు చేయడం ద్వారా అతను స్వదేశంలో మొత్తం 7224 పరుగులు పూర్తి చేశాడు. సచిన్ టెండూల్కర్ తన కెరీర్‌లో ఆడిన 94 హోమ్ టెస్ట్‌లలో 7216 పరుగులు చేశారు. ఈ గణాంకాలతో రూట్ ఇప్పుడు హోమ్ టెస్ట్‌లలో అత్యధిక పరుగులు సాధించిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు. ఈ జాబితాలో రూట్ కంటే ముందు ఉన్నది కేవలం ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ మాత్రమే. పాంటింగ్ 92 హోమ్ టెస్ట్‌లలో 7258 పరుగులు సాధించాడు. ఓవల్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో రూట్ గనుక మరో 35 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేస్తే, అతను పాంటింగ్‌ను కూడా అధిగమించి, కొత్త ప్రపంచ రికార్డును సృష్టిస్తాడు. ఓవల్ టెస్ట్ మ్యాచ్ విషయానికి వస్తే, భారత్ రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది. ఆట ముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసి, ఇంగ్లండ్‌పై 52 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 51 పరుగులు చేసి క్రీజులో ఉన్నాడు, అతనికి నైట్‌వాచ్‌మ్యాన్ ఆకాశ్‌దీప్ సింగ్ తోడుగా ఉన్నాడు. అంతకుముందు, ఇంగ్లండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులకు ఆలౌట్ కాగా, భారత్ తొలి ఇన్నింగ్స్ 224 పరుగుల వద్ద ముగిసింది.

## ప్రత్యర్థికి లీడ్ ఇచ్చినా.. ఓవల్‌లో గెలవొచ్చు..




ఇంగ్లాండ్‌తో టీమ్ఇండియా ఐదో టెస్టు ఆడుతోంది. ఇప్పటికే 2-1 ఆధిక్యంలో కొనసాగుతోన్న ఆతిథ్య జట్టు.. ఇప్పుడు ఆఖరి మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లోనూ 23 పరుగుల స్వల్ప లీడ్ సాధించింది. దీంతో మరోసారి టీమ్ఇండియాకు ఏదైనా ఇబ్బంది తలెత్తే అవకాశం ఉందా? అనే అనుమానం అభిమానుల్లో నెలకొంది. అయితే, అంత కంగారుపడాల్సిన అవసరమే లేదని గత చరిత్ర చెబుతోంది. ఓవల్‌లో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఇచ్చినా సరే.. గెలిచిన దాఖలాలు చాలా ఉన్నాయనేది వాటి సారాంశం. అలా భారత్ కూడా రెండుసార్లు ఇంగ్లాండ్‌పై గెలిచింది. 1971లో భారత్‌తో మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 71 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం దక్కించుకుంది. రెండో ఇన్నింగ్స్‌లో 101 పరుగులకే ఆ జట్టు కుప్పకూలింది. అనంతరం లక్ష్య ఛేదనలో భారత్ 173 పరుగుల టార్గెట్‌ను ఆరు వికెట్లను కోల్పోయి ఛేదించి విజయం సాధించింది. ఇంగ్లాండ్‌తో 2021 ఆగస్ట్ - సెప్టెంబర్‌లో భారత్ ఐదు టెస్టుల సిరీస్ ఆడింది. ఇక్కడా రెండు మ్యాచుల్లో ఆధిక్యం కోల్పోయి కూడా టీమ్ఇండియా గెలిచింది. అదీనూ భారీ టార్గెట్‌ను నిర్దేశించి మరీ ఇంగ్లాండ్‌ను కుదేలు చేయడం గమనార్హం. ఇందులో ఓవల్ మైదానంలో ఆడిన మ్యాచ్ కూడా ఉంది. సెప్టెంబర్ 2021లో కెన్నింగ్‌టన్ మైదానంలో ఇంగ్లాండ్ - భారత్‌ల మధ్య నాలుగో టెస్టు జరిగింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 191 పరుగులకు ఆలౌటైంది. అనంతరం ఇంగ్లాండ్ 290 పరుగులు చేసి 99 రన్స్ లీడ్ సాధించింది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో టీమ్ఇండియా ఏకంగా 466 పరుగులు చేసింది. దీంతో 368 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ 210 పరుగులకే కుప్పకూలింది. భారత్ 157 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ప్రస్తుత టెస్టు సిరీస్ ఆఖరి మ్యాచ్‌లో భారత్ ఇప్పటికే రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. యశస్వి జైస్వాల్ హాఫ్ సెంచరీ సాధించి దూకుడు మీదున్నాడు. ప్రస్తుతం టీమ్ఇండియా 52 పరుగులు ఆధిక్యం సాధించింది. ఇంకా మూడు రోజుల ఆట మిగిలిన నేపథ్యంలో ఇంగ్లాండ్ ఎదుట కనీసం 350 పరుగుల కంటే ఎక్కువ లక్ష్యం ఉంచగలిగితే భారత్ గెలవడం పెద్ద కష్టమేం కాదు. అప్పుడు బౌలర్లు స్వేచ్ఛగా బంతులేసి వికెట్లు తీసేందుకు వీలవుతుంది.

## వాలీబాల్ లీగ్‌కు రంగం సిద్ధం



దేశంలోని మూడో అతి పెద్ద స్పోర్ట్స్ లీగ్ అయిన ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్) తమ ఫ్రాంచైజీ హైదరాబాద్ బ్లాక్ హాక్స్ (హెచ్‌బీహెచ్), వర్సిటీ స్పోర్ట్స్ సంస్థతో కలిసి స్కూల్ వాలీబాల్ లీగ్‌కు శ్రీకారం చుట్టింది. పాఠశాల స్థాయిలోని క్రీడాకారులకు వాలీబాల్ ఆడేందుకు ఒక వేదిక కల్పించడంతో పాటు ఈ క్రీడ వైపు పిల్లలను ఆకర్షించడానికి పీవీఎల్-హెచ్‌బీహెచ్ వర్సిటీ వాలీబాల్ లీగ్‌ను నిర్వహిస్తున్నట్టు హైదరాబాద్ బ్లాక్ హాక్స్ జట్టు యజమాని కంకణాల అభిషేక్ రెడ్డి వెల్లడించారు. దేశంలో లీగ్ ఫార్మాట్‌లో నిర్వహిస్తున్న తొలి వాలీబాల్ లీగ్ ఇదేనని అభిషేక్ తెలిపారు. ఐదు వారాల పాటు జరిగే ఈ లీగ్‌లో 32 బాలుర, 19 బాలికల జట్లు మొత్తంగా 50 టీమ్‌లు బరిలోకి దిగుతున్నాయి. ఈనెల 16 నుంచి వచ్చే సెప్టెంబరు 28వ తేదీ వరకు హైదరాబాద్ వేదికగా ఈ లీగ్ జరగనుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో పూర్తి ప్రొఫెషనల్ విధానంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నాం. వాలీబాల్‌ను కెరీర్‌గా ఎంచుకోవాలనే వర్ధమాన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ లీగ్‌ను రూపకల్పన చేశాం. యువ క్రీడాకారుల్లోని ప్రతిభ, ఉత్సాహం, నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఈ లీగ్ ఉపయోగపడనుంది అని అభిషేక్ తెలిపారు. తాను స్కూల్ స్థాయిలో వాలీబాల్ ఆడేందుకు ఇలాంటి లీగ్స్ లేకపోవడంతో ప్రాక్టీసు చేయడానికి చాలా కష్టపడాల్సి వచ్చేదని హైదరాబాద్ బ్లాక్ హాక్స్ జట్టు స్టార్ క్రీడాకారుడు గురు ప్రశాంత్ చెప్పాడు. దేశంలోనే తొలిసారిగా జరుగుతున్న ఈ లీగ్‌ను యువ క్రీడాకారులను సద్వినియోగం చేసుకోవాలని ప్రశాంత్ కోరాడు. ప్రైమ్, హైదరాబాద్ బ్లాక్ హాక్స్, బైస్కిల్, కైజెన్, సిక్స్5సిక్స్, సంస్థలు ఈ లీగ్ నిర్వహణకు సహకారం అందిస్తున్నారని హైదరాబాద్ బ్లాక్ హాక్స్ జట్టు స్పోర్ట్స్ డైరెక్టర్ సంజయ్ తెలిపారు. భావి క్రీడాకారులను ప్రోత్సహించడానికి ముందుకు వచ్చిన సంస్థలకు సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు

## పీసీబీ కీలక నిర్ణయం..

భారత్, పాకిస్థాన్ క్రికెట్ జట్ల మధ్య మైదానంలోనే కాదు, వెలుపల కూడా ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసీఎల్) 2025 టోర్నమెంట్‌లో చోటుచేసుకున్న వివాదం కారణంగా, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ టోర్నీలో పాకిస్థాన్ ఛాంపియన్స్ జట్టుతో ఆడేందుకు ఇండియా ఛాంపియన్స్ జట్టు నిరాకరించడంతో అంతర్జాతీయంగా పెద్ద దుమారం రేగింది. ఈ పరిణామాల నేపథ్యంలో పీసీబీ అనధికారిక టోర్నమెంట్లలో 'పాకిస్థాన్' పేరును ఉపయోగించకుండా నిషేధం విధించింది. ఈ వివాదంపై చర్చించేందుకు పీసీబీ ఛైర్మన్ మోహ్సిన్ నఖ్వీ ఆగస్టు 1న బోర్డు సభ్యులతో అత్యవసరంగా సమావేశమయ్యారు. బోర్డు గుర్తింపు లేకుండా, అనధికారికంగా 'పాకిస్థాన్' పేరుతో జట్లు అంతర్జాతీయ టోర్నీలలో పాల్గొనడం వల్ల దేశం మరియు బోర్డు ప్రతిష్ఠకు తీవ్ర భంగం కలుగుతోందని సమావేశంలో అభిప్రాయపడినట్లు సమాచారం. ముఖ్యంగా, ఇలాంటి వివాదాలు తలెత్తినప్పుడు జాతీయ స్థాయిలో తీవ్ర నష్టం వాటిల్లుతుందని పీసీబీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఎలాంటి ప్రైవేట్ లేదా అనధికారిక టోర్నమెంట్లలోనైనా నిర్వాహకులు గానీ, జట్లు గానీ పీసీబీ నుంచి ముందస్తు అనుమతి లేకుండా 'పాకిస్థాన్' పేరును వాడరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నిబంధనను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. భారత్, పాక్ మధ్య రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఐసీసీ టోర్నీలలోని మ్యాచ్‌లను సైతం తటస్థ వేదికలపై నిర్వహించాల్సి వస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ కొత్త వివాదం ఇరు దేశాల క్రికెట్ సంబంధాలను మరింత దెబ్బతీసేలా ఉంది. పీసీబీ తీసుకున్న ఈ నిర్ణయం భవిష్యత్తులో జరిగే లెజెండ్స్, ఎగ్జిబిషన్ మ్యాచ్‌ల నిర్వహణపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.




# ఆరోగ్యం




## రాత్రిపూట పెరుగు తినకూడదా..?



పురాతన కాలం నుండి పెరుగు ఆరోగ్యకరమైన ఆహారంగా పరిగణిస్తారు. ఇందులో ప్రోబయోటిక్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. జీర్ణక్రియకు సహాయపడతాయి. కానీ ప్రతిదానికీ సరైన సమయం ఉంటుంది. ఇది పెరుగు విషయంలో ప్రత్యేకంగా వర్తిస్తుంది. రాత్రిపూట శరీర జీవక్రియ కార్యకలాపాలు నెమ్మదిస్తాయి.. భారతీయ ఆహారంలో పెరుగు ఒక ముఖ్యమైన భాగం. ఇది రుచిలో మాత్రమే కాకుండా ఆరోగ్య పరంగా కూడా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. వేసవిలో చల్లదనాన్ని అందించడం నుండి జీర్ణక్రియను మెరుగుపరచడం వరకు పెరుగు అనేక ప్రయోజనాలను కలిగి ఉంది. కానీ రాత్రిపూట తింటే అది కూడా హాని కలిగిస్తుందా? రాత్రిపూట పెరుగు తినడం వల్ల మీ ఆరోగ్యానికి నెమ్మదిగా ఎలా హాని కలుగుతుందో డాక్టర్ రూపాలి జైన్ వివరిస్తున్నారు. పురాతన కాలం నుండి పెరుగు ఆరోగ్యకరమైన ఆహారంగా పరిగణిస్తారు. ఇందులో ప్రోబయోటిక్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. జీర్ణక్రియకు సహాయపడతాయి. కానీ ప్రతిదానికీ సరైన సమయం ఉంటుంది. ఇది పెరుగు విషయంలో ప్రత్యేకంగా వర్తిస్తుంది. జీర్ణవ్యవస్థపై ప్రభావాలు: రాత్రిపూట శరీర జీవక్రియ కార్యకలాపాలు నెమ్మదిస్తాయి. అటువంటి పరిస్థితిలో పెరుగు వంటి భారీ, చల్లబరిచే ఆహారాలు జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తాయి. కఫం, శ్లేష్మం పెంచుతుంది: ఆయుర్వేదం ప్రకారం.. రాత్రిపూట పెరుగు తినడం వల్ల కఫ దోషం పెరుగుతుంది. ఇది గొంతు నొప్పి, ముక్కు దిబ్బడ లేదా ఉదయం నిద్రలేచినప్పుడు బరువుగా అనిపించడానికి కారణమవుతుంది. జలుబు, దగ్గు వచ్చే అవకాశం: దాని చల్లని స్వభావం కారణంగా రాత్రిపూట పెరుగు తినడం వల్ల జలుబు, ఫ్లూ, దగ్గు వచ్చే అవకాశం పెరుగుతుంది. ముఖ్యంగా ఇది పిల్లలకు, బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారికి సమస్యలను కలిగిస్తుంది.చర్మంపై ప్రభావాలు: కొంతమందికి రాత్రిపూట పెరుగు తిన్న తర్వాత చర్మ అలెర్జీలు, మొటిమలు లేదా దురద కూడా ఎదురయ్యాయి. ఇది అంతర్గత మంటకు సంకేతం కావచ్చు.కీళ్ల నొప్పులు పెరగడం: కీళ్ల నొప్పులతో బాధపడేవారు రాత్రిపూట పెరుగు తినడం వల్ల కీళ్ల నొప్పులు మరింత పెరుగుతాయని కొన్ని అధ్యయనాలు కనుగొన్నాయి. రాత్రిపూట పెరుగు తినే అలవాటు ఉంటే, అందులో కొద్దిగా నల్ల మిరియాలు కలిపి తినాలని డాక్టర్ రూపాలి జైన్ సూచిస్తున్నారు. ఇది దాని కూలింగ్ ప్రభావాన్ని కొద్దిగా సమతుల్యం చేస్తుంది. పెరుగు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. కానీ దానిని సరైన సమయంలో తీసుకోవాలి. రాత్రిపూట పెరుగు తినడం వల్ల కలిగే హానిని విస్మరించవద్దు. మెరుగైన ఆరోగ్యం కోసం మీ ఆహారంలో సమతుల్యతను కాపాడుకోండి. నిపుణుల సలహాలను పాటించండి.

## ఆ సమస్యలకు దివ్యౌషధం..



ఉల్లిపాయే కదా అని చాలా మంది లైట్ తీసుకుంటారు.. కానీ.. ఉల్లిపాయల్లో పోషకాలతోపాటు ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదంటారు పెద్దలు.. ఉల్లిపాయల్లోని పోషకాలు, ఔషధ గుణాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే, ఉల్లిపాయను పోషకాల గనిగా పేర్కొంటారు. ఉల్లిపాయే కదా అని చాలా మంది లైట్ తీసుకుంటారు.. కానీ.. ఉల్లిపాయల్లో పోషకాలతోపాటు ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదంటారు పెద్దలు.. ఉల్లిపాయల్లోని పోషకాలు, ఔషధ గుణాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే, ఉల్లిపాయను పోషకాల గనిగా పేర్కొంటారు. ఉల్లిపాయల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి.. కేలరీలు తక్కువగా ఉంటాయి. అందుకే.. దీనిని సూపర్‌ఫుడ్‌గా పేర్కొంటారు. ఉల్లిపాయలు లేకుండా ఏ కూర కూడా రుచిగా ఉండదు. ఉల్లి లేకుండా అసలు కూరనే వండరు.. వంటింట్లో ఏది లేకపోయినా.. ఉల్లి ఉండాల్సిందే.. ఇంకా ఉల్లిని సలాడ్‌లో కూడా ఉపయోగిస్తారు. ఉల్లిపాయలు రెండు రకాలుగా ఉంటాయి.. ఎర్ర ఉల్లిపాయలు, తెల్ల ఉల్లిపాయలు. ఎర్ర ఉల్లిపాయలు లానే.. తెల్ల ఉల్లిపాయల్లో కూడా ఎన్నో పోషకాలు దాగున్నాయి. సాధారణంగా ఎర్ర ఉల్లిపాయల కంటే.. తెల్ల ఉల్లి ఆరోగ్యానికి మరింత మేలు చేస్తుందంటున్నారు డైటీషియన్లు.. ఉల్లిపాయలో విటమిన్ సి, విటమిన్ బి6, ఫోలేట్, పొటాషియం, మాంగనీస్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, భాస్వరం, జింక్, రాగి, సెలీనియం, కోలిన్, ఇతర ఖనిజాలు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది: తెల్ల ఉల్లిపాయ అనేక సమస్యలను దూరం చేస్తుంది. ఈ ఉల్లిపాయను రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థను బలంగా మారుతుంది. ఇందులోని ఫైబర్ జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఉల్లిపాయలోని ప్రీబయోటిక్ పొట్టను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. జుట్టు సమస్యలు: తెల్ల ఉల్లిపాయ మీ జుట్టుకు చాలా మేలు చేస్తుంది. చుండ్రు సమస్యను నివారించేందుకు తెల్ల ఉల్లిపాయ మంచిగా పనిచేస్తుంది. ఉల్లి.. రసాన్ని తలపై అప్లై చేసి కొంత సేపటి తర్వాత శుభ్రం చేసుకోవాలి. దీనివల్ల జుట్టు కూడా దృఢంగా మారుతుంది.కొలెస్ట్రాల్ తగ్గేలా చేస్తుంది: తెల్ల ఉల్లిపాయలోని పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో సహాయపడతాయి. చెడు కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతుంటే.. ప్రతిరోజూ తెల్ల ఉల్లిపాయలను తినడం మంచిది.. ఇది కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంతోపాటు.. బరువును తగ్గేలా చేస్తుంది. గుండె ఆరోగ్యం: తెల్ల ఉల్లిపాయ బీపీని నియంత్రిస్తుంది.. ఇది శరీరాన్ని కూల్ చేయడంతోపాటు.. గుండె సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తోంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు..రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుంది.

## అధిక బరువుతో బాధపడుతున్నారా..



ఈ రోజుల్లో చాలామంది అధిక బరువు సమస్యతో బాధపడుతున్నారు. బరువు తగ్గడానికి అనేక మార్గాలు ఉన్నప్పటికీ, కొన్నిసార్లు అవి చాలా కష్టమైనవిగా అనిపిస్తాయి. అయితే, మన ఇంట్లో సులభంగా దొరికే ఒక సాధారణ పానీయం మజ్జిగ. ఇది బరువు తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. మజ్జిగ అనేది ప్రోబయోటిక్ అధికంగా ఉండే తక్కువ కేలరీల పానీయం. ఇది శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. మజ్జిగలో చల్లబరిచే గుణాలు ఉన్నందున వేసవిలో దీనిని ఎక్కువగా తీసుకుంటారు. వేసవిలో మజ్జిగ తాగడం వల్ల ఉపశమనం లభిస్తుంది. మజ్జిగ శరీరాన్ని అనేక సమస్యల నుంచి ఉపశమనం చేస్తుంది. బరువు తగ్గడానికి లేదా కడుపు సమస్యలకు అయినా, ప్రజలు తరచుగా మజ్జిగ తినమని సిఫార్సు చేస్తారు. మజ్జిగలోని పోషకాలు దానిని ప్రత్యేకంగా చేస్తాయి. మజ్జిగ తక్కువ కేలరీల పానీయం. ఇందులో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ బి2, విటమిన్ బి12, పొటాషియం, భాస్వరం, అయోడిన్, జింక్, ప్రోబయోటిక్స్ ఉంటాయి. ప్రోబయోటిక్స్ పేగులను ఆరోగ్యంగా ఉంచడానికి పనిచేస్తాయి. మజ్జిగ తీసుకోవడం వల్ల ఎముకలు బలపడటమే కాకుండా కణాలను కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది. మజ్జిగలో లాక్టోబాసిల్లస్ అసిడోఫిలస్, బిఫిడోబాక్టీరియం బిఫిడమ్ అనే ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరిచే మంచి బ్యాక్టీరియా. ఇది శరీరంలో మంటను కూడా తగ్గిస్తుంది. మజ్జిగ తిన్న తర్వాత, కడుపు నిండినట్లు అనిపిస్తుంది. ఎక్కువసేపు ఆకలిగా అనిపించదు. మజ్జిగలో ప్రోటీన్ ఉంటుంది. ఇది జీర్ణం కావడానికి సమయం పడుతుంది. త్వరగా ఆకలి వేయదు. బరువు తగ్గాలనుకుంటే, పగటిపూట కాకుండా రాత్రిపూట మజ్జిగ తాగడం మంచి ఎంపిక. రాత్రిపూట మజ్జిగ తాగడం ఎందుకు ప్రయోజనకరంగా ఉంటుందో తెలుసుకుందాం.మజ్జిగలో ఉండే ప్రోటీన్, కాల్షియం మీకు ఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా చేస్తాయి. ఇది అర్ధరాత్రి కోరికలను కూడా తొలగిస్తుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.మజ్జిగలో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది మంచి నిద్రకు చాలా ముఖ్యమైనది. ఒక వ్యక్తికి మంచి నిద్ర రాకపోతే, కార్టిసాల్ అనే హార్మోన్ పెరుగుతుంది. ఇది కొవ్వును పెంచడానికి పనిచేస్తుంది. రాత్రిపూట జీలకర్ర, నల్ల మిరియాలు కలిపిన మజ్జిగను తీసుకుంటే, జీర్ణక్రియ మెరుగుపడుతుంది, బరువు తగ్గడానికి అవసరమైన జీవక్రియ కూడా మెరుగుపడుతుంది.

## షుగర్ ఉన్నవాళ్లు తేనె తినొచ్చా..?



తేనె పోషకాలతో కూడిన అమృతం. ఇందులో విటమిన్ సి, పొటాషియం, కాల్షియం, జింక్ వంటి విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అంతే కాదు, దీనికి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కూడా ఉన్నాయి. తేనె పోషకాలతో కూడిన ఆయుర్వేద ఔషధం. ఎందుకంటే ఇందులో విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అంతే కాదు.. ఇందులో యాంటీఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. కానీ షుగర్ ఉన్నవారు దీనిని చక్కెర ప్రత్యామ్నాయంగా తినవచ్చా? మధుమేహం ఉన్నవారికి తేనె మంచిదా? అనే సందేహాలు చాలా మందిలో ఉంటాయి. తేనెలో విటమిన్ సి, పొటాషియం, కాల్షియం, జింక్ వంటి విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఇందులో శోథ నిరోధక లక్షణాలు కూడా ఉన్నాయి. వైద్యుల అభిప్రాయం ప్రకారం.. మధుమేహం ఉన్నవారు చక్కెరకు ప్రత్యామ్నాయంగా తేనెను తినకూడదు. ఎందుకంటే ఇది ఏ విధంగానూ మంచిది కాదు. తేనెలో చక్కెర కంటే ఎక్కువ కార్బోహైడ్రేట్లు, కేలరీలు, స్వీట్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతుంది. కాబట్టి దీనిని చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించడం మంచిది కాదు. కానీ మీరు తేనె తినాలనుకుంటే, దానిని తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. తేనెలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇది బరువు పెరగడానికి ప్రధాన కారణం. కాబట్టి నిపుణులు డయాబెటిస్ ఉన్నవారు తమ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవాలని.. తక్కువ పరిమాణంలో తేనెను తినాలని సలహా ఇస్తున్నారు. తేనెలో తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉన్నప్పటికీ.. అది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ఒక టేబుల్ స్పూన్ తేనెలో 17 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇతర కార్బోహైడ్రేట్లతో తేనెను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు క్రమంగా పెరుగుతాయి. ఔషా ప్రకారం.. ఒక టీస్పూన్ తేనెలో దాదాపు 64 కేలరీలు, 17 గ్రాముల చక్కెర, 17 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 0.06 గ్రాముల ప్రోటీన్, 0.04 గ్రాముల ఫైబర్ ఉంటాయి. తేనెలో పొటాషియం, కాల్షియం, జింక్, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు ఉంటాయి. కానీ వాటి పరిమాణాలు చాలా తక్కువ. ఆరోగ్యకరమైన వ్యక్తులకు, తేనె తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ మధుమేహ వ్యాధిగ్రస్తులు తేనెకు దూరంగా ఉండాలి. ఇది చక్కెరలాగే రక్తంలో చక్కెరను ప్రభావితం చేస్తుంది.



## బంగాళాదుంపలు తినడం మంచిదేనా..

మొలకెత్తిన బంగాళాదుంపలు తినడం ఆరోగ్యానికి హానికరం. మొలకెత్తిన బంగాళాదుంపల్లో ఉండే 'సోలానిన్' అనే ప్రమాదకరమైన టాక్సిన్ జీర్ణవ్యవస్థపై నేరుగా ప్రభావం చూపుతుంది. ఇది తీవ్రమైన వాంతులు, విరోచనాలు, తల తిరగడం, అపస్మారక స్థితి వంటి సమస్యలకు దారితీస్తుంది. సోలానిన్ విషం శరీరంలో పెరిగితే ప్రాణాంతకం కూడా కావచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి మొలకలు వచ్చిన బంగాళాదుంపలకు దూరంగా ఉండటం మంచిది. మనం సాధారణంగా బంగాళాదుంపలను ఇంటికి తెచ్చుకుంటాం. వాటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచినప్పుడు మొలకలు రావడం మనం గమనిస్తుంటాం. చాలామంది ఈ మొలకలను తీసేసి బంగాళాదుంపలను వంటకు ఉపయోగిస్తుంటారు. అయితే, మొలకెత్తిన బంగాళాదుంపలను తినడం వల్ల ప్రాణాపాయం కూడా సంభవించవచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. బంగాళాదుంపలలో 'సోలానిన్' అనే విషపూరిత టాక్సిన్ ఉంటుంది. ఈ టాక్సిన్ ప్రధానంగా బంగాళాదుంపలు మొలకెత్తినప్పుడు, లేదా సూర్యరశ్మికి ఎక్కువగా గురై ఆకుపచ్చ రంగులోకి మారినప్పుడు అధికంగా ఉత్పత్తి అవుతుంది. ఇది శరీరంలో విషాన్ని పెంచి, జీర్ణవ్యవస్థపై నేరుగా ప్రభావం చూపుతుంది. దీని వల్ల వాంతులు, విరోచనాలు, కడుపు నొప్పి వంటి సమస్యలు తలెత్తుతాయి. ఇటీవల 25 ఏళ్ల వ్యక్తి మొలకెత్తిన బంగాళాదుంప కూర తిని వాంతులు, అపస్మారక స్థితికి చేరుకోవడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. మొలకెత్తిన బంగాళాదుంపలు తినడం వల్ల కేవలం జీర్ణ సమస్యలే కాకుండా, అలసట, కాళ్లు, చేతుల్లో నొప్పులు, తల తిరుగుడు, తిమ్మిరి వంటి నాడీ సంబంధిత సమస్యలు కూడా తలెత్తుతాయి. తీవ్రమైన సందర్భాల్లో శ్వాసకోశ, గుండె సంబంధిత సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా గర్భిణీలు, పిల్లలపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అందుకే, ఇలాంటి ఆహార పదార్థాలకు వారిని దూరంగా ఉంచడం చాలా ముఖ్యం. పాడవ్వకూడదంటే.. బంగాళాదుంపలను గది ఉష్ణోగ్రత వద్ద, పొడి ప్రదేశంలో నిల్వ చేయాలి. మొలకలు వచ్చిన వెంటనే వాటిని పడేయాలి. ఆకుపచ్చగా మారిన బంగాళాదుంపలను కూడా వాడకూడదు. బంగాళాదుంపలు ఎక్కువ రోజులు పాడవకుండా ఉండాలంటే, వాటితో పాటు ఒక యాపిల్‌ను నిల్వ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. కేవలం వంట కోసం మొలకలను తొలగించడం సరిపోదు. సోలానిన్ విషం బంగాళాదుంప మొత్తంలో వ్యాపిస్తుంది కాబట్టి, మొలకెత్తిన లేదా ఆకుపచ్చగా మారిన బంగాళాదుంపలను పూర్తిగా పారవేయడమే సురక్షితమైన మార్గం. లేకపోతే అది ప్రాణాంతకం కావచ్చు.



# వ్యాపారం



## టెస్లాకు కోట్ల భారీ జరిమానా..




ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ సంస్థ టెస్లాకు ఫ్లోరిడా కోర్టు భారీ జరిమానా విధించింది. 2019లో జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో టెస్లా కారులోని ఆటో పైలట్ వ్యవస్థ లోపం వల్లే ప్రమాదం జరిగిందని ఫ్లోరిడా కోర్టు తేల్చింది. దీంతో బాధిత కుటుంబానికి 242 మిలియన్ డాలర్ల పరిహారం (భారత కరెన్సీ ప్రకారం దాదాపు రూ.2,100 కోట్లు) చెల్లించాలని సదరు కంపెనీని కోర్టు ఆదేశించింది. కేసు వివరాల్లోకి వెళితే.. ఫ్లోరిడాలోని కీ లార్గోలో 2019లో ఈ ఘటన జరిగింది. జార్జ్ మెక్ గీ అనే వ్యక్తి తన టెస్లా కారులో వెళుతూ అత్యాధునిక ఆటో పైలట్ ఫీచర్‌ను ఉపయోగించాడు. ఇది టెస్లా అందించిన ఆటోమేటెడ్ డ్రైవింగ్ వ్యవస్థ. మార్గమధ్యంలో జార్జ్ మొబైల్ కారులో కింద పడిపోయింది. కారు ఆటో పైలట్ మోడ్‌లోనే ఉందని భావించిన జార్జ్ కిందకు వంగి ఫోన్ తీసుకునేందుకు ప్రయత్నించాడు. అయితే ఆ సమయంలో కారు అదుపు తప్పి పక్కనే పార్క్ చేసి ఉన్న మరో కారును ఢీకొట్టి ఇద్దరు వ్యక్తులపైకి దూసుకువెళ్లింది. ఈ ఘటనలో 22 ఏళ్ల యువతి అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె స్నేహితుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై బాధిత కుటుంబాలు కోర్టును ఆశ్రయించగా, సుదీర్ఘ విచారణ అనంతరం తాజాగా ఫ్లోరిడా కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ ప్రమాదానికి నష్టపరిహారంగా బాధిత కుటుంబాలకు మొత్తం 329 మిలియన్ డాలర్లు చెల్లించాలని కోర్టు ఆదేశించింది. అయితే ప్రమాదానికి ఆటో పైలట్ వ్యవస్థ లోపం కూడా ఒక కారణమని గుర్తించిన న్యాయస్థానం.. ఇందుగానూ 242 మిలియన్ డాలర్లు టెస్లా కంపెనీ చెల్లించాలని ఆదేశించింది. మిగతా మొత్తం సదరు వాహన డ్రైవర్ చెల్లించాలని స్పష్టం చేసింది. అయితే ఫ్లోరిడా కోర్టు తీర్పుపై అప్పీల్ చేయనున్నట్లు టెస్లా వెల్లడించింది.

## తనిష్క్ నుంచి సమృద్ధి కలెక్షన్




టాటా గ్రూపు ఆభరణాల రిటెయిల్ బ్రాండ్ తనిష్క్, వరమహాలక్ష్మి వ్రతాన్ని దృష్టిలో పెట్టుకుని 'సమృద్ధి' కలెక్షన్‌ను విడుదల చేసింది. ఆర్థిక సమృద్ధి, ఆరోగ్యం, విజయం కోసం చేసుకునే ఈ పండగ తెలుగు రాష్ట్రాల సాంస్కృతిక వైభవంలో కీలకమని.. ఈ ఆధ్యాత్మికతలో కీలకమైన సంప్రదాయ దీపం నుంచి ప్రేరణ పొంది ఈ తాజా కలెక్షన్‌ను విడుదల చేసినట్లు తనిష్క్ వెల్లడించింది. ఈ పండగ సందర్భంగా బంగారు ఆభరణాలపై గ్రాముకు రూ.450, వజ్రాభరణాల విలువపై 20% వరకు తగ్గింపు అందిస్తున్నట్లు వివరించింది. తనిష్క్ గోల్డ్ ఎక్స్ఛేంజ్‌ను కొనుగోలుదారులు ఉపయోగించుకోవచ్చని పేర్కొంది. ఆగస్టు 7 నుంచి 10 వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని అన్ని స్టోర్లలో ఈ ఆఫర్ ఉంటుందని తెలిపింది. సమృద్ధి కలెక్షన్‌లో నెక్లెస్‌లు, గాజులు, చెవిపోగులు తదితరాలున్నాయని తనిష్క్ ప్రాంతీయ బిజినెస్ మేనేజర్ వాసుదేవ రావు తెలిపారు. క్లిష్టమైన నగాషీ పని, యాంటిక్ ఫినిష్‌తో రూపొందించిన ఆభరణాల్లో అద్భుత రంగుల రాళ్లు ఉన్నాయని, సూక్ష్మ అంశాలకు సైతం అమిత ప్రాధాన్యత ఇచ్చినట్లు వివరించారు.

## మరో రెండు బ్యాంకులు విలీనం..




అప్పుడప్పుడు బ్యాంకుల్లో కొన్ని కుంభకోణాలు, లోపాలు చోటు చేసుకుంటాయి. బ్యాంకు వినియోగదారులకు సరైన సదుపాయాలు కల్పించడంలో బ్యాంకు విఫలమైతే రిజర్వ్ బ్యాంక్ చర్యలు చేపడుతుంటుంది. కొన్ని బ్యాంకులను విలీనం చేస్తుంటుంది. దీంతో ఇప్పుడు రెండు బ్యాంకులు విలీనం చేసేందుకు ఆర్బీఐ ఆమోదం తెలిపింది..దేశంలోనే అతిపెద్ద సహకార బ్యాంకు సరస్వత్ కో-ఆపరేటివ్ బ్యాంక్. న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్‌ను విలీనం చేసుకోవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆమోదం పొందిందని కేంద్ర బ్యాంకు శుక్రవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది. ఈ విలీనం ఆగస్టు 4, 2025 నుండి అమలులోకి వస్తుంది. సరస్వత్ బ్యాంక్ న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ అన్ని ఆస్తులు, బాధ్యతలను స్వీకరిస్తుంది. అలాగే దాని అన్ని శాఖలు సరస్వత్ బ్యాంక్ శాఖలుగా పనిచేస్తాయి. విలీన తేదీ తర్వాత డీఐసీజీసీ అన్ని ఆస్తులు, బాధ్యతలను అలాగే దాని కస్టమర్లను బ్యాంక్ స్వాధీనం చేసుకుంటుంది. ఈ విలీనం ప్రక్రియను పూర్తి చేయడానికి కేంద్ర బ్యాంకు, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949లోని సెక్షన్ 56తో కలిపి, సెక్షన్ 44లోని సబ్-సెక్షన్ (4) కింద తన అధికారాలను వినియోగించింది. న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ డిపాజిటర్లతో సహా కస్టమర్లను ఆగస్టు 4, 2025 నుండి సరస్వత్ బ్యాంక్ కస్టమర్లుగా పరిగణిస్తారు. వారి ప్రయోజనాలకు పూర్తి రక్షణ ఉంటుంది. జూలై 22, 2025న జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో సారస్వత్ బ్యాంక్ వాటాదారులచే విలీన ప్రక్రియ ఆమోదించింది. న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ వాటాదారులచే వారి వార్షిక సర్వసభ్య సమావేశంలో కూడా దీనిని ఆమోదించింది. అలాగే తరువాత ఆమోదం కోసం ఆర్బీఐకి పంపింది. న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ తన టాప్ మేనేజ్‌మెంట్ సభ్యులతో సంబంధం ఉన్న రూ.122 కోట్ల దుర్వినియోగానికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఫిబ్రవరి 2025 నుండి నియంత్రణా పరిశీలనలో ఉంది.

## వేగం తగ్గిన వాహనం




జూలై నెలలో ప్యాసింజర్ వాహన టోకు విక్రయాలు మందగించాయి. దేశంలో అతిపెద్ద కార్ల కంపెనీ మారుతి సుజుకీ ఇండియా విక్రయాల్లో వార్షిక ప్రాతిపదికన స్వల్ప పెరుగుదల నమోదు కాగా.. టాటా మోటార్స్, హ్యుండయ్ మోటార్ అమ్మకాలు మాత్రం తగ్గాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, కియా ఇండియా సేల్స్ మాత్రం వరుసగా రెండంకెల, ఏక అంకె వృద్ధిని నమోదు చేయగలిగాయి. గత ఏడాది జూలైలో మారుతి సుజుకీ దేశీయ విక్రయాలు 1,37,463 యూనిట్లుగా ఉండగా.. ఈ ఏడాది జూలైలో అమ్మకాలు 1,37,776 యూనిట్లకు పెరిగాయి. ఈ జూలైలో హ్యుండయ్ మోటార్ సేల్స్ 10% తగ్గి 43,973 యూనిట్లకు జారుకోగా.. టాటా మోటార్స్ మొత్తం అమ్మకాలు 12% క్షీణించి 39,521 యూనిట్లకు పడిపోయాయి. మహీంద్రా అండ్ మహీంద్రా దేశీయ విక్రయాలు 20 శాతం వృద్ధితో 49,871 యూనిట్లకు పెరిగాయి. కంపెనీ యుటిలిటీ వాహనాలకు మార్కెట్లో అధిక డిమాండ్ నెలకొనడం ఇందుకు దోహదపడింది. కియా ఇండియా మొత్తం అమ్మకాలు 8 శాతం పెరిగి 22,135 యూనిట్లకు చేరుకోగా, టయోటా కిర్లోస్కర్ మోటార్ అమ్మకాలు 3 శాతం పెరుగుదలతో 32,575 యూనిట్లకు, హోండా కార్ల మొత్తం విక్రయాలు 3% వృద్ధితో 7,524 యూనిట్లుగా నమోదయ్యాయి. జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్స్ అమ్మకాలు మాత్రం ఏకంగా 46% పెరిగి 6,678 యూనిట్లకు చేరాయి. ద్విచక్ర వాహన విభాగంలో చాలా కంపెనీల అమ్మకాలు ఆశాజనకంగానే ఉన్నాయి. గత నెలలో హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) దేశీయ విక్రయాలు 4,66,331 యూనిట్లుగా నమోదుకాగా.. హీరో మోటోకార్ప్ సేల్స్ 4,12,397 యూనిట్లకు ఎగబాకాయి. టీవీఎస్ మోటార్ దేశీయ విక్రయాలు 21% వృద్ధితో 3,08,720 యూనిట్లకు చేరగా.. రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాలు 25 శాతం పెరిగి 76,254 యూనిట్లుగా నమోదయ్యాయి. దేశీయంగా బజాజ్ ఆటో టూవీలర్ సేల్స్ 18 శాతం తగ్గి 1,39,279 యూనిట్లకు పడిపోగా.. సుజుకీ మోటార్‌సైకిల్ అమ్మకాలు 96,029 యూనిట్లకు పరిమితమయ్యాయి.

## ఐడీబీఐ బ్యాంక్‌లో వాటాల విక్రయానికి అక్టోబరులో ఆర్థిక బిడ్స్




ప్రభుత్వ రంగంలోని ఐడీబీఐ బ్యాంక్‌లో వ్యూహాత్మక వాటాల విక్రయాన్ని త్వరితగతిన పూర్తి చేయటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. బ్యాంక్‌లో వాటాల విక్రయానికి సంబంధించి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తృతీయ త్రైమాసికం (అక్టోబరు-డిసెంబరు)లో ఆర్థిక (ఫైనాన్షియల్) బిడ్స్‌ను ఆహ్వానించనున్నట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపమ్) కార్యదర్శి అరుణిష్ చావ్లా వెల్లడించారు. విజయవంతమైన బిడ్డర్‌ను వచ్చే ఏడాది మార్చిలో ప్రకటించే అవకాశం ఉందన్నారు. ఆసక్తి కలిగిన సంస్థలతో ఇప్పటికే ప్రాథమిక చర్చల ప్రక్రియ పూర్తయిందని, మూడో త్రైమాసికంలోనే బిడ్స్‌ను ఆహ్వానించే అవకాశం ఉందని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. విజయవంతమైన బిడ్డర్‌ను ఎంపిక చేసిన అనంతరం అనుమతుల కోసం భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ)కు పంపించనున్నట్లు చావ్లా తెలిపారు. ఐడీబీఐ బ్యాంక్‌లో మొత్తం 60.72 శాతం వాటాల విక్రయానికి సంబంధించి ప్రభుత్వం, భారతీయ జీవిత బీమా కార్పొరేషన్ (ఎల్ఐసీ).. అక్టోబరు 2022లో ఇన్వెస్టర్ల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ (ఈఓఐ)ను ఆహ్వానించాయి.

## ఐటీసీ లాభం రూ.5,343 కోట్లు




ఐటీసీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్ త్రైమాసికంలో రూ.5848.41 కోట్ల ఏకీకృత నికరలాభాన్ని నమోదు చేసింది. 2024-25 ఇదే కాల లాభం రూ.5176.99 కోట్లు. ఇదే సమయంలో సంస్థ ఆదాయం రూ.19,850.08 కోట్ల నుంచి రూ.23,129.35 కోట్లకు పెరిగింది. వ్యయాలు కూడా 26.78% పెరిగి రూ.16,752.81 కోట్లుగా నమోదయ్యాయి. 24 మంత్ర ఆర్గానిక్ బ్రాండ్ సంస్థ శ్రేష్ఠ నాచురల్ బయోప్రోడక్ట్స్‌ను ఈ ఏడాది జూన్ 13న కొనుగోలు చేసినందున, ప్రస్తుత ఫలితాలను ఏడాది క్రితంతో పోల్చలేమని సంస్థ వివరించింది. ఐటీసీ ఇన్ఫోటెక్ ఇండియా, సూర్యా నేపాల్, ఐటీసీ హోటల్స్ వంటి గ్రూప్ కంపెనీల పనితీరుతో అన్ని విభాగాల్లోనూ రాణించినట్లు ఐటీసీ వివరించింది. ఎఫ్ఎంసీజీ విభాగాదాయం రూ.15,854.80 కోట్లుగా ఉంది. ఇందులో సిగరెట్ల వాటానే రూ.9558.86 కోట్లు. బ్రాండెడ్ ప్యాకేజ్డ్ ఫుడ్స్, స్టాపుల్స్, మీల్స్, స్నాక్స్, డెయిరీ, బెవరేజెస్, కేక్‌లు, కాఫీ, విద్యా సంబంధ స్టేషనరీ విభాగాల ఆదాయం రూ.5800.44 కోట్లుగా ఉంది. వ్యవసాయ విభాగాదాయం రూ.9723.84 కోట్లు కాగా, పేపర్‌బోర్డులు, ప్యాకేజింగ్ ఆదాయం రూ.2116.62 కోట్లుగా నమోదైంది. ఐటీ సర్వీసులు, ఐటీసీ గ్రాండ్ సెంట్రల్ హోటల్, ఫుడ్ టెక్ నుంచి రూ.1182.59 కోట్ల ఆదాయం లభించింది.

## సమన్వయంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందాం

**కొత్త అరవింద్ కుమార్ రెడ్డి**



**దేవరకద్ర, ఆగస్టు 2 (స్కై న్యూస్):** కౌకుంట్ల మండల పరిధిలోని దాసర్ పల్లి, తిర్మలాపూర్ గ్రామాల్లో సమన్వయ కమిటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త అరవింద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో సమన్వయంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో కురుమూర్తి స్వామి దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, కౌకుంట్ల మండల పార్టీ అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, ఓబిసెల్ అధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ విజయ సారధి రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ తిరుపతిరెడ్డి ,యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్ , దాసర్ పల్లి, తిర్మలాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, యువజన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రావణ శనివారం భక్తులు స్వామి కి దాసంఘాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు



**చిన్న చింతకుంట ఆగస్టు 2 (స్కై న్యూస్):** తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రతిరూపమైన శ్రీ కురుమూర్తి స్వామి కి ఉమ్మడి జిల్లా నుంచి చిన్న చింతకుంట మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి పుష్కరిణిలో స్నానం చేసి తడి గుడ్డలతో కొండపై భాగంలో ఉన్న స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. అనంతరం కొండ దిగువ భాగంలో కొత్త మట్టి కుండకు స్వామి నామమును దిద్ది దాసంగాలు తయారుచేసి వేడ లో అన్నము పచ్చి పులుసు పెట్టి దాసరి చే స్వామి నామ శరణం చేయించి స్వామి వారికి తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. వచ్చిన భక్తాదులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు ఆలయ నిర్వహకులు పరువేక్షిస్తున్నారు.

## వివిధ దేవాలయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు నిర్వాహకులు, పూజారు లు ముందుకు రావాలి

**సి సి కుంట ఎస్ఐ, రామ్లాల్**




**చిన్న చింతకుంట ఆగస్టు 2 (స్కై న్యూస్):** చిన్న చింతకుంట మండలంలోని వివిధ గ్రామాల్లోని దేవాలయాల పూజారులు, దేవాలయ పాలకమండలి సభ్యులు గ్రామాల్లో కలిగిన దేవాలయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు రావాలని అని ఎస్ ఐ, రామ్ లాల్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ముఖ్యంగా మధ్యాహ్నం సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు భక్తుల రూపంలో దేవాలయాల్లో ప్రవేశించి దొంగతనాలకు పాల్పడుతున్నారు. కావున గుడి లోపల దొంగతనాలు జరగకుండా, నేరాలు నిరోధించడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా ఎస్సై ఆయా గ్రామాల ఆలయాల నిర్వాహకులకు పూజారులకు విజ్ఞప్తి చేశారు.

## దేవరకద్ర లో ఇందిరమ్మ ఇల్లు నక్ష నిర్మాణం వేసి మున్సిపాలిటీ అధికారులు పూజ



**దేవరకద్ర ఆగస్టు 2 (స్కై న్యూస్):** దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు గోపి యాదమ్మ, గోపి రేణుక, గోపి జయమ్మ, గోపి సత్యమ్మ ల ఇండ్ల నిర్మాణం కొరకు మున్సిపాలిటీ అధికారుల సమక్షంలో పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సీత్యా నాయక్, ఏ ఈ ఆకాష్,ప్రవీణ్ కుమార్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఫారుఖ్ అలీ, దేవస్థానం చైర్మన్ నర్సింహా రెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి,అది హన్మంత్ రెడ్డి,అంజన్ కుమార్ రెడ్డి,నర్వ శ్రీనివాస్ రెడ్డి, మెకానిక్ శ్రీను, శేఖర్ రెడ్డి,కుర్వ రవి,రామస్వామి, రామాంజనేయులు,చెన్నప్ప, ఎద్దుల కృష్ణయ్య, దొబ్బలి రాము, శ్రీనివాస్ సాగర్, బైండ్ల రాములు, నక్క నర్సిములు, బాలప్ప, సంతోష్, మన్యం, బడల ఆంజనేయులు, వెంకట స్వామి, మన్యం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం లో దోమల నివారణకు డ్రోన్ ద్వారా మందు పిచికారీ

**శ్రీశైలం:** ఆత్మకూరు తాలూకా పరిధిలోని శ్రీశైలం లో శుక్రవారం రోజున కమీషనర్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదికారి ఆదేశాల మేరకు కాలానుగుణంగా సమాజంలో సంబవించేటటువంటి దోమల ద్వారా వచ్చే భయకంరమైన మలేరియా,ఫైలేరియా, డెంగ్యూ, చికెంగున్య, మెదడు వాపు వంటి వ్యాధులనివారణ కొరకు సర్వసాధారనంగా ఏంటిలాస్వల్ ఆపరేషన్, అంబెట్ స్ప్రేయింగ్, పవర్ స్ప్రేయింగ్ ద్వారా నిర్వహిస్తారు. కానీ మన శ్రీశైలం లో దోమల బెడద ఎక్కువగా ఉన్నందున ఏంటి లాస్వల్ ఆపరేషన్ డ్రోన్ మిషన్ ద్వారా ఏనుగు చెరువుకట్ట, డోభి ఘాట్ గంతామఠం, కోనేరు, గురుసదన్, మల్లమ్మ కన్నీరు, మొదలగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో స్ప్రే నిర్వహించారు. ఈ వినూత్న కార్యక్రమంనకు జిల్లా మలేరియా ఆదికారి సి. చంద్రశేఖర్, మరియు సబ్ యూనిట్ ఆఫీసర్ క్రిష్ణ రెడ్డి, ఎంతో శ్రమించి డియం %ఒ% హెచ్ ఓ, రవి మరియు ప్రాధమిక వైద్యాధికారిని డాక్టర్. శ్రీవాణి శ్రీశైలం దేవాలయం సిబ్బంది ఏ ఇ ఓ మల్లికార్జునరెడ్డి, సూపరిడెంట్ రాధాకృష్ణ పి హెచ్ సి శ్రీశైలం సి హెచ్ ఓ సుబ్బారాయుడు, మరియు శ్రీశైలంలోని ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు సమక్షంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

# కలం చేత బట్టి.. కాగితం ముందెట్టి..

- జర్నలిస్టుగా మారిపోయిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- వార్డులలో తిరుగుతూ ప్రజలతో మాట్లాడి సమస్యల సేకరణ..
- విద్యుత్ సమస్య పై ప్రధానంగా దృష్టి..
- మున్సిపల్ 6,7,8,9 వార్డులలో పర్యటన..





కాలనీ ఎలా ఉంది.. సమస్యలు ఉన్నాయా.. కరెంటు వస్తుందా లేదా.. ఏం కోరుకుంటున్నారు.. సాధారణంగా జర్నలిస్టులు కాలనీలో తిరుగుతూ పెన్ను, పేపర్ పట్టుకుని ఇలాంటి సమస్యల గురించి తెలుసుకొని రాస్తుంటారు. ప్రజలు వాళ్ళ ముందు సమస్యలు ప్రస్తావిస్తుంటారు. తాజాగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా కాసేపు జర్నలిస్టు అవతారం ఎత్తి సమస్యలపై గురి పెట్టారు. పట్టణంలోని 6, 7, 8, 9 వార్డుల్లో తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యుత్ సమస్యలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన ఆయన ఆయా వార్డుల్లో అవసరమున్న ట్రాన్స్ ఫార్మర్ లు, విద్యుత్ స్తంభాలు, వైర్లు వంటివి ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఆయా వార్డులలో విద్యుత్తులో వోల్టేజి సమస్యలు తీవ్రంగా ఉండడం, స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు అవసరం మేరకు లేకపోవడం, కాలం చెల్లిన కరెంటు వైర్ల కారణంగా విద్యుత్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆరా వార్డుల్లో పర్యటించిన ఆయన సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘు, చెంది తిరుపతిరెడ్డి, ప్రవీణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మున్సిపల్ ను అద్దంలా మారుద్దాం..**

మున్సిపల్ ను అద్దంలా అందంగా మార్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారు. వార్డుల పర్యటన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత పాలకుల వైఫల్యం కారణంగా వార్డుల వారీగా ఎన్నో సమస్యలు ఉత్పన్నం అయ్యాయని పేర్కొన్నారు. వార్డుల వారీగా తిరుగుతూ సమస్యలను సేకరించి వాటిని పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఆయన వివరించారు. వార్డులలో విద్యుత్, తాగునీరు, రహదారులు, కాలువల సమస్యలు తన దృష్టికి వచ్చాయని వాటన్నింటినీ పరిష్కరిస్తారని ఆయన వివరించారు. ప్రజల వద్దకే నేరుగా వెళ్లి సమస్యలు తెలుసుకోవడం వల్ల పరిష్కారం దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో గ్రామీణ ప్రాంతాలలోనూ పర్యటించి సమస్యలు తెలుసుకుంటానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. సమస్యల విషయంలో రాజీలేని పోరాటం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి కూడా అభివృద్ధి విషయంలో వెనకడుగు వేయడం లేదని, అవసరమైన నిధులు సమకూరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు డిఇ శ్యాంసుందర్ రెడ్డి, ఏడి సత్యనారాయణ, పట్టణ ఏఈ వినోద్ కుమార్, రూరల్ ఏఈ షణ్ముఖ రెడ్డి, పార్టీ శ్రేణులు అధికారులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు..

# వందేళ్ల వేడుకను విజయవంతం చేద్దాం

- నవంబర్ 27, 28, 29 తేదీల్లో బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలు
- ఆగస్టు 31న పూర్వ విద్యార్థుల సన్నాహక సమావేశం
- శతాబ్ది ఉత్సవ కమిటీ వెల్లడి




**జడ్చర్ల, ఆగస్టు 02(స్కై న్యూస్)** బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిద్దామని, భాగంగా ఈనెల 31న పట్టణంలోని చంద్ర గార్డెన్ లో పూర్వ విద్యార్థుల సన్నాహక సమావేశం ఉంటుందని కమిటీ అధ్యక్షుడు బాదిమి రవిశంకర్ వెల్లడించారు. శనివారం జడ్పిహెచ్ఎస్ బాలుర బాదేపల్లి పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 27, 28, 29 తేదీల్లో శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఈనెల 31 న నిర్వహించే సన్నాహక సమావేశానికి పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. శతాబ్ది ఉత్సవాలకు సంబంధించి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పూర్తి సహకారం అందిస్తున్నారని స్పష్టం చేశారు. 1925లో ప్రారంభమైన పాఠశాల దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం మూడు భాషల్లో బోధన కొనసాగుతుందని తెలిపారు. కార్యనిర్వాహక అధ్యక్షుడు వి.కృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న మూడవ పాఠశాలగా అభిప్రాయపడ్డారు. బడి రుణం తీర్చుకునేందుకు ప్రతి పూర్వ విద్యార్థి ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రధానకార్యదర్శి చక్రవర్తుల రమణాచార్యులు మాట్లాడుతూ వేలాది మంది విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత స్థానాల్లో ఉన్నారని దేశ విదేశాల్లోనూ పేరు ప్రఖ్యాతులు గాంచారని తెలిపారు. అలాంటి హై స్కూల్ శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం అందులో భాగస్వామ్యం కావడం వరమన్నారు. ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేసుకుందామని అందుకు తమ పూర్తి సహకారం అందిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో శతాబ్ది ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం, గోపాల్, పెద్ది బాలకృష్ణ, ఆకుల వెంకటేష్, జీనురాల సత్యం, టైటస్, సత్యం, శ్రీనివాస్ చారి, జయప్రకాష్, మల్లెకేడి శ్రీనివాస్, ప్రకాష్, సంతోష్ చారి, కార్యనిర్వహణ కార్యదర్శి కంచుకోట ఆనంద్, రాఘవేందర్ గౌడ్, శ్రీహరి, ఉపాధ్యాయులు సునీల్, పూర్వ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు సునీల్, కృష్ణవేణి, వడ్డెన్న తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు**



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 2 (స్కై న్యూస్):** భారత కమ్యునిస్టు పార్టీ(సిపిఐ) జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు పిలుపునిచ్చారు.ఈ రోజు సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయం గద్వాల లో ప్రెస్ మీట్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు మాట్లాడుతూ ఈ నెల 7 వ తేదీన వాల్మీకి భవన్ గద్వాల పట్టణంలో జరిగే సిపిఐ జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు తరలి రావాలన్నారు.ఈ మహాసభలో గత కార్యక్రమాల సమీక్ష భవిష్యత్ కార్యక్రమాలు పోరాటాలకు నాంది పలికే విధంగా చర్చించి జిల్లా అబివృద్ధికి ప్రజలకు ఉపయోగ పడే విధంగా నిర్ణయాలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం బడా పెట్టుబడిదారులతో చేతులు కలిపి దేశంలో సంపదను దోచిపెట్టి దేశానికి తీవ్ర నష్టం సంక్షోభం వాటిల్లే విధంగా ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.దేశ ఐక్యతకు, లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థకు బీజేపీ కేంద్ర పాలకులు తీరని హాని తలపెట్టి, ప్రజల మధ్య కులాల,మతాల పేర్లతో అల్లర్లను రేకెత్తిస్తున్నారనీ మండిపడ్డారు.అలాగే బీజేపీ ప్రభుత్వం భారత లౌకిక రాజ్యాంగ మూలలను నాశనం చేయాలనే ఉద్దేశంతో దళితులపై దాడులకు పునుకుంటున్నారని, డీజిల్, పెట్రోల్, గ్యాస్ వంటి నిత్యావసర ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని ఆవేదన చెందారు. అదేవిధంగా కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో 7 లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజలను,రైతులను అనేక ఇబ్బందికర పరిస్థితులకు గురి చేశాడని, దీనితో ప్రజలు ఈ పరిస్థితుల నుంచి బయట పడటానికి కేసీఆర్ ప్రభుత్వం నీ ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెస్తే, ఈ ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందన్నారు. అందువలన ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే, ప్రజలలో చైతన్యం తీసుకురావాలని అందుకోసమే సిపిఐ జిల్లా మహాసభలను నిర్వహించడం జరుగుతుందని, కావున ప్రజలు, రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సిపిఐ జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జిల్లా సమితి సభ్యులు జి రంగన్న, గద్వాల మండల కార్యదర్శి ఖాసిం, ఏఐవై ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పేరు కృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు రవి,రామాంజనేయులు ,తిమ్మప్ప, గోకారి తదితరులు పాల్గొనడం జరిగింది.

## రిజర్వేషన్లు అమలు చేయలేకే కాంగ్రెస్ డ్రామాలు



**నారాయణపేట ఆగస్టు 02 ( స్కై న్యూస్ ):** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 42 శాతం బిసి రిజర్వేషన్లు ఇవ్వలేక కాంగ్రెస్ పార్టీ సి ఎం రేవంత్ రెడ్డి డిల్లీ డ్రామా ఆడుతున్నారని ఓబీసీ మో ర్చ రాష్ట్ర నాయకుడు కెంచె శ్రీనివాసులు ఒక ప్రకటనలో విమర్శించారు.కర్ణాటకలో మాదిరిగా తెలంగాణలోనూ బిసి లని మోసం చేస్తున్నదని అన్నారు. మత పరమైన రిజర్వేషన్లను జోడించి అసెంబ్లీ తీర్మానం,ఆర్డినెన్సు నాటకాలు ఆడుతు సి ఎం.కాంగ్రెస్ పార్టీ బిజెపి పై బట్టకాల్చి వేసే కుట్ర చేస్తున్నదని అన్నారు.చిత్తశుద్ధి ఉంటే బి సిల్లో ముస్లింలను తొలగించి తీర్మానం చేయాల్సింది అన్నారు.లేదా స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజ్యాంగం ప్రకారం 73,74 సవరణల ప్రకారం అనుకున్న రిజర్వేషన్లు అమలు చేయవచ్చని అన్నారు.ఆ అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని అన్నారు.ఆర్డినెన్సు జారీ చేయడంతో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు.కానీ రిజర్వేషన్లు అమలు చేసే ఇష్టం లేక బిసి లను మోసం చేస్తున్నదని విమర్శించారు.కాంగ్రెస్ కుటిల నీతి నీ ప్రజలు గుర్తిస్తున్నారనీ ఎన్నికల్లో తగిన బుద్ది చెబుతారని హెచ్చరించారు.

## పల్లె పల్లెలో నిత్యాగ్నిహెూత్రం



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 2 (స్కై న్యూస్):** గద్వాల పట్టణంలోని దయానంద విద్యాసమితి ఆధ్వర్యంలో ఇంటింటా మరియు పల్లె పల్లెలో నిత్యాగ్నహెూత్రం.. శ్రావణమాస యజ్ఞ కార్యక్రమంలో భాగంగా ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణము వేదనగర్ నందు నిత్యాగ్నహెూత్రం, యజ్ఞ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం మాతాజీ వరలక్ష్మి, మరియు దయానంద విద్యా సమితి విద్యార్థినులచే యజ్ఞం హెూమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసం ప్రారంభం నుండి శ్రావణమాసం పూర్తి ముగిసే వరకు ప్రతి ఇంట్లో ప్రతి పల్లెలో నిత్యాగ్నిహెూత్రం, యజ్ఞ కార్యక్రమం నిర్వహిస్తామని, యజ్ఞానికి కావలసిన సామాగ్రి విద్యాసమితి ఆధ్వర్యంలోనే సమకూరుస్తామని మాతాజీ వరలక్ష్మి అన్నారు.

# స్టడీమెటీరియల్స్ పంపిణీ




**మల్ధకల్,ఆగస్టు2(స్కై న్యూస్):** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల - మల్దకల్ నందు కేజీబివి మల్దకల్ నందు హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు తెలుగు హిందీ ఆంగ్లం విషయాలకు సంబంధించిన హెల్పింగ్ హాండ్స్ మెటీరియల్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మండల విద్యాధికారి జి సురేష్ మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే విధంగా కృషి చేయాలని కోరడమైనది. హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ ఆర్గనైజర్స్ రత్న సింహా రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు తమ వంతు సహాయంగా ఈ సంవత్సరం హెల్పింగ్ హాండ్స్ మెటీరియల్ అందజేస్తున్నామని ప్రతి విద్యార్థి మెటీరియల్ లను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ట్రస్టు సభ్యులు రత్న సింహారెడ్డి ని మండల విద్యాధికారి జి సురేష్ పాఠశాల తరఫున సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్థానిక మండల విద్యాధికారి జి సురేష్ , హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజర్ రత్నసింహారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉదండాపూర్ నిర్వాసితులతో రేపు సహపంక్తి భోజనం చేస్తా..

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి.
సీఎం రేవంత్ రెడ్డి కోరిక మేరకు నిర్వాసితులందరికీ ఆదివారం విందు భోజనం.
ఉదండాపూర్ నిర్వాసితులకు ప్రస్తుతం రూ.175 కోట్లు మంజూరు
ఇప్పటికే మూడు విడతలుగా రూ.250 విడుదల
డిసెంబర్ 9 లోపుగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మొత్తాల చెల్లింపు
సానుకూలంగా స్పందిస్తున్న సీఎం, భట్టి, ఉత్తమ్ లకు ధన్యవాదాలు
అవార్డు పాస్ కానందుకే ఉదండాపూర్ పరిహారం చెల్లింపులో ఆలస్యం
ప్రభుత్వ పరిశీలనలోనే పరిహారం పెంపు అంశం
ఈ వారంలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం
పరిహారాలు తీసుకున్న వారికి కూడా పెంపు తర్వాత వ్యత్యాస మొత్తం
మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ



**జడ్చర్ల, ఆగస్టు 2 (స్కై న్యూస్)** డిసెంబర్ 9 వ తేదీలోపుగా ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మొత్తాలను అన్ని కుటుంబాలకు చెల్లించడం జరుగుతుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రకటించారు. ఆదివారం ఉదండాపూర్ నిర్వాసితులందరికీ భోజనాలు పెట్టి ఈ విషయాన్ని చెబుతామని చెప్పారు. తమ హయాంలో ఉదండాపూర్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఇప్పటి వరకూ రూ.250 కోట్లు మంజూరు కావడం జరిగిందని వివరించారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అనిరుధ్ రెడ్డి మాట్లాడారు. వల్లూరు గ్రామం, తాండాలకు చెందిన ప్రజలు అధికారులకు సహకరించడంతో వారి గ్రామాలకు అవార్డు పాసైయిందని, వారి ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులను కూడా జమ చేసిందని చెప్పారు. అయితే ఉదండాపూర్ లో మాత్రం కొంత మంది రాజకీయాలు చేస్తూ ప్యాకేజీపై అభ్యంతరాలు పెడుతూ ఉన్న కారణంగా ఇప్పటి వరకూ అవార్డు కూడా పాస్ కాలేదన్నారు.ఉదండాపూర్ కు చెందిన నిర్వాసితులు అందరూ మంగళవారం కలెక్టరేట్ కు వెళ్లి తమ అభ్యంతరాలన్నింటినీ పరిష్కరించుకోవాలని, ఆ తర్వాత వారికి అవార్డు పాస్ కావడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగానే ఒక ప్రశ్నకు బదులిస్తూ, ఉదండాపూర్ ఆర్అండ్ఆర్ ప్యాకేజీ మొత్తాన్ని రూ.25 లక్షలకు పెంచే ప్రతిపాదన ఇంకా ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ఇప్పటి వరకూ దాన్ని ప్రభుత్వం తిరస్కరించలేదని స్పష్టం చేసారు. ఈ వారంలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఆర్అండ్ఆర్ ప్యాకేజీ లో రూ.16.30 లక్షలు చెల్లించినా ఆ తర్వాత పరిహారం మొత్తాన్ని పెంచినప్పుడు ఆమేరకు వ్యత్యాస మొత్తాన్ని నిర్వాసితులు అందరికీ ఇవ్వడం జరుగుతుందని అనిరుధ్ రెడ్డి వివరించారు. గత ప్రభుత్వ హయాంలో రాజకీయాలకే ప్రాధాన్యత ఇచ్చిన కారణంగానే ఉదండాపూర్ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందడంలో ఆలస్యం జరిగిందని విమర్శించారు. తమ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది సెప్టెంబర్ లో రూ.45 కోట్లు, ఈ ఏడాది జనవరిలో రూ.30 కోట్లు, జూలై లో రూ.175 కోట్లు చొప్పున మొత్తం రూ.250 కోట్లు మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ మంగళవారం ఉదండాపూర్ నిర్వాసితులు అందరూ కలెక్టరేట్ కు వెళ్లి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ పై తమకు ఉన్న అభ్యంతరాలన్నింటినీ పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ అభ్యంతరాలన్నీ పరిష్కారమై ఉదండాపూర్ కు కూడా అవార్డు పాసైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడిగి మరో రూ.200 కోట్లు కూడా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కోసం తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యపై సానుకూలంగా స్పందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వంలో నిధులు లేని కారణంగా ఉదండాపూర్ రిజర్వాయర్ పనులను పూర్తిగా నిలిపివేసి కర్వెన వరకే చేయాలనే ప్రతిపాదన గతంలో వచ్చినప్పుడు తాను వ్యతిరేకించానని, ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు పూర్తి చేసి 8 లక్షల ఎకరాలకు కూడా సాగు నీరు అందించాల్సిందేనని సీఎం రేవంత్ ను కోరామని గుర్తు చేసారు.

**సీఎం కోరిక మేరకు నిర్వాసితులందరికీ భోజనం:**

ఉదండాపూర్ నిర్వాసితుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని చెప్పారు. సీఎం ఈ విషయం గురించి తనకు ప్రత్యేకంగా ఫోన్ చేసారని, డిసెంబర్ 9 లోపుగా ఉదండాపూర్ ఆర్అండ్ఆర్ ప్యాకేజీ బకాయిలన్నింటినీ చెల్లిస్తామని హామీ ఇచ్చారని, ఈ విషయాన్ని ఉదండాపూర్ తో పాటుగా నిర్వాసితులందరికీ తన తరపున భోజనం పెట్టి చెప్పాలని కోరారని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. సీఎం కోరిన ప్రకారంగానే ఆదివారం రోజున ఉదండాపూర్ నిర్వాసితులందరికీ ఆ గ్రామంలోనే భోజనాలు పెడతామని, తాను కూడా వారితో సహపంక్తి భోజనం చేస్తానని చెప్పారు. తాము పుట్టి పెరిగిన గ్రామాన్ని కోల్పోతున్న నిర్భాగ్యుల కోసం ఏర్పాటు చేస్తున్న ఈ భోజన కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా అందరూ హాజరు కావాలని అనిరుధ్ రెడ్డి ఆహ్వానించారు. ఈ భోజనాల సందర్భంగా తాము ఎలాంటి రాజకీయాలను గురించి మాట్లాడబోనని స్పష్టం చేసారు.

**167వ నెంబర్ హైవేపై మరో సమావేశం:**

కాగా జడ్చర్ల మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి 167 లో జడ్చర్లలోని పాత బజారు పెద్ద వాహనాలు వెళ్లేందుకు వీలు లేకుండా డిజైన్ ఉందని, ఈ సమస్య పరిష్కరించడానికి జాతీయ రహదారుల శాఖ అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని, రహదారిలో ఉన్న విగ్రహాలను తరలించే విషయంలో ఉన్న సమస్యను కూడా అందరితో కలిసి చర్చించి పరిష్కరించాలని ఇప్పటికే తాను మున్సిపల్ ఛైర్మెన్, కౌన్సిలర్లు, కమీషనర్ ను కోరామని మరో ప్రశ్నకు బదులుగా అనిరుధ్ రెడ్డి చెప్పారు. తాను చదువుకున్న వాడినని తన వద్ద దొంగ డిగ్రీలు లేవని, అందుకే ఈ విషయంలో ఎవరో చేసిన వాఖ్యలపై తాను స్పందించబోనని స్పష్టం చేసారు. జడ్చర్ల బైపాస్ రోడ్ విషయం గురించి కూడా అధికారిక డీపీఆర్ తర్వాత స్పష్టత వస్తుందని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాదిమి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం



**కొత్తగూడెం లీగల్ ఆగస్టు 2 (స్కై న్యూస్ )::** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలోని సమావేశ మందిరంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ జైలులో ఉన్న ముద్దాయిల కేసులను దశలవారీగా , రోజువారిగా సాక్ష్యాలు ప్రవేశపెట్టి అంతిమ తీర్పులకు సహకరించాలని, వారెంట్లు ఉన్న పెండింగ్ కేసులు వెంట వెంటనే అమలు పరచాలని తెలిపారు. పాత పెండింగ్ కేసులలో సాక్ష్యాలను తీసుకొని రావాలని, నూతనంగా నమోదైన కేసులలో వెంటనే ఛార్జ్ షీట్స్ దాఖలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి ఎస్. సరిత, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే. కిరణ్ కుమార్ , జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ ఏం. రాజేందర్ ,అదనపు సీనియర్ సివిల్ జడ్జి కర్నాటి కవిత, రెండవ అదనపు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. రవి కుమార్ సుపరీ%శీ%టెండెంట్ ఆఫ్ పోలీస్ బిరుదు రాజు రోహిత్ రాజు , ఏ.ఎస్పీ .విక్రమ్ కుమార్ సింగ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఏ పి పి లు,జిల్లాలోని డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు ,సబ్ ఇన్స్పెక్టర్లు ఫారెస్ట్ అధికారులు ,ఎక్సైజ్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, కోర్టు నోడల్ ఆఫీసర్, కోర్టు లైజాన్ ఆఫీసర్లు,పోలీస్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## వల్లి దేవ సేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ప్రతిష్టాపన

13 అడుగుల అభయాంజనేయ స్వామి భారీ విగ్రహావిష్కరణ మహోత్సవం

**షాద్నగర్ 2(స్కైన్యూస్):**తేదీ :3-08-2025 ఆదివారం రోజున సుబ్రహ్మణ్య స్వామి ప్రతిష్టాపన పూజలు ప్రారంభం తేదీ:4-08-2025 సోమవారము ఉదయం సుబ్రహ్మణ్యస్వామి ప్రతిష్టాపన8:05 నిమిషములకు సింహలగ్నం లగ్న సుముహూర్తమున నిర్వహించబడును తేదీ:5-08-2025 మంగళవారం రోజున ఉదయం 09.05 నిమిషములకు అభయాంజనేయ స్వామి భారీ విగ్రహ ఆవిష్కరణ , తదుపరి మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ నిర్వహించడం జరుగుతుంది.గమనిక: తేదీ 5-08-2025 మంగళవారం రోజున అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ఆవిష్కరణ తదుపరి మహా మంగళహారతి తీర్థ ప్రసాదం మరియు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కాబట్టి భక్తులు అధిక సంఖ్యలోపాలుపంచుకొని ఆంజనేయస్వామి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నాం ఇట్లు శివ మారుతి గీత అయ్యప్ప దేవాలయ అధ్యక్షులు లస్కర్ ఆంజనేయులు మరియు దేవాలయ కమిటీ కాలనీ షాద్నగర్.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

ఆపరేషన్ ముస్కాన్- 1x కార్యక్రమంలో భాగంగా 56 మంది బాలలకు విముక్తి.
బాలలను పనిలో పెట్టుకున్న 20 మందిపై కేసులు నమోదు.
బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత.



**నారాయణపేట ఆగస్టు 02 (స్కైన్యూస్)** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన/ వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, ఇటుక బట్టీలలో, హెూటళ్లలో, వివిధ కంపని లలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హెూమ్ కు పంపించడం జరుగుతుంది అని. దానిలో భాగంగా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్-%శ×% కార్యక్రమం జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం గా ముగిసిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో ఆపరేషన్ ముస్కాన్ టీం లు ఏర్పాటు చేసి జులై 1 నుండి 31 వరకు ఆపరేషన్ ముస్కాన్-%శ×% కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించి 56 మంది బాల కార్మికులను పట్టుకోవడం జరిగింది. అందులో 48 బాలురు, 08 మంది బాలికలను పట్టుకొగా అందులో 16 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన బాల కార్మికులు ఉన్నారు. మొత్తం 20 కేసులు నమోదు చేయడం జరిగిందని బాల కార్మికులుగా ఉన్న పిల్లలకు మరియు తల్లిదండ్రులకు పాఠశాలలో చేర్చే విధంగా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది అని ఎస్పీ తెలిపారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ... బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని ఆది ఒక సామాజిక బాధ్యతగా గుర్తించి, బాల కార్మిక వ్యవస్థ నిర్ములన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్ మరియు ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందనీ, అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 (చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) వారికి మరియు డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరనీ తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## మహిళల రక్షణే షీటీమ్ ముఖ్య ఉద్దేశం

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**సిద్దిపేట:**మహిళల రక్షణకు పెద్దపీట ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తాం మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి స్కూల్ లలో కాలేజీలలో మరియు గ్రామాలకు వెళ్లి మహిళలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి అవగాహన కల్పిస్తున్న సిద్దిపేట జిల్లా షీటీమ్ బృందాలు..

**బాలికలు, మహిళలు మౌనం వీడితే విజయం సాధించినట్లే**

ర్యాగింగ్, ఇవిటిజింగ్, ఏదైనా అవమానానికి గురి అయినట్లయితే వెంటనే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 కాల్ చేయాలి.సిద్దిపేట జిల్లాలోని షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు సిబ్బంది 7/2025, జులై నెలలో వివిధ ప్రదేశాలలో కాలేజీలలో నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలు: సిద్దిపేట జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసాజిల్లాలోని హాట్స్పాట్ వద్ద షీటీమ్స్ తో నిరంతరం నిఘా.ఈవిటీజర్స్ 43 మందిని పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించి, 43 ఈ పెట్టి కేసులు నమోదు చేయడం జరిగింది.హాట్స్పాట్ 50,షీటీమ్స్ బృందాలు హాట్స్పాట్ 315 సార్లు సందర్శించడం జరిగింది.షీ టీమ్స్ 64 వివిధ ప్రదేశాలలో కాలేజీలలో అవేర్నెస్ కల్పించడం జరిగింది.సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, డివిజన్లవారీగా షీటీమ్స్ పనిచేయడం జరుగుతుంది.సిద్దిపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో ప్రైవేట్ స్కూల్, ప్రైవేట్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్,ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై నూతన చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ.**

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. మహిళలకు పిల్లలకు నూతన చట్టాలు అండగా మరియు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుంది. మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేయుచున్నారు, గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుంది. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయాలని సూచించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 ఫోన్ చేయాలని సూచించారు.

ఫోక్సో, లైంగిక వేధింపులకు గురైన మహిళలకు బాలికలకు భరోసానిస్తున్న సిద్ధిపేట భరోసా సెంటర్.

మహిళలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్

లైంగిక దాడులకు గురి అయిన బాధ్యతలకు భరోసా కల్పించడంతోపాటు వారికి భరోసా కేంద్రము స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహయ సహకారాలను అందిస్తుంది.

భరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు భరోసా సెంటర్ నెంబర్ 08457-293098, డయల్ 100, నెంబర్ కు ఫోన్ చేసి సహాయ సహకారాలు పొందవచ్చని సూచించారు.స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లో, గృహహింసకు వివిధ వేధింపులకు గురి అవుతున్న మహిళలు సంబంధించిన దరఖాస్తులు జులై నెలలో 28 ఫిర్యాదులు వచ్చాయి వాటిలో నుండి భార్యాభర్తలను మరియు కుటుంబ సభ్యులను పిలిపించి 22,కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.

## మౌలిక వసతుల కల్పన కు పెద్దపీట

ఎమ్మెల్యే. పి.ఎ.సి. ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి.ఆగస్టు 2 : (స్కై న్యూస్)** చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ మరియు శాంతి నగర్ కాలనీల మధ్య గల లైన్ లో తలెత్తిన సమస్య పరిష్కారానికై చేపడుతున్న మరమ్మత్తు పునరుద్ధరణ పనులను జలమండలి అధికారుల తో కలిసి పరిశీలించిన %ూూజ% ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ దీప్తి శ్రీ నగర్ మరియు శాంతి నగర్ కాలనీల మధ్య గల %ూూ% లైన్ లో తలెత్తిన సమస్య ను సూపర్ సక్కర్ యంత్రం ద్వారా పనులు చేపడుతున్నాం అని, %ూూ% లైన్ లో పేరుకుపోయిన చెత్త చెదారం ను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని తెలియచేసారు. %ూూ% లైన్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని, ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన,కుంచించుకోపోవడం వలన కాలనీ లో మురుగు సమస్య తీవ్రమైనది అని, %ూూ% ఔట్ లెట్ ను సరి చేసి డ్రైనేజి సమస్య ను త్వరితగతిన పరిష్కరించాలని, కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు మేనేజర్ శిరీష, వర్క్ ఇన్స్పెక్టర్ కిష్టప్ప మరియు నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాలనీ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42% రిజర్వేషన్ ఇవ్వవలసిందే

కామారెడ్డి డిక్లరేషన్ తో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్
10 శాతం ముస్లింల రిజర్వేషన్ తొలగించాల్సిందే
ధర్నా చౌక్ కార్యక్రమంలో బిజెపి నేత అందె బాబయ్య



**షాద్నగర్ 2(స్కైన్యూస్):**హైదరాబాద్ పట్టణంలోని ఇందిరాపార్క్ వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బిజెపి రాష్ట్ర ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు మరియు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ బీసీ సంఘం జాతీయ నాయకులు ఆర్ కృష్ణయ్య హాజరైనారు. ఈ సందర్భంగా అందరూ కూడా ముక్త కంఠంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లను తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు రాష్ట్ర నాయకులు జాతీయ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# విద్యార్థులకు..ఔచదువే తరగని ఆస్తి

**ఎంపి డీకే. అరుణ**



**జడ్చర్ల, ఆగస్టు 2(స్కైన్యూస్)** మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండల వస్పుల పాఠశాల లో రూ.27 లక్షల పీఎం నిధులతో అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్ లను ఎంపి డీకే అరుణ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డితో కలిసి లాంచనంగా ప్రారంభించారు. జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ అరుణమ్మ చేస్తున్న కృషి అభినందనీయమని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. పార్టీ వేరైనప్పటికి అభివృద్ధి విషయంలో అరుణమ్మ చేస్తున్న సహకారం మరువలేనిదని, ఇప్పటికే ఎంపీ గారి సహకారంతో నాసొంత మండలం రాజాపూర్ లో అదనపు తరగతి గదులు పూర్తి చేసుకున్నామని,ఇవాళ వస్పూలలో రూ. 27 లక్షల పీఎం శ్రీ నిధులతో ప్రారంభించడం సంతోషకరంగా ఉందని అన్నారు. ఎంపీ అరుణమ్మ సహకారంతో జడ్చర్లకు బైపాస్ తీసుకురాబోతున్నాం ట్రాఫిక్ రద్దిని దృష్టిలో పెట్టుకొని ఇటీవల ఎంపీ అరుణమ్మ సహకారంతో కేంద్ర మంత్రి నితిన్ గగాడ్కరిని కలిసి ప్రతిపాదనలు ఇచ్చామని అయన చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ అరుణమ్మకు ధన్యవాదాలు తెలిపారు. ఎం పి డీకే. అరుణమ్మ మాట్లాడుతూ పిల్లల చదువులకు పేదరికం అడ్డురాకూడదని పీఎం శ్రీ కింద కేద్రం రాష్ట్ర ప్రభుత్వాలు నిధులతో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తున్నామని చదువే విద్యార్థులకు గొప్ప ఆస్తి మి చదువులను మి నుంచి ఎవ్వరు దొంగిలించలేరని అన్నారు.పేద పిల్లలందరూ చక్కగా చదువు కోవాలి విద్యార్థులు ఒకరినొకరు గౌరవించుకోవాలని,ముఖ్యంగా ఆడపిల్లలను సోదరిభావంతో చూడాలని విద్యార్థులు చదువులతో పాటు సంస్కారం నేర్చుకోవాలి పిల్లలంతా ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకోవాలని పిలుపునిచ్చారు

# మంథని కవయిత్రికి సినారె సాహిత్య పురస్కారం

**-నేడు హైదరాబాద్‌లో అవార్డు ప్రదానం**



**మంథని:** ప్రముఖ కవయిత్రి అరుణ నారదభట్ల ప్రతిష్ఠాత్మక సినారె సాహిత్య పురస్కారానికి ఎంపికయ్యారు. ప్రముఖ సాహిత్య సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ మహాకవి సినారె కళాపీఠం ఆమెను ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. సినారె 94 వ జయంతి సందర్భంగా ఈనెల 3న ఆదివారం అరుణకు ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన అరుణ ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ఆమె ఇప్పటికే రెండు వచన కవితా సంపుటాలను వెలువరించారు. 2016లో ఇన్నాళ్ల మౌనం తర్వాత, 2022లో లోపలి ముసురు పేరుతో కవితా సంపుటాలను ప్రచురించారు. మరో వచన కవితా సంపుటి ముద్రణకు సిద్ధంగా ఉంది. నా అమర్ నాథ్ యాత్ర పేరుతో ఒక ట్రావెలాగ్‌ను ఆమె వెలువరించారు. పద్య రచనలోనూ ఆమెది అందెవేసిన చేయి. 500కు పైగా అంశాలపై ఆమె ఛందోబద్ధ పద్యాలు రచించారు. అనంత ఛందస్సౌరభాలు శీర్షికన వెలువడిన పద్య సంకలనంలో వంద వృత్తాలతో వంద మంది కవుల పద్యాలు ఉండగా వాటిలో అరుణ పద్యాలకూ చోటు దక్కింది. వచన కవిత్వంలో ఆమెది ప్రత్యేకశైలి. ప్రకృతికి సంబంధించిన అంశాలు, తాత్విక, సామాజిక అంశాలు, మానవ సంబంధాలు, టెక్నాలజీ పరుగులో మారుతున్నజీవన విధానాలపై ఆమె లోతైన కవితలు రచిస్తుంటారు. అనేక పత్రికల్లో ఆమె రాసిన కవితలు అచ్చయ్యాయి. అరుణ భర్త ఎం.నారాయణ శర్మ ప్రముఖ సాహిత్య విమర్శకులు. అరుణ సినారె పురస్కారానికి ఎంపిక కావడం పట్ల సమైక్య సాహితీ సహా పలు సాహితీ సంస్థలు హర్షం ప్రకటించాయి.

**పురస్కారాలు...**

అరుణ నారదభట్ల ఇప్పటికే ఎన్నో పురస్కారాలు పొందారు. 2023లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి విశిష్ట మహిళా పురస్కారాన్ని అందుకున్నారు. 2024లో ఖమ్మం ఈస్తటిక్స్ వారి అవార్డును స్వీకరించారు. అదే సంవత్సరం అక్టోబరులో రొట్టె మాకు రేపు పురస్కారం పొందారు. తాజాగా మహాకవి సినారె కళా పీఠం వారి సినారె సాహిత్య పురస్కారానికి ఎంపికయ్యారు. ఆదివారం ఉదయం హైదరాబాద్ తుర్కయాంజల్ లోని బీఆర్ కన్వెన్షన్ హాలులో ఈ కార్యక్రమం జరగనుంది. ప్రఖ్యాత కవులు నందిని సిధారెడ్డి, ఏనుగు నరసింహారెడ్డి , నేటి నిజం పత్రిక సంపాదకులు బైస దేవదాస్ తదితరులు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొననున్నారు. అరుణతో పాటు మరో 12 మందికి కూడా సినారె పురస్కారాలను అందజేయనున్నారు.

# బీటెక్ రెండేళ్లు చదివాక బయటికి వెళ్లే అవకాశం

**హైదరాబాద్, ఆగస్టు 2:**బీటెక్ కోర్సులు, సిలబస్ నవీకరణకు సంబంధించిన జేఎన్‌టీయూ రెగ్యులేషన్-25 ముసాయిదా సిద్ధం అయింది. ఈ సంవత్సరం సిలబస్‌లో మార్పులు, కోర్సు అమరిక (స్ట్రక్చర్)పై ఇప్పటికే బీవోఎస్ (బోర్డ్ ఆఫ్ స్టడీస్) సమావేశాలు ముగిసిన విషయం తెలిసిందే.కాలేజీల ప్రిన్సిపాళ్ల నుంచి సూచనలు, సలహాలు : యూనివర్సిటీ అధికారులు, గుర్తింపు పొందిన కాలేజీల ప్రతినిధులతో పాటు ఐఐటీ, ఎన్ఐటీ, వివిధ పరిశ్రమల నిపుణుల సూచనల మేరకు వర్సిటీ అకడమిక్ అండ్ ప్లానింగ్ (డీఏపీ) అధికారులు గురువారం ముసాయిదాను సిద్ధం చేశారు. ఉపకులపతి టి.కిషన్‌కుమార్ రెడ్డి ఆమోదం మేరకు డీఏపీ డైరెక్టర్ వి.కామాక్షి ప్రసాద్ దీన్ని డీఏపీ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకుని వచ్చారు. ఈ ముసాయిదాపై కాలేజీల ప్రిన్సిపాళ్ల నుంచి సూచనలు, సలహాలకు శనివారం రాత్రి వరకు అవకాశం అచ్చారు. అనంతరం ఆర్-25 తుది నివేదిక తయారవుతుంది.ఇప్పటివరకు నాలుగు సంవత్సరాల బీటెక్ కోర్సులో 160 క్రెడిట్లు ఉండేవి. ప్రతి స్టూడెంట్కు తప్పనిసరిగా 160 రావాల్సిందే. అప్పుడే యూజీ పట్టా వస్తోంది. దీనిలో మార్పు చేస్తూ మొత్తం క్రెడిట్లను 164కు పెంచుతూ అందులో 4 క్రెడిట్లకు మినహాయింపును ఇచ్చారు. అంటే 164లో 160 క్రెడిట్లు వస్తే పట్టా సాధించవచ్చు.పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ద్వితీయ, తృతీయ ఏడాదిలో ఉండే 4 నైపుణ్యాభివృద్ధి శిక్షణ సబ్జెక్టులకు ఒక్కోదానికి ఒక క్రెడిట్ ఇస్తారు.బీటెక్ రెండు సంవత్సరాలు చదివిన తరువాత కోర్సు నుంచి బయటికి వెళ్లాలని అనుకుంటే అవకాశం కల్పిస్తూ, రెండు సంవత్సరాలకు డిప్లొమా సర్టిఫికెట్ ఇస్తారు. తరువాత స్టూడెంట్ బీటెక్‌లో తిరిగి చేరాలని అనుకుంటే మొదట ప్రవేశించిన సంవత్సరం నుంచి ఎనిమిది సంవత్సరాలలోపు ఎప్పుడైనా మూడో ఏడాది నుంచి ఇంజినీరింగ్ కోర్సును పూర్తి చేసే అవకాశం కల్పించారు.మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సుల (మూక్స్)ను స్టూడెంట్స్ ముందస్తుగానే పూర్తి చేసుకునే అవకాశం ఇచ్చారు. పర్యావరణశాస్త్రం, భారతీయ జ్ఞాన పద్ధతులు, భారత రాజ్యాంగం కోర్సులకు క్రెడిట్ ఇస్తున్నారు.ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో ఒక సెమిస్టర్ ఎగ్జామ్ రాయలేకపోయిన స్టూడెంట్స్ తిరిగి పరీక్ష రాసుకునేందుకు సీబీటీ (కంప్యూటర్ ఆధారిత పరీక్ష)ను ప్రవేశపెట్టనున్నారు.ప్రతి కోర్సులో మైనర్ ప్రోగ్రామ్‌లు జత చేశారు. ఇంజినీరింగ్ రెండో సంవత్సరం నుంచే పరిశ్రమల స్థాపన దిశగా స్టూడెంట్లను ప్రోత్సహించేలా స్టార్టప్‌లతో పాటు ఆంత్రప్రెన్యూర్‌షిప్ అవకాశాలను కల్పిస్తారు. గణిత ప్రయోగశాలలు సైతం ఏర్పాటు చేయనున్నారు.విదేశీ యూనివర్సిటీలతో ఒప్పందం : తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల హైదరాబాద్లోని జేఎన్టీ యూనివర్సిటీ అద్భుతమైన అవకాశం కల్పిస్తోంది. జర్మనీలో ఇంజినీరింగ్, ఎం.ఎస్. చేయడానికి, డ్యూయల్ డిగ్రీ, ఇంటిగ్రేటెడ్ ఇంజినీరింగ్ కోర్సులను



అందించేందుకు జర్మనీలోని రెండు విశ్వవిద్యాలయాలతో జూన్ 20 న జేఎన్టీయూ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకున్నారు.బాడెన్ ఊటెన్ బర్గ్‌లోని కేఎఫ్ఆర్ యూనివర్సిటీ, హేసెన్ రాష్ట్రంలోని కాసెల్ యూనివర్సిటీ ప్రతినిధులతో జేఎన్టీయూ ఉపకులపతి టి.కిషన్ కుమార్ రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇంజినీరింగ్, ఎంటెక్ కోర్సుల్లో అడ్మిషన్లు పొందేందుకు జేఈఈ మెయిన్స్, ఎప్‌సెట్‌లలో మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థులు, సీబీఎస్‌సీ 12వ తరగతిలో అత్యుత్తమ జీపీఏ కలిగిన విద్యార్థులే అర్హులని రిజిస్ట్రార్ డాక్టర్ కేవీరావు ఈ మేరకు వెల్లడించారు.

# పాకిస్థాన్ ఏజెంట్ లుగా యూపిఏ నేతలు మారారు

**మెదక్:**మెదక్ లో వివాదానికి కారణమైన రామాలయాన్ని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సందర్శించారు.ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ హిందువులను టెర్రరిస్టులు గా అప్పట్లో యూపిఏ సర్కార్ చూపించింది. పాకిస్థాన్ ఏజెంట్ లుగా యూపిఏ నేతలు మారారు. హిందువుల్లో ఐక్యత తక్కువగా ఉంటుందనే అధికారంలో ఉండే పార్టీలు ఇలా చేస్తున్నాయి . జమ్మూకాశ్మీర్ లో ఆర్మీ సైనికులు ప్రాణాలు తెగించి పనిచేస్తారు. మెదక్ రామలయాన్ని ఎండోమెంట్ లోకి ఏలా తీసుకుంటారని అన్నారు.తెలంగాణ లో దూప దీపా నైవేద్యాలకు నోచుకోని గుళ్ళు ఎన్నో ఉన్నాయని అయన గుర్తు చేసారు

## రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు
# సంయుక్త సర్వే చేయాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి:**రెవెన్యూ, అటవీ భూ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో రెండు శాఖల అధికారులు సంయుక్త సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శనివారణకు ఐడిఓసి కార్యాలయంలో కాటారం, మల్హార్, మహా ముత్తారాం, మహాదేవపూర్, పలిమేల మండలాలలో నెలకొన్న రెవెన్యూ, అటవీ శాఖల భూ సమస్యలపై రెవెన్యూ, అటవీశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.జిల్లాలో అటవీ, రెవెన్యూ భూముల సమస్యల పరిష్కారానికి సంయుక్త సర్వే నిర్వహించి హద్దులు కేటాయించాలని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ, అటవీ శాఖల మధ్య సమన్వయం వల్ల భూముల వివాదాలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యను పరిష్కరించేందుకు ఇరువురు శాఖల అధికారులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి మండలానికి చెందిన వివాదాస్పద భూముల వివరాలను సమగ్రంగా విశ్లేషించి, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే స్థలాన్ని సందర్శించి భౌగోళిక పరంగా పరిశీలించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,ఎఫ్డిఓ సందీప్ రెడ్డి, ఆయా మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# స్పాంజ్ పార్కుల ఆవశ్యకత..

**వరంగల్, ఆగస్టు 2:**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వరద నీరు వృథాగా పోకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లోని ముంపు సమస్య అధికంగా ఉండటంతో.. రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రతిపాదనలు పంపినట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో.. వరద నీరు వృథాగా పోకుండా అధికారులు కీలక చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు 'స్పాంజ్ పార్కులను' ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ముంపు సమస్య ఎక్కువగా ఉన్నందున, రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడానికి ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశాలు జారీ చేశారు.స్పాంజ్ పార్కులు అనే ఆలోచన చెన్నై నగరం నుంచి ప్రేరణ పొందింది. సుమారు 11 ఏళ్ల క్రితం చెన్నై నగరాన్ని వరదలు తీవ్రంగా ముంచెత్తాయి. రహదారులు, కాలనీలు, విమానాశ్రయం పూర్తిగా నీట మునిగి ఐదు, ఆరు రోజుల పాటు జనజీవనం స్తంభించింది. ఈ అనుభవం నుంచి పాఠాలు నేర్చుకొని, వరద ముంపును తగ్గించడానికి చెన్నైలో 57 స్పాంజ్ పార్కులను ప్రతిపాదించగా, ప్రస్తుతం 21 పార్కులు నిర్మాణ దశలో ఉన్నాయి.స్పాంజ్ పార్కులు అనేక ప్రయోజనాలను అందిస్తాయి.. వాటిలో వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా వరదల తీవ్రతను గణనీయంగా తగ్గిస్తాయి. ఈ పార్కులలో నిల్వ ఉన్న నీరు భూమిలోకి ఇంకి, భూగర్భ జలాల మట్టాన్ని పెంచుతుంది, తద్వారా వేసవిలో ఎదురయ్యే నీటి ఎద్దడిని అధిగమించవచ్చు. ఈ పార్కులను పచ్చదనంతో నిండిన ప్రాంతాలుగా అభివృద్ధి చేయవచ్చు.. ఇది నగరంలో పచ్చదనాన్ని పెంచడానికి దోహదపడుతుంది. అంతే కాకుండా.. ఈ పార్కుల నిర్మాణం తక్కువ ఖర్చుతో కూడుకున్నది.. కానీ ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది.గ్రేటర్ వరంగల్ పరిధిలో 45 లోతట్టు ప్రాంతాలు.. అలాగే వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో 25 ప్రధాన రహదారులకు తరచుగా వరద ముంపు సమస్య ఉంది. ఇలాంటి ప్రాంతాల్లోనే స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ సంచాలకురాలు ఆదేశించారు. వరంగల్, హనుమకొండలోని కొన్ని కీలక ప్రాంతాలు, ఇక్కడ స్పాంజ్ పార్కులను ఏర్పాటు చేయాలని ఇంజినీర్లు సూచిస్తున్నారు. కాజీపేట ఎన్ఐటీ, హనుమకొండ వడ్డేపల్లి సెంటర్, అదాలత్ సెంటర్, నక్కలగుట్ట, కేయూసీ కూడలి, హనుమకొండ చౌరస్తా, అలంకార్, వరంగల్‌లో ములుగురోడ్, ఎంజీఎం సెంటర్, కాశీబుగ్గ, వరంగల్ అండర్‌బ్రిడ్జి, హంటర్‌రోడ్, పాపయ్యపేట వంటి ప్రాంతాల్లో వీటిని నిర్మించున్నట్లు తెలుస్తోంది.నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఇప్పటికే స్పాంజ్ పార్కు తరహాలో భారీ ఇంకుడు గుంత నిర్మాణం జరుగుతోంది. ఇది 9/5 అడుగుల పొడవు, 6/4 అడుగుల వెడల్పుతో 228 క్యూబిక్ మీటర్ల లోతు ఉంటుంది. ఇలాగే హసన్‌పర్తి, చింతగట్టు, టేకులగూడెం, తరాలపల్లి విలీన గ్రామాల్లో కూడా ఇలాంటి ప్రాజెక్టులు మొదలయ్యాయి. ఈ నమూనాను అనుసరించి, వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో స్పాంజ్ పార్కుల ఏర్పాటుకు తగిన స్థలాలను గుర్తించాలని కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. ఈ చర్యలతో వర్షాకాలంలో ప్రజలకు వరద కష్టాలు తీరుతాయని అధికారులు ఆశిస్తున్నారు.

# అమెరికా ఎందుకిలా..

**న్యూయార్క్, ఆగస్టు 2:**రక్షణ రంగంలో నెంబర్ వన్.. ఆయుధాల తయారీలో నెంబర్ వన్.. శాస్త్ర సాంకేతిక రంగాలలో నెంబర్ వన్.. తయారీ రంగంలో నెంబర్ వన్.. అప్పుల్లో కూడా నెంబర్ వన్.. ప్రపంచ మారకంలో నెంబర్ వన్.. వర్తకంలో, వాణిజ్యంలో నెంబర్ వన్.. అందువల్లే అమెరికా ప్రపంచాన్ని శాసిస్తుంది. ప్రపంచాన్ని కనుసైగతో వణికిస్తుంది. అందువల్లే అమెరికా అంటే ప్రపంచం మొత్తం భయపడుతుంది. అమెరికా ముందు తలవంచుతుంది..ట్రంప్ అధ్యక్షుడైన తర్వాత అమెరికా ప్రపంచం మీద సాగించే పెత్తనం పెరిగిపోయింది. అన్ని దేశాల మీద సుంకాలు విధించడం.. తమ దేశంలో ఉంటున్న వారిని బయటికి పంపించడం.. వంటివి జరిగిపోతున్నాయి. యుద్ధ ఖైదీల మాదిరిగా వివిధ దేశాలకు చెందిన వారిని ట్రంప్ బయటికి పంపించాడు.. ఇప్పుడు సుంకాల కత్తిని ప్రపంచం మెడ మీద పెట్టి ఇబ్బంది పెడుతున్నాడు.. అయితే ఇలాంటి సుంకాలు విధించడం అమెరికాకు కొత్త కాదు. ప్రపంచ దేశాల మీద సుంకాలు విధించి అమెరికా భారీవ్యవస్థలను నిర్మించుకుంది. అమెరికా ఏర్పాటు చేసుకున్న వ్యవస్థల ఖర్చుకు సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది.నార్త్ ఆర్ వో పీ బీ 2 స్పిరిట్ యుద్ధ విమానాన్ని 4.2 బిలియన్ డాలర్ల ఖర్చుతో అమెరికా ఏర్పాటు చేసుకుంది. నాసా ప్రిసర్ వెన్స్ రోవర్ ను 2.7 బిలి యన్ డాలర్ల ఖర్చుతో ఏర్పాటు చేసింది.జుమ్ వాల్ట్ స్టీల్త్ డిస్ట్రోయర్ అనే జలాంతర్గామిని 8 బిలియన్ డాలర్ల ఖర్చుతో నిర్మించింది. కొలంబియా క్లాస్ సబ్ మెరైన్ ను 9.15 బిలియన్ డాలర్లతో నిర్మించింది. గేరాల్డ్ ఆర్. ఫోర్డ్ క్లాస్ ఎయిర్ క్రాఫ్ట్ ను 13 బిలియన్ డాలర్ల ఖర్చుతో నిర్మించింది. 150 బిలియన్ డాలర్ల ఖర్చుతో అంతరిక్షంలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించింది. ఇవన్నీ కూడా ప్రపంచ దేశాల ముక్కు పిండి వసూలు చేసిన డబ్బుతోనే అమెరికా నిర్మించింది. ఇప్పుడు కూడా ప్రపంచ దేశాల మీద కత్తి పెట్టిన అమెరికా.. ఇటువంటి వ్యవస్థలను నిర్మిస్తుందో చూడాల్సి ఉంది.

# టీజీఎస్ ఆర్టీసీ టూర్ ప్యాకేజీలను సద్వినియోగపరచుకోండి

**-మంథని డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్**

**-ఆగస్టు నెలలో టూర్ ప్యాకేజీలు విడుదల**

**మంథని ప్రతినిధి, ప్రజాక్రాంతి, ఆగస్టు 02:**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మంథని డిపో ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ఈ శ్రావణ మాసం ఆగస్టు నెలలో టూర్ ప్యాకేజీలు ప్రవేశపెట్టిందని, ప్రయాణికులు ప్రజలు ఈ ప్యాకేజీలను సద్వినియోగపరచుకోవాలని మంథని డిపో మేనేజర్ వి. శ్రావణ్ కుమార్ కోరారు. సూపర్ లగ్జరీ బస్సు ద్వారా మంథని బస్టాండ్ నుండి పుణ్యక్షేత్రాలకు సురక్షితంగా తీసుకువెళ్లి దర్శనానంతరం మంథని కి తీసుకువస్తామని ఆయన తెలిపారు. ఆగస్టు 3వ తేదీన మంథని బస్టాండ్ నుండి ఉదయం 6 గంటలకు కొమురవెల్లి,కొలనుపాక, స్వర్ణగిరి, యాదగిరిగుట్ట కు బస్సు బయలుదేరుతుందని ఒక్కరోజులోనే పోయి రావడం జరుగుతుందని ఈ యాత్రకు పెద్దలకు రూ. 1200, పిల్లలకు రూ. 800 లుగా చార్జీలు నిర్ణయించడం జరిగిందన్నారు. ఆగస్టు 10వ తేదీన ఉదయం 6 గంటలకు మేడారం సమ్మక్కసారలమ్మ, మల్లూరు లక్ష్మీ నరసింహస్వామి,భద్రాచలం,పర్ణశాలకు బస్సు బయలుదేరుతుందని ఒక్కరోజులోనే పోయి రావడం జరుగుతుందని ఈ యాత్రకు పెద్దలకు రూ. 1400, పిల్లలకు రూ. 800 లుగా చార్జీలు నిర్ణయించడం జరిగిందన్నారు. ఆగస్టు 17వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు కాణిపాకం,వెల్లూరు గోల్డెన్ టెంపుల్, అరుణాచలం,




ఆలంపూర్– జోగులాంబ యాత్ర 4 రోజులు పాటు సాగుతుందని ఈ యాత్రకు పెద్దలకు రూ. 5040, పిల్లలకు రూ. 3790 లుగా చార్జీలు నిర్ణయించడం జరిగిందన్నారు.ఆగస్టు 24 వ తేదీన ఉదయం 6 గంటలకు మానసాదేవి టెంపుల్, కోటి లింగేశ్వర స్వామి టెంపుల్,చాముండేశ్వరి టెంపుల్, ఏడుపాయల జాతర కు బస్సు బయలుదేరుతుందని ఒక్కరోజులోనే పోయి రావడం జరుగుతుందని ఈ యాత్రకు పెద్దలకు రూ. 1400, పిల్లలకు రూ. 800 లుగా చార్జీలు నిర్ణయించడం జరిగిందన్నారు.ఆగస్టు 31వ తేదీన ఉదయం 6 గంటలకు అహోబిలం, శ్రీశైలం కు బస్సు బయలుదేరుతుందని రెండు రోజులలో పోయి రావడం జరుగుతుందని ఈ యాత్రకు పెద్దలకు రూ. 2500, పిల్లలకు రూ. 1800 లుగా చార్జీలు నిర్ణయించడం జరిగిందన్నారు. పైన తెలిపిన యాత్రలే కాకుండా 30 లేదా అంతకంటే ఎక్కువ మంది బృందంగా కోరినచో ప్రత్యేక బస్సులు కోరుకున్న ప్రదేశాలకు ఏర్పాటు చేయబడునన్నారు. మరిన్ని వివరాలకు 9701046752,9959225923, 99486715142, 9948654656 నెంబర్లలో సంప్రదించి అడ్వాన్స్ బుకింగ్ సైతం చేసుకోవచ్చని డిఎం తెలిపారు. త్వరలో శ్రీశైలం,తిరుపతి మొదలగు పుణ్యక్షేత్రాలకు ప్రణాళికలు రూపొందించబడుచున్నవని ఆయన తెలిపారు.

వార్తాతరంగాలు ఆదివారం 03 ఆగస్టు 2025

## పారమిత వరల్డ్ స్కూల్ లో ఘనంగా హౌస్ ప్రారంభ వేడుకలు



**కరీంనగర్:**స్థానిక అల్గునూర్ పారమిత వరల్డ్ స్కూల్ లో హౌస్ ప్రారంభ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పారమిత పాఠశాలల చైర్మన్ డాఎం ఈ .ప్రసాదరావు దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా పాఠశాల విద్యార్థులు గృహాల వారిగా పతాక ఆవిష్కరణ, క్రీడా ప్రమాణ స్వీకారం, అద్భుతమైన మార్చ్ పాస్ట్‌తో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం హౌస్ ప్రారంభ వేడుకలు లలో భాగంగా విద్యార్థులను ధ్యానచంద్ , ఆర్యభట్ట, సి.వి.రామన్ , చాణక్య గృహాలుగా విభజించి , ఈ గృహ ప్రారంభోత్సవ వేడుకలను అట్టహాసంగా చైర్మన్ డాఎం ఈ.ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాఎం ఈ.ప్రసాదరావు మాట్లాడుతూ హౌస్ సిస్టమ్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమూహచేతన, క్రీడాస్ఫూర్తి పెంపొందుతుందనీ, విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి ఇది బాగా దోహద పడుతుందని పారమిత పాఠశాలల్లో గత 30 ఏళ్లుగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నాం అని పేర్కొన్నారు. హెడ్ బాయ్ ,హెడ్ గర్ల్ ప్రతీ గృహానికి క్యాప్టెన్, వైస్ క్యాప్టెన్, అసెంబ్లీ , సిసిఏ,స్పోర్ట్స్ క్యాప్టెన్ లను ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారనీ, ఈ గృహాలలోని విద్యార్థులు బృందాలు గా ఏర్పడి సాంస్కృతిక అంశాలు,క్రీడా అంశాలలో పోటీ పడడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన , వి.యు.యం.ప్రసాద్ , వినోద్ రావు ,ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ హౌస్ కన్వీనర్ కె.శ్రీనివాస్ ,పి.ఈ. టీ లు జెట్టి శ్రీనివాస్ ,టి.శ్రీధర్ ,అశోక్ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈనెల 7న జరిగే వికలాంగుల సన్నాహా సమావేశ సదస్సుకు హాజరు కావాలి...



**జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలో శనివారం రోజు వికలాంగుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీ రోజున పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ, మన హుజురాబాద్ కు రానున్న సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం లోని యావత్ పెన్షన్ దారులు అయినటువంటి వికలాంగులు వృద్ధులు వితంతువులు బీడీ కార్మికులు కండరాల క్షీణత పెన్షన్ వారు అందరూ హుజురాబాద్ లో జరుగు సన్నాహా సమావేశా సదస్సుకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే గతంలో 2000 ఉన్న పెన్షన్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే వృద్ధులకు మహిళలకు 4000 వికలాంగులకు 6000 చొప్పున పెన్షన్స్ పెంచుతామని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తామని నమ్మబలికారు కానీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న పెన్షన్ ఊసేత్తడం లేదు అందులో భాగంగా ఈనెల 7వ తేదీ రోజున హుజురాబాద్ సాయి రూప గార్డెన్ లో జరుగు సన్నాహక సమావేశ సదస్సుకు వృద్ధులు వికలాంగులు బీడీ కార్మికులు వితంతువులు పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ అంబాల రాజు మాదిగ, మిలో ఇశ్చార్జి, మిట్పపల్లి రాజేష్.వి హెచ్ పి ఎస్ ఇంచార్జ్ ముత్యాల రంగయ్య, శనిగరపు రమేష్, మార్త కొమురయ్య, ఎంఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు గుండ్ల నాని మాదిగ పాల్గోనారు.

## నిరాశ్రయ వృద్ధునికి కొండంత భరోసా



**రామగుండం :** గోదావరిఖని పట్టణంలోని ప్రముఖ దేవాలయమైన కోదండ రామాలయం, సింగరేణి ఏరియా హాస్పిటల్ ఎదురుగా నిరాశ్రయుడైన 80 ఏళ్ల కురువృద్ధుడు మల్లయ్య ఎలాంటి దిక్కు లేక మొక్కజొన్న పొత్తులు కాల్చి అమ్ముకొని జీవనం పోషించుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమా కురువృద్ధుడు మల్లయ్య ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తన జీవనోపాధికి కంకుల అమ్ముకుని జీవిస్తున్న దీన పరిస్థితిని అర్థం చేసుకొని పలువురు పుర ప్రముఖుల మధ్య శనివారం ఎండకు వానకు రక్షణగా తన మొక్క జొన్నపొత్తుల అమ్మక%శీ% విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తద్దనే సదుద్దేశంతో పెద్ద గొడుగును అందజేశారు. ఈ సందర్భంగా వారు 80 ఏళ్ల కురువృద్ధుడు పడుతున్న జీవన ఉపాధి విషయంలో ఇబ్బందులను తెలుసుకున్న భరోసా నసీమా ద్వారా కోదండ రామాలయంలో కొలువై ఉన్న ఆ దేవుడే సంకల్పించి కురువృద్ధుడు మల్లయ్యకు గొడుగు అందజేయించాడని, ఆ దేవుడు నిసహాయులకు చేసే సేవ రూపంలోనే ఉన్నాడని, నిస్సహాయులకు సేవలందిస్తున్న భరోసా స్వచ్ఛంద సంస్థ వారు మరింత ముందుకు వెళ్లాలని, ఆ కోదండ రాముని దయతో భరోసా స్వచ్ఛంద సంస్థ వారికి ఆర్థిక వనరులు చేకూరాలన్నారు. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమాతో పాటు సంఘ సేవకులు కటుకు ప్రవీణ్, బొల్లం మధుబాబు, కళ్యాణ్, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ జనహిత పాదయాత్ర శ్రమదానం

**జోగిపేట:** తెలంగాణ పీసీసీ అధ్యక్షులు (ఎమ్మెల్సీ) మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ "జనహిత" పాదయాత్ర మొదటి విడత మూడో రోజు కార్యక్రమంలో భాగంగా జోగిపేట నెహ్రూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె కళాశాలలో పరిశుభ్రత పనుల్లో స్వయంగా పాలుపంచుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దామోదర రాజ నర్సింహ, ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రమదానం ద్వారా ప్రజల్లో సేవాభావం పెంపొందించాలన్నదే లక్ష్యమని నేతలు తెలిపారు.

# బీసీ రిజర్వేషన్లపై బిజెపి నేతలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్

**హైదరాబాద్:**బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేస్తున్న బిజెపి నేతలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ప్రజా పాలన ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ నుండి మొదలు కుల గణన చేసి న్యాయపరమైన చిక్కులు లేకుండా బీసీలకు రాజకీయ విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ శాసనసభ ద్వారా చట్టం చేసి గవర్నర్ కి పంపించి అక్కడినుండి రాష్ట్రపతికి పంపించడం వరకు మేము చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని అన్నారు.రాష్ట్రపతి ఆమోదం పొందాల్సిన ఈ బిల్లు పై బిజెపి కడుపులో కత్తులు పెట్టుకొని అలుముకునే ప్రయత్నం చేస్తున్నారు. శాసన సభ లో బీసీలకు రిజర్వేషన్లపై మద్దతు ఇచ్చి ముస్లింల పేరు మీద అడ్డుకుంటున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తప్పులు ఉంటే సవరించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆమోదింపజేయాలి. బీసీ లకు న్యాయం చేయాలి. బలహీన వర్గాల వ్యతిరేకి రామచంద్రరావు చేసే ధర్నాలు మీరు పాల్గొని మీరు కూడా బలహీన వర్గాల వ్యతిరేకి గా మారుతున్నారు. బిజెపి నేతలు బీసీలు రిజర్వేషన్లు సాధించాలనుకుంటే ఈ ధర్నా ఢిల్లీలో చేయాలి ప్రధాని మోడీని ఒప్పించండి. ఈ



ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు సాధించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని భావిస్తుందని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో జేఏసీ ఏర్పాటు చేసుకొని రాష్ట్రాన్ని సాధించుకున్నామో ఇప్పుడు బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయడానికి బీసీ సంఘాలు మేధావులు కదలాలి. రేపు 4 తారీఖు అందరం ఢిల్లీ వెళ్దాం రండి మన రిజర్వేషన్లు సాధించుకుందాం. బీజేపీ అధ్యక్షడు రామచంద్రరావు ధర్నా చేయాల్సింది హైదరాబాద్ లో కాదు ఢిల్లీ లో చేయాలి. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధర్నా చౌక్ లో కూర్చుంటున్నారు. మీరు ప్రధాన మంత్రి కి ఒక్క మాట చెప్తే తెలంగాణ లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయి. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు పక్కా బీసీ ల వ్యతిరేకి. కామారెడ్డి డిక్లరేషన్ నుండి కుల గణన , బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్టం చేసి గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతి పంపేవరకు మేము మా చిత్తశుద్ధి నిరూపించుకున్నామన్నారు. ముస్లిం ల పేరు చెప్పి రిజర్వేషన్లు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. కడుపులో కత్తులు పెట్టుకొని అలుముకున్న విధంగా బీజేపీ నేతలు చూస్తున్నారు. తెలంగాణ యావత్ బీసీ నేతలు,కుల సంఘాలు ఐక్యం కావాలి మన హక్కుల కోసం కొట్లడాలి సాధించుకోవాలి. బీజేపీ నేతలు మీ స్థాయిని ధర్నా చౌక్ దగ్గరకు తీసుకోకండి.. మాతో కలిసి ఢిల్లీ రండి. కేంద్రంలో అధికారంలో ఉండి బీజేపీ నేతలు ధర్నా చేస్తే ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు.

# రహదారుల పూర్తికి 280 కోట్ల రూపాయలు మంజూరు చేయడమే కాక క్లియరెన్స్ ఇచ్చాం...

**- రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి.**

**800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ప్రారంభం,**

**970కోట్లతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు**

**నల్గొండ:**యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని స్టేజ్ -1 లోని 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన ఒకటవ యూనిట్ ను జాతికి అంకితం చేసిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్.970 కోట్ల రూపాయల వ్యయంతో వైటీపీఎస్ లో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ పనులకు శంకుస్థాపన.

**హాజరైన రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు..**

ఈ డిసెంబర్ చివరి నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని అన్ని యూనిట్లను పూర్తిచేసి 2026 జనవరి నుండి పూర్తిస్థాయిలో విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి బట్టి విక్రమార్కమల్లు తెలిపారు. ఇందుకుగాను నిర్దేశించిన క్యాలెండర్ ప్రకారం పని చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇదివరకే రూపొందించిన క్యాలెండర్ ను తూ.చా తప్పకుండా పాటించాలన్నారు.శుక్రవారం ఆయన రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అట్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లతో కలిసి నల్గొండ జిల్లా, దామరచర్ల మండలం, వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన స్టేజ్ -1 లోని ఒకటవ యూనిట్ జాతికి అంకితం చేశారు. అంతేకాక 970 కోట్ల రూపాయలతో వై టి పి ఎస్ ఆవరణలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే వనమహోత్సవం కింద మొక్కలు నాటారు. అనంతరం వైటిపిఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ నిర్దేశించిన సమయంలో గా అన్ని యూనిట్ల ద్వారా విద్యుత్ అందించేందుకు వైటిపీఎస్ అధికారులు పనులను ప్రాధాన్యత క్రమంలో విభజించుకోవాలన్నారు .సంవత్సర కాలంలోనే స్టేజ్ వన్ లోని రెండు యూనిట్లను పూర్తి చేసి విద్యుత్ అందించడం పట్ల ఆయన వైటీపీఎస్ అధికారులు, సిబ్బందిని అభినందించారు . డిసెంబర్లో గా అన్ని యూనిట్లను పూర్తి చేసి జనవరి 1 ,2026 నుండి. పూర్తి స్థాయిలో విద్యుత్ అందించేలా సమయాన్ని, అన్ని జాగ్రత్తలు పాటిస్తూ పని చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి ప్రోటోకాల్ ను పాటించాలని ,అంతేకాక యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో అన్ని సౌకర్యాలు బాగున్నాయనే విధంగా అభివృద్ధి చేయాలని ,అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల ,ఆస్పత్రులు నిర్మించి పరిసర ప్రాంతాల ప్రజలకు మేలు జరిగేలా చూడాలని చెప్పారు. పవర్ ప్లాంట్ ఆవరణలోని డిఏవి పాఠశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల ను పవర్ ప్లాంట్ లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా పనికొచ్చే విధంగా



ఆసుపత్రి నిర్మాణం, అంబులెన్స్ ఏర్పాటు చేయాలన్నారు. బొగ్గు లారీలు ,బూడిద లారీలతో రోడ్లు దెబ్బతిన్న కారణంగా సిసి రోడ్లను మంజూరు చేయడం జరిగిందని ,యుద్ధ ప్రాతిపదికన సిసి రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేయాలని, ఇందుకు సంబంధించి నష్టపరిహారం ,భూసేకరణకు సంబంధించిన పనులు సైతం వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సమయంలోనే విష్ణుపురం డబుల్ రైల్వే లైన్ మంజూరు కావడం జరిగిందని, అయితే ఇప్పటివరకు పనులు పూర్తికాలేదని,త్వరితగతిన పనులు పూర్తి చేయాలని చెప్పారు. 93 కిలోమీటర్ల డబుల్ లైన్ రైల్వే పనులకు సరైన నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి రానందున ఆలస్యం అవుతున్నట్లు తెలిపారు . రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రహదారుల పూర్తికి 280 కోట్ల రూపాయలు మంజూరు చేయడమే కాక క్లియరెన్స్ ఇచ్చినట్లు తెలిపారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసినప్పటికీ సామాజిక బాధ్యతగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ప్రాజెక్టు నుండి ఎలాంటి సహకారం అందించడం లేదని తెలిపారు.

# బయటపడుతున్న అమెరికా అసలు రూపం

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడు చూస్తుంటే అమెరికా అగ్రరాజ్య హోదాకు ఆశలు వదిలేసుకోకతప్పదా అనిపిస్తున్నది. ఆయన వలసదారుల కబంధ హస్తాల నుంచి అమెరికాను విముక్తి చేస్తానంటూ ఎడాపెడా జారీ చేస్తున్న ఉత్తర్వులు, ఎగ్జిక్యుటివ్ ఆర్డర్లు ప్రపంచ దేశాలలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. జన్మతహ పౌరసత్వం విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం కానీ, హెచ్1బి వీసాల విషయంలో అమలు చేస్తున్న ఆంక్షలు కానీ, ఇంకెంత మాత్రం ఇతర దేశాల నుంచి డాలర్ డ్రీమ్స్ తో అమెరికాకు వద్దామనుకునే వాళ్లను ఒకటికి పది సార్లు ఆలోచించేలా చేస్తున్నదనడంలో సందేహం లేదు.ఇక తాజాగా ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికా పౌరులు ఆదాయపన్ను చెల్లించనవసరం లేదనీ, వారి ఆదాయపన్ను రద్దు చేస్తున్నాననీ ప్రకటించారు. అయితే అందువల్ల ఉత్పన్నమయ్యే ఆర్థిక లోటును భర్తీ చేయడానికి ఆయన ఎంచుకున్న మార్గమే.. ఇతర దేశాలు అనివార్యంగా అమెరికాకు దూరం జరగక తప్పని పరిస్థితిలోకి వాటిని నెట్టేస్తున్నది. ఇంతకీ ఆ అమెరికన్లకు ఆదాయపన్ను రద్దు చేసి.. ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు ట్రంప్ తీసుకున్న నిర్ణయమేంటంటే ఇతర దేశాలపై భారీగా సుంకం వసూలు చేయాలని. అమెరిభారత్‌పై సుంకాల యుద్ధానికి దిగిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, దాయాది దేశం పాకిస్థాన్‌తో మాత్రం వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా పాక్‌లో భారీ చమురు నిక్షేపాల వెలికితీతలో అమెరికా సాయపడుతుందని తెలిపారు. భారత నుంచి చేసుకునే దిగుమతులపై 25శాతం సుంకం ప్రకటిస్తూ డెడ్ ఎకానమీగా అభివర్ణించారు ట్రంప్. రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తాను లెక్కచేయబోనని అంటూనే మన దాయాదితో ఒప్పందంచేసుకున్నారు. ఈ క్రమంలో అసలు పాక్తో డీల్ వెనుక అమెరికా వ్యూహం ఏంటి? చైనా, భారత్, పాకిస్థాన్ మధ్య సంబంధాలపై ఈ ఒప్పందం ప్రభావం ఉంటుందా? అసలు పాక్లో ఉన్న ఆయిల్ నిల్వలు ఎంత? ఈ డీల్తో భారత్ నష్టపోతుందపాకిస్థాన్తో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్న తర్వాత ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో భారత్కు పాక్ చమురు విక్రయించొచ్చని అన్నారు. అయితే పాక్ గురించి ట్రంప్ ఎంత గొప్పగా మాట్లాడినా వాస్తవ పరిస్థితులు వేరేలా ఉన్నాయి. పాకిస్థాన్ వద్ద అంతగా చమురు నిల్వలు లేవు. యూఎస్ ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఈఐఏ), వరల్డ్ మీటర్ డేటా ప్రకారం 2016 నాటికి పాకిస్థాన్ వద్ద 353.5 మిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వలు ఉన్నాయి. చమురు నిల్వలు ఎక్కువ కలిగి ఉన్న దేశాల్లో పాక్ది 52వ స్థానం. ప్రపంచంలోని మొత్తం నిల్వలలో కేవలం 0.021శాతం చమురునే దాయాది దేశం కలిగి ఉంది.ప్రస్తుతం పాక్కు రోజుకు దాదాపు 5,56,000 బ్యారెళ్ల చమురు అవసరం. అయితే పాకిస్థాన్ రోజువారీ చమురు ఉత్పత్తి దాదాపు 88,000 బ్యారెళ్లు. ఇది జాతీయ వినియోగం కంటే చాలా తక్కువ. దీంతో దాదాపు 85శాతం చమురును పాక్ దిగుమతి చేసుకుంటోంది. అయితే పాక్లోని సింధూ బేసిన్‌లో ఇటీవలే భౌగోళిక సర్వే జరిగింది. అక్కడి నీటి అడుగున చమురు, గ్యాస్ నిల్వలను గుర్తించినట్లు తెలుస్తోంది. ఒకవేళ అక్కడి చమురు వెలికితీస్తే వెనిజులా, సౌదీ అరేబియా, ఇరాన్ తర్వాత ప్రపంచంలోని ఎక్కువ చమురు నిల్వలు ఉన్న దేశంగా పాక్ ఉండొచ్చని సమాచారం. అందుకే ట్రంప్ దాయాది దేశంతో డీల్ కుదుర్చుకున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.యూఎస్–పాక్ ఒప్పందం కుదరడానికి బీజం ఈ ఏడాది జూన్లోనే పడింది. పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ను ట్రంప్ విందుకు ఆహ్వానించారు. అలాగే 2025 జులై 26న పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ కూడా అమెరికా విదేశాంగ కార్యదర్శ మార్కో రూబియోను కలిశారు. దీంతో నెల రోజుల క్రితమే యూఎస్– పాక్ ట్రేడ్ డీల్కు బీజం పడిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే పాకిస్థాన్తో ఈ చమురు ఒప్పందాన్ని ట్రంప్ కుదుర్చుకోవడం వెనుక చాలా కారణాలు ఉన్నాయి. ఎందుకంటే ట్రంప్ ఏదైనా దేశంతో అంత ఈజీగా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోరు. అమెరికా అధ్యక్షుడి నిర్ణయం ఆ దేశ ఆర్థిక ప్రయోజనాలు చేకూరుస్తుందని వాదనలు వినిపిస్తున్నాయి. ప్రాంతీయ, భౌగోళిక రాజకీయాల్లో అనేక లక్ష్యాలను చేధించే వ్యూహం అని చెబుతున్నారు. యూఎస్– పాకిస్థాన్ కలిసి పాక్ లోని విస్తారమైన చమురు నిల్వలను బయటకు తీస్తాయని ట్రంప్ ప్రకటించారు. పాక్తో వాణిజ్యం ద్వారా ఆ దేశ చమురును కొల్లగొట్టేందుకు ఆయన ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. చమురును వెలికితీసే ప్రాజెక్ట్ అమెరికన్ కంపెనీని అప్పగించనున్నారు.పాకిస్థాన్ పరిమిత సాంకేతిక, ఆర్థిక సామర్థ్యం కారణంగా చమురును వెలికితీయలేకపోతోంది. అటువంటి పరిస్థితిలో పాక్కు సహాయం చేసేందుకు అమెరికా ముందుకొచ్చింది. ప్రస్తుతం పాక్ 85 చమురు, 29 శాతం గ్యాస్ను తమ అవసరాల కోసం దిగుమతి చేసుకుంటోంది. అందుకే అమెరికా సాయంలో తమ దేశంలోని చమురు నిల్వలను వెలికితీయాలని యోచిస్తోంది. పాకిస్థాన్లోని విస్తారమైన వనరులను (6–8 ట్రిలియన్ అమెరికన్ డాలర్లు) విలువైనవిగా అమెరికా అంచనా వేసింది. ఇది ప్రపంచ ఇంధన మార్కెట్‌లో అమెరికా స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఉక్రెయిన్లోని ఖనిజాలను ఆక్రమించిన తర్వాత, అమెరికా తర్వాత పాకిస్థాన్ అన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అమెరికా మొదటి నుంచి ప్రపంచ ఖనిజ, ఇంధన వనరులపై నియంత్రణను కోరుకుంటున్న విషయం తెలిసిందే.చైనా–పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ (సీపీఈసీ) కింద పాక్లో డ్రాగన్ 65 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టింది. గ్వాదర్లోని చమురు శుద్ధి కర్మాగారాలు, గ్యాస్ పైప్ లైన్లలోనూ చైనా ఇన్వెస్ట్ చేసింది. దీంతో పాకిస్థాన్ చైనాకు వ్యూహాత్మక భాగస్వామిగా మారింది. చైనా నుంచి జేఎఫ్–17 యుద్ధ విమానాలు, నావికాదళ నౌకలు, ఇతర ఆయుధాలను పెద్ద మొత్తంలో కొనుగోలు చేస్తోంది. పాక్తో అమెరికా ఎంత స్నేహం చేసినా చైనాలా కుదరట్లేదు. దీంతో చమురు ఒప్పందం ద్వారా పాకిస్థాన్ను పూర్తిగా చైనా శిబిరంలోకి వెళ్లకుండా నిరోధించాలని ట్రంప్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే పాకిస్థాన్ను ఈ ఒప్పందం ద్వారా తమ ఆధీనంలో ఉంచుకోవాలని అమెరికా భావిస్తున్నట్లు తెలుస్తోంది.డొనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి 'అమెరికా ఫస్ట్'అనే విధానానికి కట్టుబడి ఉన్నారు. భారత్పై సుంకాలు, పాకిస్థాన్తో చమురు ఒప్పందం ద్వారా ఆయన పలు లక్ష్యాలను పెట్టుకున్నారు. కానీ ప్రతీ సందర్భంలోనూ తమ దేశ ప్రయోజనాలకే పెద్ద పీట వేస్తున్నారు. ఆయన పాకిస్థాన్తో చేస్తున్న స్నేహం అమెరికా జాతి ప్రయోజనాల కోసమేనని వాదనలు ఉన్నాయి.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137